ముఖచిత్రం

21.5.82 వారపత్రికపై ప్రచురించిన నటి 'పూజా సక్సేనా ' ముఖచిత్రం చాల బాగుంది.
శ్రీమతి వెంకుమహంతి రేణుక మన్మధపట్నాయక్
(బరంపురం యూనివర్సిటి)

*　　*　　*

21.5.82 నటి పూజా సక్సేనా ముఖచిత్రం చాల ఆకర్షనీయంగా వుంది. ఇంత అందమైన ముఖచిత్రం ఈ మధ్య మీరు ప్రచరించలేదు.
జి. రమణిమోహన్ (కడప)

కథలు

21.5.82 నాటి పూజా సక్సేనా అందంగా వుంది. ''రాజకీయం అంటే'' సమ్మే నువ్వు ఎంత కయినా తగదువు కథలు బాగున్నాయి.
వై. హేమసుందర్‌రావు, హేమబిందు, ప్రియ
(డోర్నకల్)

*　　*　　*

21.5.82నాటి (వి)మా ఆంధ్ర సచిత్ర వారపత్రిక 'పూజా సక్సేనా' ముఖచిత్రంతో చాలా బాగుంది. కె. సరోజాగారి కథానిక సమ్మే! నువ్వెంత కైనా తగుదువు లో వాస్తవాన్ని బాగా వ్రాశారు. రచయిత్రికి అభినందనాలు.
గుండా సాంబశివరావు (నేలకొండపల్లి)

*　　*　　*

21.5.82నాటిపత్రికలో సమ్మే! నువ్వెంతకైనా తగుదువు కథ చాలా బాగున్నది. ఈ కథలో విద్యార్థులకు కావలసినవిషయాలు ఎంతైనా ఉన్నాయి.
ఎ. వి. జయలక్ష్మి (నందికొట్కూరు)

*　　*　　*

21.5.82వ సంచిక ముఖచిత్రం పూజా సక్సేనా ఆకర్షనీయంగావుంది. కథల్లో హెయిర్ డ్రెసింగ్, రోరింగ్ ప్రాక్టీస్ మరీ మరీ చదవాలనిపించాయి.
ఎన్. నరసింహమూర్తి (టి. బి. డ్యాం)



పూజా సక్సేనా ముఖచిత్రం చాల బాగుంది. కె. సరోజగారికథ సమ్మే! నువ్వెంతకైనా తగుదువు! నేటి విద్యార్థి లోకానికి ఎంతో ఉపయోగ పడును. రిజల్ట్సు కార్టూనులన్ని మమ్మెంతగానో ఆకర్షించినవి.
చిర్ల ఉదయకుమార్‌రెడ్డి (జి. మామిడాడ)

*　　*　　*

21.5.82 నాటి మా (వి) ఆంధ్ర సచిత్ర వారపత్రికలో పూజా సక్సేనా ముఖచిత్రం ఆకర్షనీయంగా వుంది. రాజకీయం అంటే, సమ్మే! నువ్వెంతకైనా తగుదువు కథలు చాలా అభిరుచిగా వున్నాయి.
కె. సాంబశివరావు, కలిమిశ్రీ (గుంటూరు)

*　　*　　*

మే నెల 14వ తేదీ లక్ష్మి ముఖచిత్రంతో అత్యంత సుందరంగా ఉంది. ఈ వారం కథలలో రావి నూతలగారి నైజం,అద్దేపల్లి సుచిత్రాదేవిగారి ఆ కళ్ళు సందేశాత్మకంగా ఉన్నాయి.
ఎం. నాగేశ్వరరావు, బాబూరావు (బైపల్లి)

*　　*　　*

లక్ష్మి ముఖచిత్రంతో వెలువడిన వారపత్రిక మమ్మల్ని ఎంతాగానో ఆకర్షించింది. ప్రకటించిన కార్యక్రమానికి బదులు కథ చాలా బాగున్నది. రచయిత డాక్టర్ రావూరి భరద్వాజ గార్కి కృతజ్ఞతలు.
ద్విభాష్యం కృష్ణమూర్తి (మొగల్తూరు)

సీరియల్స్

పూజా సక్సేనా ముఖచిత్రంతో వెలువడిన పత్రిక చాలా బాగుంది. రెండు సీరియల్స్ మనోరంజకంగా సాగుతున్నాయి.
మాధురి (ఏడుగుండ్లపాడు)

*　　*　　*

21.5.82 నూతన నటి పూజాసక్సేనా ముఖచిత్రంతో వెలువడిన ఆంధ్రపత్రిక ముగ్ధ మనోహర సౌందర్య రంజితమై అత్యంత ఆకర నీయంగా ఉంది. 'ఏడడుగులు' విశాఖ సీరియల్ మమ్మల్ని ఉత్కంటతతో చదివింప చేస్తోంది. చాలసస్పెన్స్‌తో మంచి థ్రిల్లింగ్‌గా ఉంది.
స్వప్నప్రియ (మహబూబాబాద్)

*　　*　　*

21.5.82 నాటి నటి పూజాసక్సేనా ముఖచిత్రము మమ్మల్ని ఆకట్టుకున్నది. సీరియల్స్ రెండు బాగున్నాయి. ''ఏడడుగులు'' మొదటి సంచికతోనే మమ్మల్ని ఆకట్టుకున్నది. రచయిత్రి విశాఖకు మా అభినందనాలు.
బోగ సత్యనారాయణ, ఎస్. సి. రాణి(ఇల్లందు)

*　　*　　*

21.5.82 నటి పూజాసక్సేనా ముఖచిత్రం బాగుంది. 'ఏడడుగులు' సీరియల్ చాలా బాగుంది. నేటి మానవ జీవితాన్కి ఇదొక దర్పణం వంటిది. రచయిత చాలా చక్కగా ఈ సీరియల్‌ను నడిపిస్తున్నారు. తరువాత మనసు కథ చాలా బాగుంది.
జాడి పెంటయ్య, స్వర్ణలతా పెంటయ్య
విజయానందరావు ఇల్లెందు)

*　　*　　*

21.5.82 నాటి ముఖచిత్రం నటి ''పూజా సక్సేనా'' ఎంతో అందంగా, ఆకర్షనీయంగా ఉన్నది. ''ఏడడుగులు'' సీరియల్ మమ్మాకట్టుకొన్నది. ఎంతో ఆసక్తికరంగా చదువుచున్నాము. ''తార'' సీరియల్ పరమ సస్పెన్స్‌లోముంచి ముందు పత్రిక కోసం ఎదురు చూసేటట్లు చేస్తున్నది.
జి. అశోకకుమార్, పూర్ణచందర్
(మహబూబాబాద్)

*　　*　　*

పూజా సక్సేనా ముఖచిత్రముతో వెలువడిన ఆంధ్ర సచిత్ర వారపత్రిక ఆకర్షనీయంగా ఉంది. 'ఏడడుగులు ' సీరియల్ ప్రారంభములోనే ఇంట్రెస్టింగ్‌గా ఉంది. తార సీరియల్ హైలెట్.
సింగరాజు మాధవరావు (కవిగిరి)

*　　*　　*

అభినేత్రి పూజా సక్సేనా ముఖచిత్రం మమ్మల్ని ఆనంద పరచింది. క్రొత్త సీరియల్ ఏడడుగులు ప్రారంభం నుంచే ఆకట్టుకుంటున్నది. విశాఖ గార్కి కృతజ్ఞతలు.
కె. వి. ఎన్. రాజేశ్వరి (ఏలూరు)

(74వ పేజీ చూడండి)

ఆంధ్రసచిత్రవారపత్రిక

వ్యవస్థాపకులు

దేశోద్ధారక కాశీనాధుని

నాగేశ్వరరావు పంతులుగారు

స్థాపితం : 1908

శివలెంక శంభుప్రసాద్

సంపాదకుడు

[1938 1972]

శుక్రవారం : 18-6-'82

దుందుభినామ సం. జ్యేష్ఠ బ. ద్వాదశి

సంపుటము 75 సంచిక 41

సంపాదకుడు :

శివలెంక రాధాకృష్ణ

*

పోస్ట్‌లో ఏడాది చందా రు 85 80

ఆరు మాసాల చందా రు. 42-90

విడి ప్రతి వెల రు 1-50

ఆంధ్రపత్రిక కార్యాలయము

గాంధీనగరం, విజయవాడ-520 003

విషయానుక్రమణిక


ముఖచిత్రం :
నటి అరుణ
(ఫోటో : వి. సత్యమూర్తి)

కథలు :

సీరియల్ నవలలు :

వ్యాసాలు, శీర్షికలు :

లోకంపోకడ ✳ డేరెమెస్



సీరియల్

వాడే మగాడు

"విశాలి"

16

(గత సంచిక తరువాయి)

రంగనాథ్‌కిపుడు కాన్వెంటు స్కూలుకి వెళ్తున్న పిల్లల్ని చూట్టం బాగా అలవాటయింది. వాళ్ళని రప్పించటం కోసరమని కామిక్సు చిన్న పిల్లల పుస్తకాలు కూడా కొన్నాడు. పుస్తకాల కోసం వచ్చే పిల్లలతో కరాటే, కామిక్సు, క్రికెట్టు గురించి వాదనలకి దిగేవాడు. మరీ చిన్న వాళ్ళకి చాకలెట్లు కొనిచ్చేవాడు. మాలినికి భర్త పిల్లల్ని కోరుకుంటున్నాడన్న విషయం అర్థం అయింది అందుకే డాక్టరు మూర్తిగారి దగ్గర చెకప్ చేయించి, పిల్లలు కావాలి అని నేరుగా అనక ఇన్‌డైరెక్టుగా అడిగింది. దానికిప్పుడేం పర్వాలేదు అని అతనన్నాక మాలిని హృదయం తేలికయింది. మహా ఆనందంతో ఇద్దరూ ఇంటికి వచ్చారు.

ఆఫీసు పనిమీద వచ్చిన మావగారితో భర్త లేనపుడుగా చూసి లావణ్య గురించి చెప్పింది. "మీకా ఉత్తరం చూపించాక చింపేద్దామనుకున్నాను" అంటే "నువ్వు అబద్ధమాడతావేటి? లావణ్య ఉత్తరం చూపించక్కర్లేదమ్మా. కానీ ఏందుకైనా మంచిది ఆ ఉత్తరం అట్టే వుంచమ్మా. నేను ఏలాగైనా బెంగుళూరుకి వెళ్ళి దాన్ని ఒక్కసారి ఇక్కడికి తెస్తాను. అన్నట్టు చెప్పడం మర్చిపోయాను- వచ్చే నెల నుంచి నేను రిటైరయిపోతున్నాను. ఈ యిల్లునే మనం కొనేసుకుని అంతా ఒకటిగా ఉందాం. ఏమంటావమ్మా!"

"మీ యిష్టం."

"మీ అత్తగారు కాస్త మూడీ అనుకో. అయినా ఫర్వాలేదు. మీ ఇద్దరూ ఇలాగో నమ్ముకుంటారన్న నమ్మకం నాకుంది. లావణ్యకి దగ్గరగా ఉంటాం. ఏం?"

"అలాగేను. ఇక్కడ విశ్రాంతిగా ఉండొచ్చును"

రంగనాథ్ లోపలికి రావడం చూసి లావణ్య మాటలు మానేసి మరో కబుర్లలో పడ్డారు. మద్రాసు నుంచి లీవు పెట్టి నేరుగా బెంగుళూరు వెళ్ళి లావణ్యను పంపమంటే వాళ్ళు పంపననడంతోటి అతను ఒంటరిగానే కలకత్తాకి వెళ్ళిపోయారు. అతను వెళ్ళాక క్లినిక్ అడ్రసుకి లావణ్య ఉత్తరం వచ్చింది.

జరిగిన కథ – 5 : శోభనం రాత్రే భర్త రంగనాథ్ మూర్ఛ రోగగ్రస్తుడని గ్రహిస్తుంది డాక్టర్ మాలిని. తండ్రికి తెలియనివ్వక ట్రీట్‌మెంట్ కోసం అతనిని కలకత్తా తీసుకెళ్తుంది. రంగనాథ్‌కి వైవాహిక జీవితం పనికిరాదన్న డాక్టర్ ముఖర్జీ సలహాను తల్లిదండ్రులు త్రోసిపుచ్చారని ముఖర్జీ ద్వారానే తెలుస్తుంది రంగనాథ్, మాలినిలకు. స్నేహితురాలు వనజద్వారా డాక్టరు రుక్మిణికి అసిస్టెంటు కావాలని తెలుసుకొంటుంది మాలిని. మద్రాసులో ఉద్యోగం చేస్తూ భర్తకు మూర్తి వద్ద ట్రీట్‌మెంట్ యిప్పిస్తుంటుంది. మామగారు కూడా ఆమె చేసే ప్రయత్నానికి సహకరిస్తుంటాడు. లావణ్య తల్లి కావడం ఇష్టంలేని కృష్ణ, అతని తల్లి ఆమెచే మాత్రలు మింగిస్తున్నారని మాలినికి ఉత్తరం ద్వారా తెల్పుతుంది.

"వదినా,

మనుష్యులు సినిమా నటుల కంటె ఎక్కువగా నిజ జీవితంలో నటిస్తారులా వుంది. నే పిల్లలు కావాలన్నప్పటి నుంచి నన్ను విసుక్కుంటూ ఒంటరిగా వదలని వీళ్ళు నాన్న వచ్చినప్పుడు నన్ను ఏదో చాలా ప్రేమగా చూసుకుంటున్నట్టు ఎంత బాగా నటించారనుకున్నావు! నాకు మరో కొత్త విషయం తెల్సింది- కృష్ణకి చాలా చాలా చెడ్డ అలవాట్లున్నాయి. అది నాకు తెల్సిన తరువాత తెలిసాక ఇంక దాపరికం మరుగు లేకుండా అన్నీ నా కళ్ళ ఎదురుగుండానే నేను యిలాంటి వాళ్ళ నెపుడూ ఎరగను వదినా. అందుకే వీళ్ళలో నేను ఇమడలేక పోతున్నాను. వీలయితే ఒక్కసారి మద్రాసుకి ఏలాగో వస్తాను.

ఉంటాను. అన్నయ్య ఆరోగ్యం జాగత్త అని డాక్టరు వదినకు వ్రాయక్కరలేదను కుంటా-

ప్రేమతో లావణ్య"

ఈ ఉత్తరం చదివిన మాలిని ఇంక ఉండబట్టలేక రుక్మిణితో లావణ్య గురించి చెప్పింది. రుక్మిణి చాలా బాధ పడింది.

"ఇలా బిళ్ళలు మింగితే లావణ్యకేమవ్వు. డాక్టర్లు సమంగా అబార్షన్ చేయాలేగాని ఎవరికి వారే ఇలాంటి పనులు చెయ్యకూడదు. దీన్ని ఏలాగైనా ఆపాలి. ఏం చేద్దాం అంటావు. పోనీ పిల్లలు వద్దనేవాడు తానే ఏదో ఆపరేషను ఏడవకూడదు" అని విసుక్కుంది.

"అప్పుడు తను మగవాడినన్న అహంకారం అడ్డొస్తుందనుకుంటాను."

"ఏడిసాడు. ఇలాంటివాళ్ళుండబట్టే మన

ఆడవాళింత అధోగతికి వెళుతున్నారు వేసవి వచ్చే వారం బెంగుళూరు కాన్ఫరెన్సుకి వెళుతున్నాను అప్పుడు వాళ్ళని చూసి యధాలాపంగా అన్నట్టుగా ఈ నాటు వైద్యాలను గురించి తీవ్రంగా విమర్శించి దారిలో పెట్ట గలుగుతానేమో చూస్తానుండు. ఇలాంటివి మాటలతో మార్చ నేరంగానీ ఇంతకంటె ఏం చెయ్యగలం? రంగనాథ్‌కి మాత్రం చెప్పొద్దాం. ఎప్పుడేది వాళకి షాక్ నిస్తుందో చెప్పలేం సరేనా?'' ఊ అని తలాడించి కొత్తగా డెలివరీ అయిన కేసుని చూడ్డానికి వెళ్ళింది మాలిని.

కృష్ణ వస్తూంటే కృష్ణతోబాటే లావణ్య పేచీ పెట్టి మద్రాసుకి వచ్చింది. కృష్ణ గిండి రేసులకని వచ్చాడు. కానీ బిజినెస్సుమీద వచ్చానన్నాడు. ఫ్రెండ్స్‌తో వెళిన వాడు అయిదు రోజులదాకా రాలేదు. అప్పుడే మాలినితో లావణ్య అన్నీ చెప్పుకుని ఏడ్చింది. మళ్ళీ నెల తప్పినట్టున్నానంది. రుక్మిణి ఇద్దరినీ తీసుకుంటానని లావణ్యతో అని ఇద్దరూ కలిసే వెళ్ళారు. రుక్మిణి లావణ్యని ఇంట్లో వారితో నెల తప్పినట్టు చెప్పవద్దు అనీ, అడిగితే మద్రాసులోనే అయ్యాననీ చెప్పమంది.

''మూడోనెల వచ్చేస్తే ఇంక అంతతేలిగ్గా నాటువైద్యాలకి అబార్షన్ జరగదు. నీకు పిల్లా దక్కుతుంది. అసలు నార్మల్‌గా వేరే కారణాల వల్ల జరగాలే గాని తిన్న మందులవల్ల జరుగుతుందని అనుకోము, కాని ఆ మందులు ఒంటికి మంచిది కావం దున అలా డాక్టరు సలహా లేకుండా తినడం మంచిపని కాదు. అందుకే అబద్ధం ఆడు'' అని చెప్పింది.

లావణ్య కూడా ఒప్పుకుంది, రంగనాథ్ చాలా సంతోషంగా లావణ్యతో మద్రాసంతా తిరిగాడు. చాలారోజుల కిద్దరూ కలిసారేమో ఒక్క నిముషం కూడా వదలలేరం అన్నట్టుగా కబుర్లు చెప్పాడు.

గిండి రేసులయ్యాక వెంటనే బయల్దేరతా ననుక్కుంది మాలిని. కానీ ఎందుచేతనో వారం రోజులుండి మరీ వెళ్ళారు వాళ్ళు. లావణ్యకి చీర, రవికా— కృష్ణకి సూటూ ఇచ్చారు, మొట్టమొదటసారిగా వచ్చారు కదా!

మనం మనకి చిన్నో తెలుసు ననుకుంటాం. కానీ మనకంటే పైన భగవంతు డున్నాడన్న సంగతి అప్పుడప్పుడు మర్చిపోతూంటాం. రుక్మిణి, మాలిని కూడా లావణ్యకి కడుపు నిలిస్తే సగం చిక్కులు విడుతాయనుకున్నారేగానీ అవే మరో కొన్ని చిక్కుల్ని తెస్తాయని వాళ్ళు కలలో కూడా అనుకుని ఉండరు అనుకుని ఉంటే లావణ్యని వాళ్ళ మానాన్న వదిలేసి ఉండేవారు.

17

లావణ్య కడుపు అన్న విషయం తెలిసే సరికి లావణ్య ఆడిన అబద్ధం బయటకి వచ్చింది. దాంతో కృష్ణ మండిపడ్డాడుట. కానీ యదేచ్ఛగా బెంగుళూరుకి వెళిన రుక్మిణి లావణ్య గారింటికి వెళ్ళి లావణ్యని చూసి అప్పుడే తెల్సినట్టుగా 'ఓహో చాలా సంతోషం. ఈ మాట మీ అన్నయ్యకీ వదినకీ చెప్తాను మీ నాన్నగారు వచ్చి నిన్ను తీసుకెళ్తారులే' అందిట. రుక్మిణికి లావణ్య కడుపుతో వుందని తెల్సిపోయేసరికి అందునా లేడీ డాక్టరుకి తెలిసేసరికి కృష్ణ ఆట అప్పటికి కట్టింది.

ఈ మధ్యకాలంలో లావణ్య అమ్మా, నాన్నా కూడా మద్రాసుకి వచ్చారు. దాంతో లావణ్య పురుడు మద్రాసులో మాలిని వాళ్ళ సాయాన్న పొయ్యాలి అని వీళ్ళనుకున్నారు. లావణ్య అత్తగారు మాత్రం ఎంతో పట్టు పట్టింది బెంగుళూరులోనే వుండనీయమని. లావణ్య కళ్ళతోనే తండ్రిని ప్రాధేయపడింది.



అతను మొండికేసి మద్రాసుకే తీసుకొచ్చాడు. గాజులు పెట్టించి అపురూపంగా చూసుకున్నారు.

లావణ్య ముఖంలో ఆనందం కొట్టొచ్చినట్లుగా కన్పడేసరికి మాలినికి సంతృప్తిగా ఉంది. తాను కూడా పిల్లల్ని గురించి ఆలోచించాలి లావణ్య వెళ్ళాక అనుకుంది. కానీ మనం ఒకటనుకుంటే దైవం మరోటి తలుస్తుందిలా వుంది. లావణ్య కృష్ణవాళ్ళ అమ్మని గురించి అన్నీ వదినతో చెప్పుకుని భారంగా నిందించుకుంది. లావణ్య పురుడు చాలా కష్టమయింది. గత్యంతరం లేక సిజేరియన్ చేసారు.

'అయ్యో! నా పోలికే వచ్చిందే' అని సుశీలమ్మ వాపోయింది. లావణ్య నీరసించిపోయింది.

పిల్లాడికి రోజులు వెళ్ళను వెళ్ళను బరువు హెచ్చనే లేదు. దాంతో డాక్టరు రుక్మిణి ఆందోళన చెందింది. కానీ మూడో నెల వచ్చేసరికి సుమారుగా తయారయ్యేడు. దాంతో బాలసారె చేసారు. దానికి వచ్చిన కృష్ణ లావణ్యని కూడా తీసుకుపోతానని పట్టుబట్టేసరికి మాలిని గాని అత్తగారుగానీ ఏంచెయ్యలేక పంపేసారు. రంగనాథ్ మద్రాసులో కొట్లలో కనపడ్డ ప్రతీ ఆట వస్తువునీ మేనల్లుడికి కొనిచ్చి పంపేడు.

లావణ్య వెళ్ళిన నెల్లాళ్ళయినా ఏ విషయమూ తెలవకపోయేసరికి సుశీలమ్మ బెంగుళూరుకి ట్రంకాల్ చేసింది. వాళ్ళెవరూ అక్కడ లేరనీ, పని మీద బొంబాయికి వెళ్ళారనీ పనివాడు ఫోనులో చెప్పేడు.

'అందుకే ఉత్తరం రాయలేదులా వుంది' అని మనస్సుకి నచ్చచెప్పుకుని ఎవరికి వారు మధ్య పెట్టుకున్నారు.

మాలినికి మూడో నెల అని తెలిసిన వాళ్ళ ఆనందానికి పట్టపగ్గాలు లేవు. రంగనాథ్ మాలినిని పనిలోకి వెళ్ళవద్దన్నాడు. కానీ డాక్టరు రుక్మిణి నచ్చచెప్పాక సరేనన్నాడు. ఇంట్లో మాత్రం ఏ పని చెయ్యనివ్వలేదు. పురిటికి విశాఖపట్నం వద్దు, ఇక్కడే వుండాలి అని ఒకటే పట్టు. మాలిని తండ్రి కూడా సరేననేసరికి రుక్మిణి వేళాకోళం కూడా చేసింది 'పేషెంట్లని చూస్తూ చూస్తూ మన్నే థియేటరులోకి వచ్చి పడుకుంటావులా వుంద'ని.

మాలిని వాళ్ళకీ లావణ్య దగ్గర్నుంచి

ఏడడుగులు

కబురే లేకపోయేసరికి ఒకటే గాభరాగా ఉన్నా ఎవరికివాళ్ళే దాన్ని గురించి మాటాడకుండా గడుపుతున్నారు. మనస్సులో ఏదో సందేహం మాలినికీ, మావగారికి ఉంటూనే ఉంది.

శ్రీనివాసరావుగారు మద్రాసుకి వచ్చి మాలినితో బాటే నెలరోజులుండి రాధా, శ్యామలా వచ్చాక తిరపతికి వెళి వచ్చి మళీ విశాఖపట్నంకి వెళ్ళిపోయారు పురుడవగానే మనవడిని చూసుకోవడానికి వస్తానని చెప్పారు.

మాలినికి ఏడో నెల నిండిన ఒక వారం పదిరోజులయ్యేసరికి బాగా నీరసం వచ్చేసింది. దాంతో సెలవు పెట్టింది. అదృష్టవశాత్తు రుక్మిణి వాళ్ళ చుట్టం రుక్మిణికి సాయం ఉండటంతో మాలిని సెలవు పెట్టేసేనన్న గిల్టీ ఫీలింగ్ లేకుండా సుఖంగా భర్తతోటీ మావగారూ, అత్తగార్లతోటి బీచికి అవీ వెళ్ళటం, సినిమాలు చూడటం లైబ్రరీ నుంచి పుస్తకాలు తెమ్మకు చదవటం చేస్తూ విశ్రాంతిగా ఉంది. నెలలు నిండుతున్న కోడల్ని చూసుకుంటూ సుశీలమ్మా, రాజేశ్వర్ తృప్తిగా రోజులు గడుపుతున్నారు. రంగనాథ్‌కి పనిలో సాయపడుతూన్న మాలినిని చూస్తుంటే మహా ఆనందంగా ఉంది. మాలినికి లావణ్య దగ్గర్నుంచి చిన్న ఉత్తరం వచ్చింది. కొడుక్కి రెండు రోజుల జ్వరం వచ్చిందనీ, కృష్ణ వాళ్ళూ సరిగ్గా శ్రద్ధ చెయ్యకపోవటంతో మందులు లేక బాగా నీరసించి పోయాడని, అమ్మతో మెల్లగా చెప్పమనీను వ్రాసింది. అందులోనే ఎవర్నీ బెంగుళూరుకి రావద్దంది.

రాజేశ్వర్‌కి విసుగేసింది "ఏమిటమ్మా ఈ గొడవ, మాటాడకుండా దాన్ని తెమ్మకు వచ్చేస్తాను వాకాతురికి సిగ్గే అవలేదనుకుంటాము" అన్నారు

"అలాగే చేద్దాం మావయ్యా" అంది మాలిని. సుశీలమ్మకీవిషయం చెప్పారు. అయితే ఇంకొన్ని రోజులు ఓపిక పడదాం అనడంతో అప్పటికి ఊరుకున్నారు.

రంగనాథ్ స్నేహితుడికి పెళ్ళి అని వ్రాసినందువల్ల కలకత్తాకి బయల్దేరాడు. మాలినిని పిల్చి 'డాక్టరుగార్కి నేను చెప్పిందుకు ఏం ఊరికేనుకో జాగ్రత్తగా ఉండండి' అంటూ వేళాకోళం చేస్తూన్నట్లుగా జాగ్రత్తలు చెప్పి వెళ్ళాడు. మాలిని నవ్వుకుంది 'తను ఎంతమందికి ఇవన్నీ చెప్తోంది. అలాంటిది తనకి వీళ్ళు మళీ చెపుతున్నారు' అని.

ప్రకృతి అంతా ఆనందంతో నిండినట్లే అన్పిస్తోంది మాలినికి. మావగారు ఒకరోజు వెళ్ళి టి. వి. సెట్టు కొనుక్కొచ్చేరు దాంతో సాయంత్రాలు అప్పుడప్పుడూ దాన్ని చూడటానికి పెట్టుకున్నారు తరంగిణి తెలుగు సినిమా తప్పకుండా చూస్తారు.

కలకత్తాకి వెళ్ళిన రంగనాథ్ పుట్టి పెరిగిన ఊరేమో ఓ పట్టాన వదిలి రానేరక పోయాడులా వుంది. మెల్లగా వస్తానని. మాలిని ఆరోగ్యం జాగ్రత్త అని ఫోను చేసాడు. రంగనాథ్ కలకత్తా నుంచి వచ్చే రోజునే మాలినికి పురుడు వచ్చింది. తెల్లవారకట్ల నాలుగ్గంటలకి మొగపిల్లవాడు పుట్టాడు. స్టేషను నుంచి వేరుగా నర్సింగు హోముకే వచ్చేసి కొడుకుని చూడాలన్నాడు. తొట్టిలో పిల్లాడిని శుభ్రంచేసి పడుకోబెట్టే నర్సు వెళ్ళాక వంగి చూసాడు. చూపుడు వేలితో బుగ్గల మీద రాస్తూ ఆ స్పర్శకి పులకించిపోయాడు. అప్పటికి మాలినింకా మగతగానే పడుకుని ఉంది.

శ్రీనివాసరావుగారు పదో రోజుకి వచ్చేరు. ఇల్లంతా బాగా అలంకరించారు. రంగనాథ్ తన లెండింగ్ లైబ్రరీకి సెలవు అని బోర్డు పెట్టేడు మామిడాకుల తోరణంతో, ముగ్గులతో ఇల్లు కలకల లాడుతోంది

బాలసారె పీటలమీద కూర్చున్న మాలినినీ రంగనాథ్‌నీ చూసి తృప్తిగా, ఆనందంగా ఆశీర్వదించారు ముగ్గురు పెద్దవాళ్ళూను లావణ్య, కృష్ణ కూడా వచ్చి ఉండొచ్చునని సుశీలమ్మ పదేపదే అనుకుంది.

నిలుపదు

భావం
ఉప్పొంగితే
కలం
నిలుపదు.
బాధ
ఉప్పొంగితే
కన్నీరు
నిలుపదు.

— ఆర్ సి పుల్లయ్య

"కాంప్లాన్® మాత్రమే మా కుటుంబానికి సరియైనది–సంపూర్ణంగా ఆరోగ్యబద్ధమైన ఆహారం."



"మా శ్రీవారు పనిలో మునిగి వుంటా రెప్పుడూ—తరచు భోజనం ఎగ్గొడుతూ ఉంటారు. ఆయనకు అందని ఆ పోషణని యిస్తుంది కాంప్లాన్."



"మా అబ్బాయి అన్నం సరిగ్గా తినడు, హరాం చేస్తాడు. వాడి పెరుగుదలకు కావలసిన ప్రొటీన్లూ, యితర ఆహార పదార్థాలూ కాంప్లాన్‌తో తప్పకుండా అందుతాయి."



"మా అమ్మ యిప్పుడే జబ్బుపడి లేచింది. ఆకలి లేదు. కోలుకునే యీ సమయంలో, కాంప్లాన్ ఆదర్శమైన తీరులో పుష్టినిస్తుందనిపిస్తోంది."

కేవలం కాంప్లాన్® లోనే అందరికీ అవసరమయ్యే 23 కీలక ఆహార పదార్థాలున్నాయి.



"ఇంట్లో పని చేసిచేసి అలసిపోతాన్నను. మరింత పోషణ అవసరమనిపిస్తుంది ఒక్కొక్కప్పుడు మరి కాంప్లాన్, నేను మా కుటుంబానికి యివ్వగలిగినంత యిచ్చేలా చేస్తుందనిపిస్తుంది."

కేవలం కాంప్లాన్‌లోనే శాస్త్రీయంగా రూపొందించిన పాళ్ళలో, మన శరీరానికి ప్రతిరోజూ అవసరమయ్యే 23 కీలక ఆహార పదార్థాలున్నాయి...ప్రొటీన్లు, కార్బొహైడ్రేట్లు, కొవ్వు పదార్థాలు, విటమిన్లు, ఖనిజ పదార్థాలు. డాక్టర్లు ఎక్కువగా సిఫార్సు చేసే ఆరోగ్యబద్ధమైన పానీయం.

రుచికరమైన చాక్లెట్, ఏలక్కాయ–కుంకుమపువ్వు, స్ట్రాబెరీ సువాసనలలో దొరుకుతుంది—ప్లెయిన్ (సాదాగా) కూడా.

కాంప్లాన్®

—సంపూర్ణంగా ఆరోగ్యబద్ధమైన ఆహారం.

LINTAS.GLC-10-2318 TL

ఏడడుగులు

మాలినికి తెలుసు. ఈసారి లావణ్య వాళ్ళ యింటి నుంచి బయటికి వస్తే, వాళ్ళింక మళ్ళీ వాళ్ళ యింటికి రానీయరని పోయినసారి వచ్చినప్పటిది వాళ్ళు మరువరు కదా!

డాక్టరు రుక్మిణి భర్తతోటీ పిల్లలతోటి వచ్చింది "ఇదే మొదటి కేసమ్మా మా డాక్టరుకి మా క్లినిక్‌లో నేను డెలివరీ" అంటూ అందరితోటీ అంది. పద్మనాభన్ మామా తృప్తిగా భోంచేసి తమలపాకులు నములుతూ మీనాక్షీ మామీతోటీ, లలితతోటి కబుర్లు చెప్తూ మధ్య మధ్యలో ఇంగ్లీషులో మాలిని తండ్రితోటి కబుర్లు చెప్పేరు.

మాలిని ఆనందానికి అవధులే కపోయాయి. ఆనాడు పెళ్ళినాడు తనెంత భయపడింది? డాక్టరు మూర్తిగారు, రుక్మిణీ, శివరావు, వాణి అందరూ తనుకి సాయం చేసేరు. ఈనాడిలా పసివాడికి పాలు ఇస్తూ ఆనందంగా భర్తతో ఉండటం ఇది వాళ్ళందరి భిక్షే ననుకుంది. పాపం లావణ్య ఏం చేస్తోందో? అనుకుంది.

18

వెలుగునీడల్లా, రేయి పగలల్లా సుఖ దుఃఖాలు ఒకదాని వెనుక ఇంకోటి ఉంటాయిలావుంది. పిల్లవాడి ముద్దు మురిపెం చూస్తూ, వాడి బోసి నవ్వులలో మునిగిపోయిన వీళ్ళ ఆనందాన్ని ఆ భగవంతుడే ఓర్వలేకపోయాడులాగుంది. మూడో నెల నిండింది గానీ ఇంకా బోర్లా పడలేదేమిటా అని మాలినికి కాస్త బెంగగానే వుంది. పొద్దున్న పక్క బట్టలు మారుద్దామని పిల్లవాడిని తీసేసరికి ఒళ్ళు వెచ్చగా ఉంది. భయపడిపోయి థర్మామీటరుని చంకలో పెట్టి చూసింది. థర్మామీటరు నూట ఒకటి చూపింది. మందు బొట్టుగా నాలుకమీద వేసి కాస్త పాలు ఇవ్వబోయింది. తాగకుండా మారాం చేసేడు అత్తగారితో చెప్పి డాక్టరు రుక్మిణి సలహాకని ఆ క్లినిక్‌కే తీసుకెళ్ళింది. రుక్మిణి చూసి మాలిని వేసిన మందే కంటిన్యూ చెయ్యమంది. అంతగా తగ్గకపోతే చిల్డ్రన్ స్పెషలిస్టు రాజా దగ్గరికి తీసుకెళ్దామని ఇద్దరూ అనుకున్నారు.

ఇంటికి తీసుకెళ్ళి అత్తగారికి పిల్లాడిని అప్పగించి మందు నాలుగేసి గంటలకి ఒకసారి వెయ్యమని చెప్పి పనిలోకి వెళ్ళిపోయింది. రంగనాథ్ ఏవో కొత్త పుస్తకాలు కొనడానికని బొంబాయి వెళ్ళాడు. లైబ్రరీ మీద శ్రద్ధ బాగా పెరిగింది. పాఠకులు అడిగిన పుస్తకమల్లా ఎలాగైనా కొని పెట్టడం తన కర్తవ్యం అని రంగనాథ్ ఉద్దేశం.

అత్తగారూ, మావగారూ పిల్లాడిని చూసుకుంటున్నా మాలిని ఆరోజు క్లినిక్‌లో పనిమీద ధ్యాస తక్కువగానూ, ఇంటిమీద ధ్యాస ఎక్కువగానూ ఉండటంతో అన్యమనస్కంగా వుంది మొట్ట మొదటిసారిగా రుక్మిణి మాలినితో కాస్త గట్టిగా మాట్లాడాల్సి వచ్చింది ఆ తర్వాత శాంతంగానే చెప్పింది. "మాలినీ మనం పనిలోకి వచ్చింతర్వాత ఏకాగ్రత కావాలి మన ఇంటి కష్టాల్ని గురించి ఇక్కడ తలుచుకుంటూ కూర్చుంటే పొరబాటు చేస్తాం మనం పొరబాట్లు చేస్తే అది తేలికగా పోదు. ఒక్కోసారి పేషెంట్ల ప్రాణానికి కూడా ముప్పు జరగవచ్చును"

"ఐ యామ్ సారీ" మాలిని అపాలజీ చెప్పింది.

"నీకు మరీ వీలవకపోతే డ్యూటీకి రాకు. నేను చూసుకుంటానులే" అంటున్న డాక్టరు రుక్మిణికి థాంక్సు చెప్పి ఇంటికి వచ్చేసింది. మగునాటికి జ్వరం బాగా ఎక్కువయింది. రాజేశ్వర్ కూడా బెంగపెట్టుకుని మాలినితో బాటు పిల్లవాడిని డాక్టరు రాజాగారికి చూపెట్టడానికి వెళ్ళారు. డాక్టరు రాజా నర్సింగుహోముకి వెళ్ళేసరికి పిల్లాడు చేతులూ, కాళ్ళూ లాక్కుంటున్నాయి మాలినికి గుండెల్లో రాయిపడింది. భగవంతుడా ఇదేమిటి? అనుకుంటూ పిల్లవాడిని డాక్టరు గారికి చూపించింది.

"వాటీజ్ దిస్ డాక్టర్. ఫిట్సులాగా రావడం పిల్లలకి జ్వరతీవ్రత వల్లనని మర్చిపోతే ఎలా." అంటూ డాక్టరు రాజా మాలినిని హెచ్చరించారు.

నర్సింగుహోమ్‌లోనే పిల్లవాడిని ఉంచమనేసరికి మాలిని సరేనంది. రాజేశ్వర్ ఇంటికెళ్ళి కావాల్సిన సామాన్లు తెస్తానన్నారు. డాక్టరు రుక్మిణితో కూడా చెప్పివస్తానన్నారు మాలిని ఇటూ అటూ కదలక పిల్లవాడితోటే ఉంది. రంగనాథ్ వచ్చింతర్వాత అతను కూడా మాలినితోబాటే ఉండి పోయాడు

(ఇంకా ఉంది)

షణ్ణానికిపోతే...!

పగ్వారా జిల్లాకు చెందిన ధాండోలి గ్రామములో జిత అనే ఒహావిడింటికి వో రాత్రి ఒహామె వెళ్లి తాను ఒంటరిగా ఆ వూరిలో చిక్కుపడి పోయాననీ, ఆ రాత్రికి కొంచెం తల దాచుకోనిస్తే, ఋణపడి వుంటానని బతిమాలితే పోన్లే పాపం తోటి ఆడదికదాని ఆ రాత్రికి తనింటిలో వుండనిచ్చిందట. అర్ధరాత్రి ఆ అతిథి లేచి తలుపులు తీసి, తన దొంగల మూటాను ఆ యింట్లో ప్రవేశ పెట్టిందట. దాంతో వారు విజృంభించి పాతిక వేల కిమ్మత్తు దోచుకుని టాటాచెప్పి, తలుపులు జాగ్రత్తగా వేసుకోండనో జోకు జోకి పోయారట.

అవుదూడకి పాలిస్తున్న కుక్క!

మద్రాసు మైలాపూరుకు చెందిన దురై కణ్ణు అనే అతనికి చెందిన అవు, దూడను కని, చనిపోయిందట. అతని పక్కింట్లో వో కుక్కకు ఆరు పిల్లలు పుట్టాయట. ఆరు పిల్లలనూ అతను అమ్మేశాడట. ఒహనాడు ఆ కుక్క దురై కణ్ణు పశువుల శాలలో పడుకుని వుండగా యీ తల్లి చనిపోయిన ఆవు దూడ మెల్లగా వెళ్లి ఆ కుక్క వద్ద పాలు కుడిచిందట. కుక్క బోయ్ బొయ్‌లాడకుండా వూరుకుందట. ఆ రోజునించీ యీ దూడ రోజుకు మూడు సార్లు ఆ కుక్క వద్దే పాలు తాగుతోందట. ఈ అతిశయాన్ని చూడ్డానికి జనం తండోపతండాలుగా చేరుతున్నారట.

తేడా!

న్యాయమూర్తులకూ, రాజకీయ వేత్తలకూ ఒకే మాటలో వ్యత్యాసాన్ని ఎంచక్కా హిదయతుల్లా గారు నిర్వచించారట. న్యాయమూర్తులు మెదడుకు పని కల్పించి నోటికి పని తగ్గిస్తారనీ, రాజకీయ వేత్తలు మెదడును మూత పెట్టి నోటికే పని కల్పిస్తారనీ అన్నారట. విన్నారా!

అమ్మాయిల్ని అమ్మే ముఠా!

ఉత్తరప్రదేశ్‌కు చెందిన లక్ష్మణ పురిలో వో ఏడుగురు వ్యక్తులు మూకుమ్మడిగా చేరి అమ్మాయిల వ్యాపారం ఆరంభించారట. ఆంధ్ర, కేరళ, తమిళనాడులో వీరు తిరిగి, కన్నూ ముక్కూ తీరు బాగున్న వయస్సువచ్చిన ఆడ పిల్లలకు వుద్యోగం ఆశ చూపించి, ఢిల్లీ, ఆగ్రా బొంబాయి వంటి వూళ్లలోని వ్యభిచార గృహాలకు అమ్ముతున్నారట. ఒక్కో అమ్మాయినీ సుమారు మూడు వేల రూపాయలకు అమ్ముతున్నారట. లక్ష్మణ పురిలోని వీరు లక్ష్మి, నసీనా అనే యిద్దరు పిల్లలను వుద్యోగం అని చెప్పి ఏమార్చి ఢిల్లీకి తీసుకు పోయి బేరం చెప్తుండగా వీరిద్దరూ గ్రహించి, మేం వ్యభిచారం చస్తే చెయ్యం అని హటం పట్టారట. దాంతో బేరం చెడి, వీరిద్దర్నీ మళ్లి లక్ష్మణపురి తెచ్చి వో ఇంట్లో పడేసి చితకబాది, ఆరారా

మనస్సు మారిందా అని ప్రశ్నిస్తూ వచ్చారట. సిరి అదృష్టంబాగుండి ఒకరోజు ఆ యింటిమీద పోలీసులు దాడి చేసి పిరిద్దర్నీ విడిపించారట. ఆ ఏడుగురినీ పోలీసు బంధించిందట.

వేధింపు - తెగింపు!

పాలకోడుకు చెందిన కాళియప్పన్, గోవింద స్వామిలకు ఆనాళ్ళ క్రితం వివాహమై ఆస్థి పంపకాలు కూడా అయి పోయాయట. గోవింద సామి తాగుడు వల్ల ఆస్థి అంతా నాశనం చేసి, అన్నగారిని వేధించనారంభించాడుట. ఈ రకం వేపుడు యిష్టం లేని ఆ 30 ఏళ్ళ కాళియప్పన్ వో నాటి పొద్దొటలో తన తమ్ముడు 27ఏళ్ళ గోవిందసామి తల నరికి, పట్టుకు పోయి పోలీసులకు వప్పగించి, లొంగి పోయాడట.

గుళ్లో యిల్లు కట్టుకుంటే...!

తాతల్నాడు దత్తం చేసుకున్న కోవెల స్థలములో తంజావూరులో రామమూర్తి అనే ఆయన వో యిల్లు కట్టాడట. అది కోవెల స్థలమనీ, అక్కడ కట్ట వీల్లేదని ఆ కోవెల ట్రస్టీ సుబ్రమణి అడ్డు పెట్టినా కుదర లేదట. వో నాటి రాత్రి అరు బయట నిద్ర పోతున్న రామమూర్తిని ఎవరో కొందరు కత్తులతో పొడిచి చంపి వేశారట. ఎవరయ్యుంటారు ? పోలీసులు విచారించాలి.

స్కూలు పిల్లలో కుష్ఠు!

తంజావూరు జిల్లాలోని 3021 స్కూళ్లలోని పిల్లలనూ వైద్య పరీక్ష చేస్తే మొత్తం నాలుగుంపావు లక్షల పిల్లలతో మూడువేల ఐదొందల మందికి కుష్టు రోగ చిహ్నాలు కనబడ్డాయట. వీరిని సులో పరీక్ష చేసి, వైద్యం చేయడాన్ని గురించి సన్నాహాలు ఆ శాఖ చేస్తున్నదట. పాయింటు ఎనిమిది శాతమనచ్చా!

భర్త పోరు—భార్య ఆత్మహత్య!


తంజావూరుకు చెందిన కామాక్షిపురంలో సామిఅయ్య అనే అతనీ భార్య పిచ్చియామికి, అతనికీ క్షణం పడేది కాదట. ఈ బాధలు పడలేక వాటినుంచి విముక్తి దొరికే మార్గమూ లేక పిచ్చియామి మొన్న ఫదో తేదీన ఉరిపోసుకు చని పోయిందట. ఆమెకు పద్దెనిమిదేళ్ళనట వయసు.

రు. 10 లక్షల విదేశీ వస్తువులు స్వాధీనం!

మద్రాసుకు చెందిన కస్టమ్స్ శాఖ అధికారులు సముద్రంలో వస్తూన్న వో పడవను అనుమానించి దానికి ఎదురెళ్ళి, తుపాకులతో స్వాగతం పలికి స్వాధీనపరచుకున్న ఫలితంగా సుమారు పది లక్షల కిమ్మత్తు చేసే ట్రాన్సిస్టర్లూ, టేపు రికార్డర్లూ వగైరా వగైరా దొరికాయట.

బాలునితలా, దేవుని విగ్రహమ్మూ ఉన్నమూట!

మే 12 వ తేదీన హైదరాబాదు కాచిగుడా రైల్వే స్టేషను ప్రాంతంలో వో మూట కనపడ్డదట. అందులో దేవుని విగ్రహమొకటి, వో పసిబాలుని తలా వున్నాయట. నాలుగేళ్ళ పిల్లాడిని ఘోరంగా చంపి, అతని తల నరికి ఒక దేవుని విగ్రహంతో కలిపి అక్కడ పారవెయ్యడంలో కారణం ,మర్మమూ ఏమయ్యుండు లని పోలీసు విచారిస్తోందట.



ఉలాపు బాలకేశవులు



ఇందిరా!... బాధగా, బరువుగా పలికింది రామారావు కంఠం.

''ఐ యాం ఎక్స్‌ట్రీమ్‌లీ సారీ బావా!... నాకు కాబోయే లైఫ్ పార్ట్‌నర్ గురించి నాకు కొన్ని నిర్దుష్టమైన ఊహలున్నాయి. ఆ స్థానాన్ని అందుకోబోయే వ్యక్తిలో కొన్ని ప్రత్యేక లక్షణాలను నేను కోరుకొంటున్నాను. ఓ పెద్ద ఆఫీసరుగాని, లేక డబ్బున్నవాడుగాని అయి వుండాలి కనీసం-ఓకారుని మెయింటెన్ చెయ్యగల సామర్థ్యం వుండాలి... డైనమిక్ పర్సనాలిటీ... డాషింగ్ నేచర్—'' మౌనంగా వింటూ వుండిపోయాడు రామారావు.

''...మిగిలిన వెలావున్నా నీకువచ్చే మూడు వందల జీతంతో, నా సరదాలను సరిపెట్టుకోలేను... ఓ పట్టుచీర కొనుక్కోడానికైనా చాలని నీ జీతం, పద్దులు వేసుకుంటూ పైసలు లెక్కపెట్టుకుంటూ గడిపే ఆ లోటు బడ్జెట్ జీవితాన్ని నేను భరించలేను.''

రామారావు తల వాలి పోయింది.

''నిర్మొహమాటంగా చెబుతున్నందుకు నీకు బాధ కలుగవచ్చు. కాని ఒక రాంగ్ స్టెప్ తీసుకొని జీవితాంతం నేను బాధ పడలేను... అందుకే నా భావాలను, నా ఆశయాలనూ నిర్భయంగా నీ ముందు బయట పెట్టాను. నీ గురించి నే నెప్పుడూ ఆలోచించలేదు. సో... నా గురించి నీవు ఎటువంటి ఆశలు పెంచుకోవద్దు. లాక్టో కేలమిన్ బుగ్గలపై సుస్మితంగా రుద్దుకుంటూ అంది ఇందిర.

రామారావు మనసు విరిగి గుండెలు పగిలాయి.

ఇందిర మొహంలోకి పిచ్చిగా చూస్తూ వుండిపోయాడు.

కూతురు మాటలను తలుపు చాటునుండి వింటున్న సుందరమ్మ అరికాలిమంట నెత్తికెక్కి వినురుగా బయటికి వచ్చింది.

''ఏమిటే... అంత బరితెగించిన... ...''

''అమ్మా!... బొమ్మల పెళ్ళిళ్ళు చెయ్య

టానికి ఎది బి సి. కాదు. మనిషి పక్షిలా చంద్రమండలానికి ఎగురుతున్న ఆధునిక యుగం. నేనూ మనిషినే. నాకూ వ్యక్తిత్వం వుంది నాకూ కొన్ని ఆశలూ, ఆశయాలూ వున్నాయి. నాకు నచ్చనివ్యక్తితో నా జీవితాన్ని ముడి పెట్టుకొని, శాశ్వతంగా ఆ ముళ్ళ పొదలో మగ్గలేను. ఇంతకంటే నీకింకేమీ చెప్పలేను" గబగబా అనేసి విసురుగా బయటకు దూసుకుపోయింది ఇందిర.

* * *

"లైసెన్సు లేకుండా కారు నడపడం చట్టవిరుద్ధం" అంది ఇందిర నవ్వుతూ, జారిన పమిట సర్దుకోకుండానే

"అందుకే లైసెన్సు యివ్వమని అడుగుతూంట..."

"నువ్వు అడిగితే ఏం లాభం? మీ నాన్నగారి నడుగు"

కొద్దిసేపు మౌనంగా వుండిపోయాడు భాస్కరం

"ఇందూ"

"ఊ."

"మా నాన్నగారు ఒప్పుకోరు"

"ఏం ?"

"మా మామయ్య కూతురుంది. చిన్నప్పట్నించీ దాన్ని నాకే చేయాలని అనుకుంటున్నారు"

"ఆ పిల్ల నచ్చలేదని చెప్పు."

"నచ్చలేదని చెబితే, నీ ప్రవర్తన నచ్చలేదు కాబట్టి ఇంట్లోంచి దయచెయ్ మంటారు"

"ఆస్తిలో నీ వాటా పంచి యివ్వెయ్యమను"

"అయ్యబాబోయ్" అన్నాడు భాస్కరం కంగారుగా.

"ఏం ?"

"మా నాన్నగారెవరో తెలుసా ?"

"ఎవరేం ?"

"రిటైర్డ్ మిలటరీ ఆఫీసర్..."

"అయితే..."

"ఎంత స్ట్రిక్ట్ డిసిప్లిన్ మెయింటెయిన్ చేసేవారో, అంత పిచ్చి కోపాన్ని కూడా చూపిస్తారు."

"అయితే అడుగలేనంటావ్..."

"నీకోసం ఏమైనా చేయగలను. అడుగగలను కానీ దానికి వారు ఏం సమాధానం ఇస్తారో నీకు చెప్పడానికి లేమండను."

ఇందిర లాన్‌మీద గడ్డిని లాగుతూ ఆలోచిస్తోంది.

"ఇందూ. ఇంట్లోంచి ఏడెనిమిది వేలు తీసుకొచ్చేస్తాను. ఎక్కడికైనా వెళ్ళిపోదాం"

"వెళ్ళి...?"

"దానితో ఏదైనా బిజినెస్ చేస్తాను. దానిమీద మనిద్దరం బ్రతకలేకపోము."

పకపకా నవ్వింది ఇందిర.

ఆ నవ్వులో హేళన కనిపిస్తున్నా, ఆ నవ్వుతూన్న ఇందిర మొహం చాలా అందంగా కనిపించింది భాస్కరానికి.

నవ్వుతున్నప్పుడు బుగ్గల మీద పడుతున్న అందమైన సొట్టల్ని చూస్తూ తన్మయత్వంలో మునిగిపోయాడు.

"ఏడు వేలతో బిజినెస్. సరే. ఒకవేళ బిజినెస్‌లో లాస్ వస్తే."

"రిక్షా తొక్కయినా నిన్ను పోషించుకుంటాను" ఆవేశంగా అన్నాడు భాస్కరం.

"సారీ భాస్కర్! నాకోసం రిక్షా తొక్కే హీన స్థితికి దిగజారడానికి నీవు సిద్ధపడ్డా, రిక్షావాడి భార్య స్థానంలోకి నేను దిగజారలేను పైగా తండ్రికి భయపడి పారిపోయే పిరికివాడితో కలిసి నేనేం సుఖపడగలను" చేతిలోని గడ్డిపరకల్ని విసిరేస్తూ పైకి లేచింది ఇందిర.

అందమైన ఆమె విగ్రహాన్ని చూస్తూ వుండిపోయాడు భాస్కరం — బరువెక్కిన గుండెలతో. * * *

చూసినవారిని మధురలోకాలకు తీసుకొని పోతున్న అపూర్వశిల్పాలవి. ఆశిల్పాల్లో ఇందిర రూపం ప్రతిఫలిస్తోంది.. తన సౌందర్యంతో రూపులు దిద్దుకొన్న శిల్పాలను వొళ్ళు మరచి చూస్తూండి పోయింది ఇందిర.

"ఇవి కేవలం నేను చెక్కిన చైతన్య రహితమైన బొమ్మలు మాత్రమే...సజీవంగా కదలాడుతున్న నీ అందం ముందు ఇవన్నీ దిగదుడుపే. నీ సజీవ సౌందర్యాన్ని నా కనుల ముందు నిలుపుకుంటే యింతకంటే వెయ్యి రెట్లు చైతన్యవంతమైన సుందర కళా ఖండాలను సృష్టించగలను. కళామతల్లికి క్రొంగ్రొత్త నీరాజనాలర్పించగలను. నాకా అవకాశాన్ని కలుగజేయమని నిన్ను కోరుకొంటున్నాను... ఇందూ! శిల్పజగత్తులో నీపేరు చిరస్థాయిగా నిలిచిపోయేలా చేస్తాను" ఆవేశంగా అన్నాడు రాజా.

ఇందిర దీక్షగా ప్రకృతి కన్యలోని అందాలు చూస్తోంది.

"నీ అభిప్రాయాన్ని తెలుపు ఇందిరా"


"రాజా..." గంభీరంగా పలికింది ఇందిర కంఠం.

ఆశగా చూశాడు రాజా.

"నీలో అద్భుత కళానైపుణ్యం వుంది... నీవు చాలా గొప్ప శిల్పివి...కానీ..."

ఆత్రంగా చూశాడు రాజా ఇందిర వేపు.

"కళ కోరికలు తీర్చదు..."



ప్రొద్దు తిరుగుడు పువ్వు

ఆశ్చర్యపోయాడు రాజా ... వింతగా చూశాడు.

"నిజం రాజా...! నీ వేలి సుతితో స్వర్గాన్ని సృష్టించగలవు...కానీ... నీ భార్యా పిల్లలతో ఆ స్వర్గంలో నివసించలేవు. కోటీశ్వరుల్ని - మహారాజుల్ని తన కలంతో సృష్టించగలడు రచయిత. కానీ, తాను కోటీశ్వరుడు కాలేడు. ఇంపాలా కారులో ప్రయాణాన్ని రసవత్తరంగా వర్ణించగలడు కానీ, ఆకలితో అలమటించే తన పిల్లవాడికి పావురీటరు పాలను కొనే తహతు కూడా లేకపోవచ్చు ఆ రచయితకు. నీ కళా కౌశలంతో అనేకం సృష్టించగలవు కానీ, అవన్నీ ప్రాణంలేని బొమ్మలు!"

ఆశ్చర్యంగా వింటున్నాడు రాజా, ఇందిర మాటలను.

"అద్భుత కళాఖండాల్ని వేలూ, లక్షలూ పోసి కొనే మహారాజులూ, కళాభిమానులూ, రసహృదయులూ లేరు ఇవాళ. అర్థరూపాయి పెడితే అందమైన మట్టి బొమ్మలు దొరుకుతున్న రోజులివి. ప్రకృతిని యథాతథంగా ముద్రించి పేవ్‌మెంట్సుపై అమ్ముకుంటున్న కాలం ఇది.

నీవు సృష్టిస్తున్న అద్భుత శిల్పాలను చూసి ఆనందిస్తారేతప్ప, వాటికి అంతులేని విలువకట్టి కొనేవారు లేరు. నీ ఉలినుండి వెలువడే అందమైన శిల్పాలను చూసి నేను ఆనందించగలను గానీ, అనుభవించలేను. సుఖించలేను. నీవు ఎన్ని అపూర్వశిల్పాలను సృష్టించినా, తెల్లవారగానే తిండికి తడుములాడుకునే జీవితాన్ని నేను కోరుకోను ... అయాం సో సారీ...రాజా..."

రాజా కన్నుల్లో నీళ్ళు సుళ్ళు తిరిగాయి.


అవి కన్నీళ్ళో, లేక గుండెలు బద్దలై బయటకు చిమ్మిన రక్తమో రాజుకొక్కడికే తెలుసు

* * *

"టుమారో ఈజ్ మై బర్త్‌డే" అంది ఇందిర నవ్వుతూ.

"పోయిన నెలేగా బర్త్‌డే పార్టీ చేశావ్" అన్నాడు కృష్ణమూర్తి ఇందిర కళ్ళవంక చూస్తూ.

"అది నా స్కూలు రికార్డ్సు ప్రకారం



ఉషా ఇప్పుడు మరో గొప్ప ప్రత్యేకతకు నాంది పలుకుతోంది. అనేక రకాల డీలక్స్ బహుళప్రయోజనకారి కవ్వ్రపనులు.
కుట్టు మిషన్‌ల తయారీలో భారత దేశంలో అగ్రగామి అయిన ఉషా, ఇప్పటికే అపూర్వమైనవిగా నిలిచిన అనేక రకాల ప్రత్యేకతలను మొదటిసారిగా ప్రవేశ పెట్టింది. ఇప్పుడు, మీకు అతి సుందరమైన అనేక రకాల డీలక్స్ బహు-ఉపయోగకారి కవ్వ్రపనులను సమర్పిస్తోంది:
● అతి ఖచ్చితంగా సరిపడే బేస్, కవరు ఆకర్షణీయమైన ప్యాక్‌లో ఉంటాయి.
● జాగా కలిసొచ్చే విధంగా రూపకల్పన జరిగిన అనేక రకాల బహు-ఉపయోగకారి ఫోల్డింగ్ టేబుల్, కేబినెట్ లు.
స్ట్రీమ్‌లైన్‌తో సహా
అన్ని ఉషా కుట్టు మిషన్‌లతోబాటు
దొరుకుతాయి.
● బ్రిటన్, జర్మని, అమెరికా, ఇంకా ఇతర దేశాలకు ఎగుమతి అవుతున్నాయి. ● స్టిచింగ్ జాగాలో వెలుతురుకుగాను లోపలే నిర్మాణమైన లైటు ● ఎంబ్రాయిడరీ, మామూలు కుట్టు పనులకు తక్షణం మార్పు చేసుకోవచ్చును ● బాబిన్‌ని సులువుగా మార్చుకొనడానికిగాను హింజ్-టైప్ స్లైడ్ ప్లేట్ ● 5 ఏండ్ల గ్యారంటీ.
ఉషా
అద్భుతమైన నాణ్యతకు ప్రతీక
ఇప్పుడే కొనండి.
గెలుచుకునేందుకు
లక్షలపైగా
బహుమతులు.
ULKA JEW-1332 TEL

పొద్దు తిరుగుడు పువ్వు

కానీ నా అసలు పుట్టినరోజు రేపే" అంది కిలకిలా నవ్వుతూ.

విరజాజులు విరగబూచినంత అందంగా వుందా నవ్వు.

తన్మయత్వంతో చూస్తూ వుండిపోయాడు కృష్ణమూర్తి.

"రేపు నా పుట్టినరోజు కానుకగా ఏమిస్తావ్?"

కృష్ణమూర్తి నుదుటి మీద అల్లరి చేస్తున్న ఉంగరాల జుత్తును సున్నితంగా లాగుతూ అంది ఇందిర.

"నా హృదయం"

"అదెప్పుడో ఇచ్చేశావుగా నాకు"

"మరి మొన్ననేగా డైమండ్ నెక్లెస్ ఇచ్చాను"

"అది సరే"

"ఇందూ"

ఏమిటన్నట్లు చూసింది ఇందిర, విశాలమైన కాటుక కళ్లను ఇంకా విశాలం చేస్తూ!

ఆ కళ్లలోని అయస్కాంతం వంటి ఆకర్షణకు ముగ్ధుడైపోయాడు కృష్ణమూర్తి. చెప్పాలనుకున్నది చెప్పలేకపోయాడు. ఇందిర కళ్లలోకి మైమరచి చూస్తూ వుండిపోయాడు.

"ఏమిటో చెప్పు మూర్తీ"

"పొద్దుట మా నాన్నగారితో పోట్లాడా"

"ఏం?"

"నీ కోసమే..."

"అంటే..."

"నాకు లక్షరూపాయల కట్నంతో పిల్లనిస్తామని వచ్చారట. ఆ అమ్మాయిని చూసి రమ్మన్నారు నాన్నగారు"

"మరేమన్నావ్...?"

"మన విషయం చెప్పాను. నిన్ను తప్ప ఇంకెవరినీ చేసుకోనన్నాను."

"వారేమన్నారు?"

"కోపంతో మండిపడి పెద్ద పెద్ద కేకలేశారు. కొట్టేంత పని చేశారు. ఇదంతా నా స్వార్జితం. దీనిలో నీకు చిల్లిగవ్వకూడా దక్కదు. ఈ పది లక్షల ఆస్తినీ అనాథపిల్లలకూ, దాన ధర్మాలకు రాసేస్తాను. ఈ ఇంట్లో నీకు స్థానం వుండదు అన్నారు."

తలవంచుకొని మౌనంగా వుండిపోయింది ఇందిర.

"ఆ ఇంట్లో నాకు స్థానం లేకపోయినా నీ హృదయంలో స్థానం వుంటే చాలు ఇందూ! నాకా ఆస్తి అక్కర్లేదు. అంతస్తూ అక్కర్లేదు నువ్వుంటే చాలు. నీ కోసం నేటి నైనా వదిలేసాను. నీవు లేకుండా వుండ లేను" వుద్వేగంగా అన్నాడు కృష్ణమూర్తి.

"మరి యిప్పుడెలా..."

"మనం ఎక్కడికైనా వెళ్ళిపోదాం. పవిత్ర ప్రేమ విలువ తెలియని యీ మనుష్యుల నుంచి, జాలిలేని ఈ కిరాతకుల నుంచి - డబ్బుకోసం ఘోరాలు చేసే ఈ నీచుల మధ్య నుంచీ దూరంగా. వీరి నీడ కూడా పడని సుదూర తీరాలకు వెళ్ళిపోదాం. ప్రేమ మయమైన ఓ నవలోకాన్ని సృష్టిద్దాం" ఆవేశంగా అన్నాడు.

ఆ వేశం చూసిన ఇందిరకు నవ్వొచ్చింది.

"వెళ్ళి ఏంచేద్దాం ?" నవ్వుతూ అంది.

దీనికి సమాధానం దొరకలేదు కృష్ణమూర్తికి-

"ఎలా బ్రతుకుతాం ? ..." తిరిగి అంది ఇందిర.

"ప్రపంచంలో ఎన్నో కోట్లమంది బ్రతుకుతున్నారు. మనిద్దరం బ్రతకలేక పోతామా ?"

"నిజమే. కాని వాస్తవమంటే కలలుకాదు: జీవితమంటే కవిత్వమూ కాదు. ప్రపంచంలో ఇన్నికోట్లమంది బతుకుతున్నారు నిజమే. కాని బతకలేక చావలేక రోజూ కొన్ని లక్షలమంది పస్తులుండి బ్రతుకుతున్నారు, ఇదే ప్రపంచంలో కుగర్భ శ్రీమంతుడివి. నీకివన్నీ తెలియకపోవచ్చు !"

"నిన్ను పస్తు పడుకోబెడతాననే భయం నీ కక్కర్లేదు. నాలో ఆఖరి రక్తపుబొట్టు నేలకారేవరకూ కూలిపని చేసైనా నిన్ను పోషించగలను."

"నాకోసం నీ వంతటి త్యాగం చేయ గలవు. నాకు తెలుసు. కానీ నీ కోసం కూలి వాడి భార్యగా బ్రతకలేను. నా జీవితాన్ని త్యాగం చెయ్యలేను."

చురకత్తితో పొడిచినట్లయింది కృష్ణమూర్తి గుండెల్లో. నిశ్చేష్టుడై పోయాడు

"ఇందూ" అన్నాడు బాధగా.

"సారీ - గుడ్‌బై"

* *

ఎన్ని అద్భుతాలు జరిగినా, యింకెన్ని ఘోరాలు జరుగుతున్నా, ఎందరు నవ్వుతున్నా యింకెందరు ఏడుస్తున్నా నిర్విప్తంగా నిర్విరామంగా కాలచక్రం తిరిగిపోతూనేవుంది.

ఎన్నో వసంతాలు వస్తున్నాయి. పోతున్నాయి.

ఎన్నో చెట్లు ఆకులు రాలుస్తున్నాయి. తిరిగి కొత్త చిగుళ్ళు తొడుగుకుంటున్నాయి.

మొగ్గలు పువ్వులుగా, పువ్వుల పిందెలుగా, పిందెలు కాయలుగా, కాయలు చెట్లుగా మారుతూనే వున్నాయి.

చస్తున్నారు, పుడుతున్నారు పుట్టినవారు వికసిస్తున్నారు. వికసిస్తూ - యౌవనంలో వుంటూ - చివరికి ముదుసలులై కాలగర్భంలో కలిసిపోతున్నారు.

ఇప్పుడు -

రామారావు ఐ. ఏ. యస్ ఆఫీసరు. రెండువేల రూపాయల జీతంతో, అందమైన భార్యతో - కారుతో, ముద్దులొలికే ముగ్గురు పిల్లలతో ముచ్చటగా కాలం గడుపుతున్నాడు.

మరదలిని పెళ్ళి చేసుకున్న భాస్కరం, చక్కెర ఫ్యాక్టరీ మేనేజింగ్ పార్ట్‌నర్‌గా ఎయిర్‌కండిషన్డ్ గదిలో యిందలోకాన్ని చూస్తున్నాడు.

ఇందిర, రాజాలో గుర్తించలేని విలువను "లండన్ ఆర్ట్ గ్యాలరీ" వారు గుర్తించారు. అతని "స్వర్ణలత" శిల్పానికి ఫస్ట్ ప్రైజ్ వచ్చింది. రెండువేల డాలర్ల పారితోషికంతో పాటు ఆదేశాన్ని సందర్శించవలసిందని ఆహ్వానాన్ని కూడా పంపారు.

లక్షరూపాయిల కట్నం తీసుకొని పెళ్ళి చేసుకున్న కృష్ణమూర్తి - యిపుడో పెద్ద బిజినెస్ మాగ్నెట్‌గా లక్షలు గడిస్తున్నాడు. ఆనందంగా కారుల్లో తిరుగుతున్నాడు.

కూతురు జీవితంలో వసంతాన్ని చూడక ముందే కళ్ళు మూసింది సుందరమ్మ. కానీ... ఇందిర జీవితం మారలేదు ఇందిర కోరుకున్న వసంతుడు ఇందిర జీవితంలోకి అడుగు పెట్టలేదు.

ఒంటరి జీవితంలోని బరువును మోస్తూ, మనశ్శాంతికి ఎలిమెంటరీ స్కూల్లో టీచరుగా చేరింది.

ఇందిర ఒక ప్రొద్దుతిరుగుడు పువ్వు!

ప్రొద్దు తిరుగుడు పువ్వు చాలా అందంగా, ఆకర్షణీయంగా వుంటుంది. చూసేవారి కళ్ళను ఆకట్టుకొనే అందం, ఆకర్షణ దానికి వున్నా, సహజంగా పుష్పానికి వుండాల్సిన సౌరభం దానిలో లేదు. అది వాసన లేని పువ్వు. ఎందుకూ పనికిరాదు. పూజకు గానీ, అలంకరణకు గానీ అది ఉపయోగపడదు. ఎంతసేపూ సూర్యుడు ఎటువుంటే, అటు తిరుగుతుంటుంది. అది దాని లక్షణం.

దానిలాగే ఇందిర కూడా అందమైనది. కానీ ఇందిరలో హృదయంలేదు. అది సూర్యుని వేపు ఎలా తిరుగుతుంటుందో అలానే ఇందిర మనసుకూడా డబ్బూ, జల్సాలవైపూ తిరుగుతూ నేవుంటుంది.



వారఫలం

18 6-1982 శుక్రవారం మొదలు 24-6-1982 గురువారం వరకు

★ మేషం : వారమంతా, అందంగా, ఆనందంగా, హాయిగా గడుపనున్నారు. ధనాదాయానికి ఏలాటిలోపం లేదు. వ్యాపార మూలకంగా రావలసిన అప్పులుంటే వసూలు కానున్నవి. ప్రయత్నించి చూడాలి. స్త్రీలకు : విద్యాభివృద్ధికి, కుటుంబానందానికి లోపంలేదు.

★ వృషభం : ఆదాయానికిగాని, అధికారాభివృద్ధికిగాని, అధికారులవలన జరుగవలసిన పనులకుగాని, వ్యాపారాభివృద్ధికిగాని మీకు ఎలాంటిలోపంలేదు. విందు వినోదాలకు, చిన్న చిన్న ప్రయాణాల, కొందర విషయంలో చెప్పదగిన ముఖ్యాంశాలు. స్త్రీలకు : విలాస వస్తు సేకరణకు, స్వల్పాదాయానికి లోపం లేదు.

★ మిథునం : శుభ కార్యనిర్వాహణకు, కొందరకు అవకాశంగలవారం. గత కొన్ని వారాల కన్నా అన్ని రంగాలలో ప్రవేశంగలవారికి మేలు వృది, ముఖ్యంగా రాజకీయ రంగానుభవంగల వారికి ప్రగతికి అనుకూలత చేకూరుతుంది. స్త్రీలకు : చాలమందికి ఆదాయాభివృద్ధి, ఉద్యోగ వృత్తులందు ప్రగతి చెప్పదగిన అంశాలు.

★ కర్కాటకం : కళా సాహిత్య రంగాలలో, అనుబవం గడించిన వారికి మేలు చేకూరే మార్గం, ఆదాయం, పదిమంది మన్నన ఇత్యాది మంచి ఫలితములుండగలవు. బంధువులతో గోష్ఠి, మిత్రులను కలిసి కొనుటకు అవకాశముంటుంది. స్త్రీలకు : ప్రయాణానుకూలత, సభా గౌరవం కొందర విషయంలో చెప్పదగిన అంశాలు.

★ సింహం: ఈ రాశి జాతకులు, ఈ వారాంతంలో, వూహించని సత్ఫలములను పొందగలుగుదురు. ధనాదాయం ముఖ్యాంశం. కొందరకు పేరు ప్రతిష్ఠలు లతిశయించగలవు. స్త్రీలకు : నూతన వస్తు సేకరణకు అవకాశం, నూతన విషయాలు తెలిసికొనే అవకాశంగల వారం.

★ కన్య : చాలమందికి ఉద్యోగ వృత్తులందు ప్రగతి సాధనకు, నూతన వస్తు సేకరణకు, నూతనాంశాలు గ్రహించుటకు అవకాశంగల వారం. పెద్దల ఆదరణ, అధికారులవలన జరుగవలసిన పనులు సుకరంగా నెరవేరనున్నవి. స్త్రీలకు : ధనలబ్ధి, క్రీడావనిలో అవకాశాలు కొందరకు చెప్పదగిన అంశాలు, గ్రహించాలి.

★ తుల : అధికంగా వ్యయం చేయువలసి రావటం, అనుకోకుండా ప్రయాణాలు చేయవలసి రావటం, క్రయ విక్రయాలలో ఇబ్బంది పడటం, నూతన విషయాలు ఇబ్బందికరం కావటం, గమనింపనున్నారు. స్త్రీలకు : కుటుంబంలో చికాకులు, అధికంగా డబ్బు ఖర్చు చేయవలసి రావటం గమనింపగలరు.

★ వృశ్చికం : చాల నిబ్బరంగా, కొందరు, వ్యాపారం సాగింపగలవారం. చేతికందవలసిన ధనం సమయానికి అందగలదు. శుభ మూలకంగా వ్యయం కూడా కొంచెమో, కొద్దిగనో చెప్పదగినవారం, స్త్రీలకు : ధనం సమయానికి అందటం, ప్రణాళికానుసారం, కొన్ని పనులు నెరవేర్చికోవటం జరుగుతుంది.

★ ధనుస్సు : అనుకోకుండా బంధువులు ఇంటికి రానున్నారు. మిత్రులతో ఇష్టగోష్ఠి సలుపనున్నారు. నూతనాంశాలు గ్రహింపనున్నారు. కొందరకు నూతన వస్తుసేకరణకు అవకాశం గలదని గ్రహించాలి. స్త్రీలకు: సభా గౌరవం, పత్రికా గౌరవం, శుభ కార్యాలలో పాల్గొను అవకాశం గలవారు.

★ మకరం : మీ వలన సహాయం పొందిన వారు, ఈ వారం మీకు సంభవించిన ఇబ్బంది తొలగించే ప్రయత్నం చేయనున్నారు. వ్యాపారం యథా ప్రకారం జరుగుటకు ఏమాత్రంలోపం రాదు. కొందరకు క్రీడావనిలో, కొందరకు సాహిత్య రంగంలో అవకాశాలు ఉంటాయి. స్త్రీలకు : రచనా విధానంలో సదవకాశాలు, ఆదాయంలో వృద్ధి చెప్పదగిన అంశాలు.

★ కుంభం : భూమి కొనుగోలు చేయాలనే ప్రయత్నిస్తారు. ఆదాయానికి లోపం లేదు. అయినవారి సంబంధం కొరకు కొందరు ప్రయత్నిస్తారు. అధికారులవలన జరుగవలసిన పనులు నిర్విఘ్నంగా నెరవేరుతాయి. స్త్రీలకు : నగలు సేకరించుకోవటానికి, వస్త్రాలు కొనుగోలు చేయటానికి అవకాశం ఉంటుంది.

★ మీనం : ధనాదాయంలో లోటురాదు. అప్పులు కూడా వసూలు కాగలవు. నూతన ప్రయత్నాలు ఫలవంతం కాగలవు. బంధువులో, మిత్రులో ఇంటికి రాగలరు. స్త్రీలకు : ఉద్యోగంలో సదవకాశాలు, కొందరకు 'ప్రమోషన్' లభించే అవకాశం కూడా చెప్పదగిన అంశాలు.

-విద్వాన్ కోట సత్యరంగయ్యశాస్త్రి*


మీకు మీరుగా గమనించండి!
ఇతర డిటర్జెంట్ ఉతికే
బిళ్ళ లకన్నా బరువు రెండు
రెట్లు ఎక్కువ. ధర కేవలం కొద్ది
పైసలు ఎక్కువ!
300
రూ. 3.20
టోటల్
నీలి డిటర్జెంట్ ఉతికే బార్
Total
BLUE DETERGENT BAR
Total
మొదటి "నిజమైన"
డిటర్జెంట్ బార్!
టోటల్ - ఉతికే బార్ రీతిలో ఉన్నది
మరియు అధికమైన శుభ్రపరిచే నీలి
డిటర్జెంట్ శక్తి ఉన్నది
మరి ఇంకేమి? పొదుపుగ
ఉతికేందుకుగాను ఇది ఐదు చేతికనువైన
భాగాలు కలిగివుంది.
కేవలం కొద్దిపైసల హెచ్చుకే
రెండు రెట్లు బరువు!
ఒక నిర్దిష్టమయిన డిటర్జెంట్ కేక్ 125 గ్రాముల బరువు
కలదానికి మీరు ఎంత ఖర్చు పెడుతున్నారు?
250 గ్రాముల "టోటల్" ధర కేవలం రూ. 2.67
300 గ్రాములకి రూ. 3.20) అదీను మామూలు డిటర్జెంట్ కేక్‌లకన్న
రెండు రెట్లు బరువు ఎక్కువ. కేవలం కొద్ది పైసల హెచ్చుకే!
ఉతుకుటకు
చేతికనువుగా
ఐదు భాగాలు.
ఆంధ్రప్రదేశ్, బీహార్ మరియు తమిళనాడులలో దొరుకును.
కర్ణాటక సోప్స్ అండ్ డిటర్జెంట్స్ లిమిటెడ్, బెంగుళూరు వారి ఒక నాణ్యమయిన ఉత్పాదన.
మార్కెట్ చేయువారు: మైసూరు సేల్స్ ఇంటర్నేషనల్ లిమిటెడ్, బెంగుళూరు
MCA-TDB-51-Tel

సినిమా



'చలాకీ చెల్లెమ్మ'లో మురళీమోహన్, గీత



'మొండి ఘటం'లో చిరంజీవి, రాధిక

బాపు రమణల కృష్ణావతారం

"తొలిసారిగా మా చిత్రానికి ఇంద్రగంటి శ్రీకాంతశర్మ పాటను రాశారు. ఈయన గేయ రచయితగా ఆకాశవాణి శ్రోతలకు చిరపరిచితుడే. 'అమరా రామం' అనే ఈయన గేయ రూపకానికి జాతీయస్థాయిలో బహుమతి లభించింది. 'కొండపల్లి బొమ్మలు" అనే ఒక డాక్యుమెంటరీకి ఈయన లోగడ పాటలు రాశారు," అన్నారు రచయిత ముళ్ళపూడి వెంకటరమణ. ఈయన బాపు దర్శకత్వంలో నిర్మించే చిత్రకల్పనవారి "కృష్ణావతారం" చిత్రానికి మే 10వ తొలిపాట–సి. నారాయణరెడ్డి రచించినది, మహదేవన్ స్వరకల్పనలో ధ్వని ముద్రితమైంది. కృష్ణ, శ్రీదేవి, విజయశాంతి, విజయలలిత, పి. ఆర్. వరలక్ష్మి, కొత్త నటి విజయసుమిత్ర, శ్రీధర్ ముఖ్యపాత్రధారులు. బాబా ఆజ్మీ ఛాయ, భాస్కరరాజు శిల్పం, అనిల్ దత్తాత్రేయ కూర్పు తెర వెనుక హంగులు. "జూన్ 19 నుంచి జులై 10, జులై 21నుంచి 31వరకు జరిగే రెండు షెడ్యూల్స్‌తో షూటింగ్ పూర్తవుతుంది," అన్నారు నిర్మాణ నేతృత్వం వహించే జయకృష్ణ.

విశేషాలు

-జి. వి. జి.

దేవుని రూపాలులో పేదల కడగండ్లు

బూబి (గిరిజ) తన కూతురితో గంగాధరం (సత్యనారాయణ) వద్దకు వచ్చి, "సలాం, బాబు గారూ ! ఇది నా బేటీ నజీం. మాకు ఉన్నంతలోనే ముద్దుగా పెంచుకున్నాం. గరీబోళ్ళం బాబుగారూ ! మా నజీం కళ్ళు పువ్వులు. నజీంకి అయిదో ఏట కుడి కన్ను వాచింది. దవాఖానాలో సూపించినాం. డాకటేర్లు కేన్సరని చెప్పినారు. ఆపరేషన్ సేయక పోతే పేనాలకే మోసం అన్నారు. ఆపరేషను పైసలకని ఉన్న భూమి అమ్మి, పైసలు డాక్టర్ల సేతుల పోసినాం. కుడి కంటికి సేసే ఆపరేసను ఎడమ కంటికి సేసినారు. నా బిడ్డ సూపులో నిప్పులు పోసినారు. నా కళ్ళు పీకి నా బిడ్డకు సూపు ఇవ్వమని మొత్తుకున్నాను. ఈ గరీబోళ్ళ ఏడుపు అల్లాకే యినిపించదు. యిక మనిషికేడ యినిపిస్తది? తప్పు చేసిన డాక్టర్లు నా నోరు నొక్కారు. నా బిడ్డకు సూపొత్తుందని సెప్పి మళ్ళీ ఆపరేషన్ సేశారు. నా బిడ్డ కళ్ళు తెరిచి సూసినాది. నా బిడ్డకు నేను కనిపించలేదు. అంతా సీకటిగా వుందని యేడ్చినాది. బాబా యేడీ, భయ్యా యేడీ అని అడుగుతూంటే — అంతకంటే సిచ్చ కన్నతల్లికి యేముంటుంది, బాబుగారూ ? అందుకే ఆ బాధ భరించలేక జీవితమంతా గుడ్డిదైపోయిన నా బిడ్డను ప్రతి క్షణం నా కళ్ళముందు సూడలేక మీకాడ సేర్పిద్దామని వచ్చాను. ఇకనుంచి నా బేటీకి మీరే దిక్కు," అంటూ బావురుమంది.

గంగాధరం హృదయం ద్రవించిపోయింది. "బాధపడకమ్మా ! భగవంతుడు కరుణామయుడు. పాపకు ఏ లోటూ రాకుండా చూసే బాధ్యత మాది."

"బాబుగారూ ! నేను అప్పుడప్పుడు వచ్చి మా బేటీని చూసుకోవచ్చా ?"

"కడుపు తీపి అంటే ఏమిటో నాకు తెలుసమ్మా. పాపను చూసుకోడానికి నువ్వెప్పుడైనా రావచ్చు."


తన కూతుర్ని అక్కడ వదలి భారంగా అంగలు వేస్తూ వెళ్ళిపోయింది బూబి.

మురళీమోహన్, లక్ష్మి, శరత్‌బాబు, కవిత, రమణమూర్తి, సాక్షి రంగారావు, సి. హెచ్. కృష్ణమూర్తి, కాశీనాథ్ తాతా, గరగ, పుష్పాంజలి నటించిన భానోదయా ఫిలిమ్స్ "దేవుని రూపాలు" చిత్రానికి యడవల్లి మాటలు, ఆత్రేయ, సి. నారాయణ రెడ్డి పాటలు, సత్యం సంగీతం, విన్సెంట్ ఛాయ, అనంతరావు శిల్పం, బాబు కూర్పు, విజయకుమార్ ప్రొడక్షన్ నిర్వహిస్తున్నారు. జి. రాంమోహనరావు దర్శకుడు. వె. మాధవయ్య కథకుడు, నిర్మాత.



'ఏకలవ్య'లో కృష్ణ, సుధాకర్, గుమ్మడి

'పగబట్టిన సింహం'లో జయప్రద



సినిమా

యువ చిత్రవారి 3వ చిత్రంలో జయసుధ

"కృష్ణంరాజుతోపాటు నాయికలైన శ్రీదేవి, రాధికలమీద మూడు పాటలను తొలి షెడ్యూల్‌లో పిక్చరైజ్ చేశాం. ఒక ప్రత్యేక పాత్రలో జయసుధ కనిపిస్తుంది," అన్నారు నిర్మాత కె. మురారి. కె. రాఘవేంద్రరావు దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రానికి సి. ఆనందారామం నవల 'జాగృతి' ఆధారం. సత్యానంద్, మహదేవన్, కె.ఎస్. ప్రకాష్, తోట, జి. జి. కృష్ణారావు, తార, వర్మ, హరి, ఎం. రామారావు, డి. యోగానంద్ తెరవెనుక కృషి చేస్తున్నారు. "రెండవ షెడ్యూల్ జూన్ 15 నుంచి జూలై 10 వరకు జరుగుతుంది," అన్నారు ఈ చిత్రాన్ని సమర్పించే కె. నరసింహంనాయుడు.

కట్టా దర్శకత్వంలో ప్రసూనా ఆర్ట్ పిక్చర్స్ చిత్రం

"కృష్ణ, జయప్రద హీరో హీరోయిన్లు," అన్నారు కట్టా సుబ్బారావు. ఈయన దర్శకత్వంలో నిర్మాత ఎం. వి. కృష్ణారావు మే నెలలో పాటల రికార్డింగ్, జూన్‌లో షూటింగ్ ప్రారంభించే ప్రసూనా ఆర్ట్ పిక్చర్స్ చిత్రానికి డి. వి. నరసరాజు రచయిత. చక్రవర్తి సంగీత దర్శకుడు.



"అఖిలాంధ్ర ప్రేక్షకులు నా చిత్రాన్ని గొప్ప 'చెత్త'గా గుర్తించారు! కనుక, దానికి వినోదపన్ను మినహాయించవలసిందిగా ప్రార్థిస్తున్నాను!"

శ్రీ సారథీ స్టూడియోస్ కొత్త చిత్రం

"మా కొత్త చిత్రానికి కూడా భాగ్యరాజా కథకుడు," అన్నారు పి. శశిభూషణ్. 'తురల్ నిన్ను పోచ్' అనే తమిళ హిట్ చిత్రం ఆధారంగా తయారయ్యే శ్రీ సారథీ స్టూడియోస్ చిత్రం హైదరాబాద్‌లో జూలై 10న మొదలవుతుంది. ఈ స్టూడియో ఆవరణలో దాదాపు కోటిరూపాయల వ్యయంతో జెమినీ కలర్ లేబరేటరీ సెప్టెంబర్‌లో ప్రింట్లు తీయడం ప్రారంభిస్తుంది. ప్రతి ప్రింట్‌కూ అయిదువేల రూపాయలు ఆదా కాగల 'సేవాస్కోప్' కూడా ఈ లేబరేటరీలో నెలకొల్పబడుతుంది. "జెమినీ లాబ్‌లో తొలిసారిగా ప్రింట్లు మా కొత్త చిత్రానికే తీయబడతాయి. అంచేత, మా చిత్రాన్ని సెప్టెంబర్‌లో విడుదల చేస్తాం," అని నిర్మాత ప్రసాదరావు తెలియజేశారు.

కె. ఎస్. ఆర్. దాస్ దర్శకత్వంలో పి. ఎన్. ఆర్. పిక్చర్స్ చిత్రం

"చిరంజీవి, మోహన్‌బాబు హీరోలు," అన్నారు పింజల నాగేశ్వరరావు. ఈయన నిర్మించే చిత్రానికి సత్యం సంగీత దర్శకుడు. "జూన్ మొదటి వారంలో పాటలు రికార్డవుతాయి. జూన్ రెండవ వారంలో షూటింగ్ మొదలై, ఆగస్టుకు పూర్తవుతుంది. సెప్టెంబర్ విడుదల," అన్నారు డైరెక్టర్ కె. ఎస్. ఆర్. దాస్.

"పెళ్ళీడు పిల్లలు"లో విజయశాంతి, సురేష్




జి. ఆర్. ఎస్* కలిగిన
క్రొత్త ప్రెస్టీజ్ ఒక్కటే అత్యంత భద్రమైన ప్రెషర్ కుక్కర్

క్రొత్త

ప్రెస్టీజ్




100% భద్రత



జి ఆర్ ఎస్ అంటే ఏమిటి?

గేస్కెట్ రిలీజ్ సిస్టమ్ ఒక విశిష్టమైన నమూనాలో రూపొందించబడింది నీరు మరగబెట్టడం ఎంతో నిరపాయకరమో, ఈ సాధనంతో కూడిన ప్రెషర్ కుక్కర్‌తో వంటచేయడం కూడా అంత నిరపాయకరం ప్రెషర్ కుక్కర్ మూతలో ప్రత్యేకంగా అమర్చబడిన రంధ్రంద్వారా, గేస్కెట్ అపాయకరమైన స్థితిని చేరిన ఆవిరి ఒత్తడిని అత్యంత భద్రంగా వదలివేస్తుంది జి ఆర్ ఎస్ అమర్చడంవల్ల 'క్రొత్త ప్రెస్టీజ్' పూర్తి భద్రతగల ఏకైక ప్రెషర్ కుక్కర్‌గా తీర్చి దిద్దబడింది



అది ఎలా పనిచేస్తుంది?


వంట త్వరగా పూర్తవడానికి ప్రెషర్ కుక్కర్లన్నీ ఆవిరినే ఉపయోగించుకుంటాయి కొన్ని సమయాలలో కుక్కర్ లోపల ఆవిరి ఒత్తడి అవసరానికి మించి ఉంటుంది సాధారణ పరిస్థితులలో ఈ ఆవిరి ఒత్తడి కుక్కర్ మీది వెయిట్‌వాల్వ్ రంధ్రం ద్వారా బయటకు పోతుంది అయితే, ఆహార పదార్థాలచే ఈ రంధ్రం కప్పివేయబడినప్పుడు కుక్కర్ ప్రేలిపోయే ప్రమాదం ఉంటుంది.

'క్రొత్త ప్రెస్టీజ్'లో ఎప్పుడైనా ఆవిరి ఒత్తడి అధికమైనప్పుడు ప్రెషర్ కుక్కర్ మూతలో అమర్చబడిన జి ఆర్ ఎస్ రబ్బర్ గేస్కెట్‌ను సాగేలా చేసి అధిక ఒత్తడిని అంతర్ముఖంగా, భద్రంగా వదలివేస్తుంది.



జి ఆర్ ఎస్ ఎందుకు అవసరం?

మీరు సేఫ్టీ ప్లగ్‌ను మార్చవలసి వచ్చినప్పుడు మీకు నకిలీది లభించవచ్చు అవి అత్యవసర సమయాలలో సరిగా పనిచేయదు దురదృష్టవశాత్తు, సేఫ్టీ ప్లగ్ నకిలీదో, అసలైనదో మీరు గుర్తించలేరు, ప్రమాదాన్ని ఎందుకు కొనితెచ్చుకోవాలి? **జి ఆర్ ఎస్ ఎన్నడూ విఫలంకాదు**



మామూలుగా వంటచేసే పద్ధతిలో జి ఆర్ ఎస్ జోక్యం ఉండదు.

ఉండనే ఉండదు. అందులో మార్చడానికి ఏమీలేదు. రబ్బర్ గేస్కెట్ ఆవిరిని వదలి పెట్టగానే మీరు చేయవలసిందల్లా శుభ్రంచేసి ఒక స్పూన్ సహాయంతో యథాస్థానానికి త్రోయడం మాత్రమే. తరువాత వెయిట్‌వాల్వ్ రంధ్రాన్ని శుభ్రంచేసి కుక్కర్ వాడండి

చిన్నపిల్లలు సైతం నిర్భయంగా వాడగలిగే భద్రమైన కుక్కర్ — అదే గేస్కెట్ రిలీజ్ సిస్టమ్ కలిగిన "క్రొత్త ప్రెస్టీజ్".

* గేస్కెట్ రిలీజ్ సిస్టమ్

TTK తయారీ.

Prestige



ప్రెస్టీజ్ . . . భారతదేశములో ప్రెషర్ కుక్కర్‌ను ప్రవేశపెట్టినవారు

maa(s) TTP 3 Tel b 82



'గోపాలకృష్ణుడు'లో అక్కినేని నాగేశ్వరరావు, రాధ

సినిమా

గిరి దర్శకత్వంలో రాఖేష్ ఆర్ట్ పిక్చర్స్ "గోడమీద బొమ్మ"

చలన చిత్ర పరిశ్రమతో చాలాకాలంగా సంబంధం, అన్ని శాఖల్లోనూ క్షుణ్ణంగా అనుభవం గడించిన నిర్మాత గిరి స్వయంగా స్క్రీన్‌ప్లే రాసి దర్శకత్వం వహించే రాఖేష్ ఆర్ట్ పిక్చర్స్ ''గోడమీద బొమ్మ'' చిత్రానికి మే 4, 6, 7 తేదీలలో వేటూరి, సి. నారాయణరెడ్డి, గోపి, శారదా అశోకవర్ధన్, సుగమ్‌బాబు రాసిన నాలుగు గీతాలు సత్యం సంగీత దర్శకత్వంలో రికార్డ్ చేయబడ్డాయి. పూర్ణిమ, అన్నపూర్ణ, సూర్యకాంతం, మమత, శకుంతల, కాంతారావు, పి. ఎల్. నారాయణ, మాడా, సారథి, పి. జె. శర్మ ఆదిగా గలవారుంటారు. ''కథానాయకుడెవరో త్వరలో తెలియజేస్తాను. జయమాలిని మా చిత్రంలో ఓ విశిష్టమైన పాత్రను పోషిస్తుంది. జూన్ 25 నుంచి హైద్రాబాద్‌లో షూటింగ్ ఉంటుంది. రెండు షెడ్యూల్‌లో షూటింగ్ పూర్తవుతుంది,'' అని గిరి తెలియజేశారు. సుఖదేవ్ ఛాయ, టి. కృష్ణ కూర్పు, ప్రేమ్‌తేజ్ సహకార దర్శకత్వం, కృష్ణమూర్తి శిల్పం, రాజు నృత్యాలు — సరస్వతీకుమార్ సహదర్శకత్వం నిర్వహిస్తారు. కథ, మాటలు : యామిని.

జనరంజని ఆర్ట్ పిక్చర్స్

''ఆగస్టు 1 నుంచి బాపట్ల, హైదరాబాద్ ప్రాంతంలో షూటింగ్‌ను పూర్తి చేస్తాం'' అన్నారు డైరెక్టర్ జి. కృష్ణమూర్తి. జనరంజని ఆర్ట్ పిక్చర్స్ పతాకంలో కె. భాగ్యలక్ష్మి, టి. రామారావు నిర్మించే తొలి చిత్రం షూటింగ్ మే 10న మొదలైంది. మురళీమోహన్, మాధవి, నూతన్ ప్రసాద్, రాజేశ్వరి, మాడా, రాళ్ళపల్లి, హేమసుందర్ పాల్గొంటున్నారు. మాటలు, పాటలు గోపీ రాశారు. కె. నాగరాజు సహ నిర్మాత. చక్రవర్తి సంగీతం, లక్ష్మణరావు ఛాయ, తాండవకృష్ణ కూర్పు, ఆచంట గోపి నిర్వహణలో వై. ఆర్. కె. మూర్తి సమర్పిస్తున్నారీ చిత్రాన్ని.

కృష్ణ సమర్పించే మరో రాజకీయ సంచలనాత్మక చిత్రం

"అంతం కాదిది ఆరంభం'' అనంతరం హీరో కృష్ణ మరో సంచలనాన్ని సృష్టించబోతున్నారు. స్వార్థంతో కుట్రలు, కుతంత్రాలు, కుంభకోణాలు, సాగించే రాజకీయవేత్తల నిజస్వరూపాన్ని ప్రతిబింబించే 'ఈనాడ్'' (ఈదేశం) మళయాళచిత్రం కేరళలో సూపర్ హిట్‌గా కొత్త రికార్డును సృష్టించబోతోంది. పార్టీ ఫిరాయింపులు, కల్తీసారా చావులు, మార్కుల జాబితా తతంగం, విద్యార్థులలో అనిశ్చిత, అశాంతి రాజకీయ వాతావరణం, స్పిరిట్ కుంభకోణం, ఇలాంటి వివిధ అన్యాయాలను, అక్రమాలను బహిర్గతం చేసే ఈ చిత్రం సెన్సార్ కత్తెరకు అట్టే గురికాకుండా ఎలా బయట పడగలిగిందోనని కొందరికి



'ఇల్లంతా సందడి'లో కె. విజయ

విడ్డూరంగానే ఉంది. మార్క్సిస్టు అనుకూల, కాంగ్రెస్ –ఐ ప్రతికూల ధోరణి ఈ చిత్రంలో కనిపిస్తున్నా – అన్ని రాజకీయ పార్టీల గురించి ప్రస్తావించబడింది. తమాషా ఏమిటంటే – లోగడ సెక్సీ చిత్రాల దర్శకుడుగా వాసికెక్కిన ఐ. వి. శశి ఇలాంటి ఘాటైన విమర్శలు, వ్యంగ్యపూరితమైన వ్యాఖ్యలు, విసుర్లు, విరుపులు గల రియలిస్టిక్ చిత్రాన్ని రూపొందించడం! దామోదరన్ మాస్టార్ అనే సుప్రసిద్ధ మళయాళ రచయిత రాసిన ఈ కథను హీరో కృష్ణ సమర్పణలో జి. హనుమంతరావు పద్మాలయా పిక్చర్స్ పతాకంలో నిర్మిస్తారు. నలుగురు యువకులు, నలుగురు యువతులు, వేలాది ప్రజానీకం పాత్రధారులు. పరుచూరి సంభాషణలు, జె. వి. రాఘవులు సంగీతం, నరసింహారావు కూర్పుతో పర్వతనేని సాంబశివరావు దర్శకుడు.



'టెంగు రంగడు'లో గీత



'శుభలేఖ'లో అల్లు రామలింగయ్య, తులసి, సత్యనారాయణ, సుధాకర్

సినిమా

విజయబాపినీడు నేతృత్వంలో పట్టణం వచ్చిన పతివ్రత

"మొదట్నుంచి చివరిదాకా నవ్వించే చిత్రం మంచి నీతిని కూడా అందిస్తుంది. మే 22 నుంచి జూన్ 13 వరకు ఏలూరు దగ్గరున్న వట్లూరు గ్రామంలో, జూన్ 14 నుంచి 28 వరకు ఇతర లొకేషన్లలో - రెండు షెడ్యూల్స్‌లో షూటింగ్ పూర్తయిపోతుంది," అన్నారు విజయ బాపినీడు. ఈయన నేతృత్వంలో రాధాకృష్ణ నిర్మించే శ్రీనివాసా ప్రొడక్షన్స్ "పట్టణంవచ్చిన పతివ్రత"లో చిరంజీవి, మోహన్‌బాబు, రావు గోపాలరావు, నూతన్‌ప్రసాద్, రాధిక, గీత, రమాప్రభ, మంజుభార్గవి, నిర్మల వగైరా తారాగణం. కాశీవిశ్వనాథ్ స్క్రిప్టు, జంధ్యాల సంభాషణలు, శ్రీరాం ఛాయ, కళాధర్ శిల్పం, కె. సత్యం కూర్పుతో మౌళి ఈ చిత్రం ద్వారా దర్శకుడుగా పరిచయం గావింపబడతారు.

"ప్రేమ గీతాలు"

జూన్‌లో జరిగే రెండవ షెడ్యూల్‌తో వెంకటేశ్వర ఆర్ట్స ప్రొడక్షన్స్ వారి పై చిత్రం షూటింగ్ పూర్తవుతుందని నిర్మాతలు పి. వెంకటేశ్వర్లు, జి. నాగేశ్వరరావు తెలియజేశారు. పి. ఎస్. బోస్ దర్శకత్వం వహించే ఈ చిత్రంలో శరత్‌బాబు, కవిత, సాయిచంద్, సువర్ణ, రమణమూర్తి, అత్తిలి లక్ష్మి, ఝాన్సి నటిస్తున్నారు. మే 5న హైదరాబాదులో షూటింగ్ మొదలైంది. సి. ఆనందారామం కథ, మాటలు రాశారు. సి. నారాయణరెడ్డి గీతాలకు పెండ్యాల స్వరకల్పన చేశారు. ఎస్. రామకృష్ణారావు ఛాయ, శ్రీనివాసరావు శిల్పం నిర్వహిస్తున్నారు.

లక్ష్మి చిత్రంలో శోభన్‌బాబు

"కన్నడంలో మేం నిర్మించిన 'అవళ హెజ్జె' చిత్రం కర్ణాటక రాష్ట్రంలో మూడు కేంద్రాలలో వంద రోజులకు పైగా ఆడింది. ఆ చిత్ర దర్శకుడు భార్గవతోనే ఇప్పుడు తెలుగులో తీస్తున్నాం," అన్నారు నటి లక్ష్మి భర్త మోహన్. ఈ దంపతులు గుణ చిత్ర పతాకంలో నిర్మించే చిత్రం ఏప్రిల్ 17న సెట్స్‌కు వెళ్ళింది. శోభన్‌బాబు, చిరంజీవి, రంగనాథ్, జగ్గయ్య, మాడా, లక్ష్మి ముఖ్య భూమికలు నిర్వహిస్తున్నారు. రామకృష్ణరాజా సంభాషణలు, కె. వి. మహదేవన్ సంగీతం, చిట్టిబాబు ఛాయ, వి. సి. గణేశ్ ప్రొడక్షన్ నిర్వహిస్తున్నారు. "జూలై నెలాఖరుకు షూటింగ్ పూర్తవుతుంది," అన్నారు లక్ష్మి.

విదేశీ చిత్ర విశేషాలు

★ 137 చిత్రాల్లో నటించి, ఏడుసార్లు పెళ్ళిళ్ళు చేసుకుని, రెండుసార్లు ఆస్కార్ అవార్డులు పొంది, 30 సార్లు ఆపరేషన్లు చేయించుకున్న హాలివుడ్ తార ఎలిజబెత్ టేలర్.

★ "జోనఫ్ ఆర్క్"గా అద్వితీయంగా నటించిన స్వీడిష్ తార ఇన్‌గ్రిడ్ బెర్గ్‌మన్ (వయసు 67) చావు బతుకుల్లో కొట్టుమిట్టాడుతోంది. 1974 నుంచి కేన్సర్ పీడితురాలైన ఈమె రెండు వక్షాలనూ 1976లో శస్త్రచికిత్సతో తొలగించారు. ఇప్పుడు మళ్ళీ ఆ వ్యాధి తిరగబెట్టింది. ప్రస్తుతం లండన్‌లోని ఒక క్లినిక్‌లో మృత్యువుతో పోరాడుతూందట.

★ బ్రిటిష్ టి. వి. తయారు చేసే "ది జ్యూయల్ ఇన్ ది క్రౌన్" అనే ఆంగ్ల సీరియల్ నాటకంలో ఐ. ఎస్. జోహర్ ఒక ముస్లిమ్ ప్రధాన మంత్రిగా నటించబోతున్నాడు.


శ్రీనాథ్ మూవీస్ "ప్రతీకారం"

"మానవతా విలువలకు - దుర్మార్గానికి మధ్య జరిగే పోరాటం, చట్టబద్ధమైన ఉద్యోగ ధర్మానికి—మమకార బంధానికి మధ్య రగిలే వివాదం ఈ చిత్రానికి ఆయువుపట్టు," అన్నారు శ్రీనాథ్ మూవీస్ "ప్రతీకారం" చిత్రానికి దర్శకత్వం నెరపిన గుత్తా రామినీడు. శోభన్‌బాబు, శారద, మురళీమోహన్, మోహన్‌బాబు, రావు గోపాలరావు, విజయశాంతి, శ్రీ గంగ, రాళ్ళపల్లి, ఆనందమోహన్, చిట్టిబాబు, ఫణి, జయమాల, పత్తిబాబు, రాజా, కేబరే డాన్సర్లుగా విజయలలిత, పొన్ని నటించారు. మోహన్‌దాస్ సంభాషణలు, లక్ష్మణ్‌గోరే ఛాయ, చక్రవర్తి సంగీతం, అంకిరెడ్డి కూర్పు, దిలీప్‌సింగ్ శిల్పంతో ఈ చిత్రాన్ని నిర్మించిన ప్రముఖ పారిశ్రామికవేత్త ఆలపాటి రంగారావు "రీరికార్డింగ్ పూర్తయింది. జూన్‌లో విడుదల చేస్తున్నాం," అన్నారు. నిర్వహణ : కోగంటి భాస్కరరావు.

నమోదు చేయబడిన చిత్రాల పేర్లు

లక్ష్మి ఎంటర్‌ప్రైసెస్ "మధుర మీనాక్షి", శ్రీ వాణి ఆర్ట్స "మేనరికం", ఇంటర్నేషనల్ ఫిలిమ్స "అవార్డ్", శ్రీ వెంకట్ ఫిలిమ్స "కదిలింది ఆకలి రథం", జీవన్ ఫిలిమ్స "దేవదాసి", ఆదిత్య పిక్చర్స "కార్మిక శక్తి", వినాయక కళామందిర్ "శ్రీదేవి – భూదేవి", దాసాంజనేయ పిక్చర్స "ఈశ్వరుడు, శనీశ్వరుడు", రత్నా కంబైన్స "ప్రణయ కావ్యం", రేణుకా సినీ ఆర్ట్స "చెల్లెమ్మ", విజయ కళామందిర్ "ఇద్దరు పెళ్ళాల ముద్దుల మొగుడు", గీత ఆర్ట్స క్రియేషన్స "మంజీర నాదాలు", ప్రభాకర్ సినీ ఆర్ట్స "శిశుపాల వధ", రాఘవేంద్రా పిక్చర్స "మామా కోడలి అనుబంధం", సునీతా పిక్చర్స "నాగాభరణం".

ప్రపంచంలో మొట్టమొదటి మోసం: ఆఖరి అన్యాయం జరిగింది ఆడదానికే...



హిందీ చిత్ర విచిత్రాలు!

★ నటుడు నసీరుద్దీన్‌షా మార్చి 30న రత్నపఠక్ అనే యువతిని పరిణయమాడాడు. ఇతనికిది ద్వితీయ వివాహం.

★ దర్శక నిర్మాత కమల్ అమ్రోహి ద్వితీయ కళత్రం మీనాకుమారి గతించిన విషయం వాచకులకు విదితమే ప్రథమ కళత్రం ఆలేజెహ్రా (వయసు 57) ఏప్రిల్ 9న మరణించింది. మీనాకుమారి సమాధి పక్కనే ఈమె సమాధి వేయబడింది.

★ "నేను స్టేట్స్ నుంచి బయలుదేరిన విమానంలోనే రాజ్‌కపూర్ కూడా ప్రయాణం చేశారు," అంది పద్మిని. ఆమె కొడుకుని చూసి, "ఇతన్ని నాకు అప్పగించేయండి. హీరోను చేసేస్తాను," అన్నాడట రాజ్‌కపూర్. త్వరలోనే ఆ మాట నిలబెట్టుకోబోతున్నాడట కూడా.

★ గాంధీజీమీద రిచర్డ్ అటెన్‌బరో తీసిన చిత్రం పట్ల అసంతృప్తి వెల్లడించాడట గాంధీజీ మనుమడు అరుణ్‌గాంధీ. "నిరాడంబరంగా జీవించిన మా తాతగారిపై చిత్రం నిర్మించడానికి ఏడు కోట్లు ఖర్చవడం హాస్యాస్పదం," అన్నాడటాయన.

★ వినోద్ దివాన్ నిర్మించే "యాదోంకి కసమ్" చిత్రంలో జీనత్‌అమన్ తొలిసారిగా త్రిపాత్రలు నిర్వహిస్తోంది. హీరోగా మొదట జితేంద్రను వేయాలనుకుంటే, "ఆ మూడు పాత్రల ముందు నా పాత్ర తేలిపోతుంది," అంటూ ఒప్పుకోలేదట. ఇప్పుడు మిధున్‌చక్రవర్తి బుక్ అయ్యాడు.

★ బొంబాయి తారలు ఆగస్టు 15 నుంచి రోజుకు ఒకే షిఫ్టులో పని చేస్తారట. "ఇండస్ట్రీ సర్వనాశనమవడానికి ముందు ఈ ఒప్పందానికి రావడం ముదావహం," అంటూ ఆలిండియా ఫిలిమ్ ప్రొడ్యూసర్స్ కౌన్సిల్ అధ్యక్షుడు శ్రీ రాంబోహ్రా తన హర్షాన్ని వెలిబుచ్చారట.

★ అరుణా ఇరానీ సోదరుడు చిత్ర నిర్మాత అయ్యాడు. ఇతని చిత్రంలో షబ్నాఆజ్మీ నాయిక. ఈమె తమ్ముడు అమర్‌ఆజ్మీ ఛాయాగ్రాహకుడు. మరో సోదరుడు బాబాఆజ్మీ తెలుగు చిత్రాలకు పని చేస్తున్న విషయం అందరికీ తెలిసిందే.

★ "లవ్ స్టోరీ" హీరో కుమార్ గౌరవ్ తొలి ప్రేయసి విజయేత. తర్వాత పూనమ్ ధిల్లాన్. ఇప్పుడు రతి అట.

నివురు గప్పిన నిప్పులో పులి సాక్ష్యం

సినిమా

ఏటి గట్టున చెట్టుకింద కూర్చొని మద్యం సేవిస్తున్న రవి (గిరిబాబు) దగ్గరికి పులిరాజు (నాగేష్) వచ్చి, "బాబూ, ఆ గోపీ చెల్లి గురించి పోలీసులకు ఏమైనా అనుమానం వచ్చిందా ? గోపీ ఆవేళ ఇంటికొడవచ్చి హడావిడి చేశాడు కదా ?" అన్నాడు.

రవి నిర్లక్ష్యంగా నవ్వుతూ, "వాడేం చెయ్యగలడు ? వాడెంత గీపెట్టి అరిచినా — కోట గోడలా మా నాన్నగారున్నారు," అన్నాడు.

"ఆహా ! కరెట్టు ... పైగా పిట్టగోడలా పక్కన నేనూ ఉన్నాను."

"నువ్వా !"

"అవును, బాబూ ! ఆ ఘోరం చూసింది నేను ఒక్కడ్నేగా? బాబూ, ఈ మధ్య సొనా ఇబ్బంది పడిపోతున్నాను. మీ పేరు చెప్పుకుని బ్రతుకుతాను. ఒక లక్షరూపాయలు సర్దండి."

"ఏమిట్రోయ్, బుర్ర ఏమన్నా తిరుగుతోందా? మక్కెలిరగతంతాను జాగ్రత్త ! నీ బ్రోకరు బతుక్కి లక్షా ?"

"హు ! బ్రోకరు బతుక్కి రేటు వేరండి. ఇదీ సాక్ష్యం బతుక్కి. బాబూ ! లక్షలకు లక్షలు తాగుడికీ వాటికీ విసిరేశారు మీ మనిషిని—నా కొక్క లక్ష పడేయండి. ఈ సాక్ష్యం మొత్తం మరచి పోతాను. మీ మీదొట్టు !"

"ఊఁ ... లేకపోతే పోలీసులకు చెప్తానంటావు. అంతేగా ?"

"అయ్యబాబోయ్ ! నాకేం తెలుసు ? నేనెక్కడ చూశాను ? మీరు ఒక్క లక్షరూపాయలు మాత్రం పడేస్తే — దీనికన్నా ఒక్క ముక్క ఎక్కువా — తక్కువా పోలీసేకాదు, గూర్ఖా వచ్చి అడిగినా కూడా చెప్పను."

"ఆహా ! సరేరా. నువ్వు మాత్రం పరాయి వాడివా. అలాగే తీసుకో," అంటూ జేబులోకి చేతిని పోనిచ్చి, రవి లేచి నిలుచున్నాడు.

"అయ్యో — అయ్యో ! నాకు తెలుసు, బాబూ! మీ మనసు బంగారం ... హిహిహి," ఆశగా చేతులు చాపాడు పులి.


రవి జేబులోంచి కత్తిని తీస్తూ, "నన్నే బ్లాక్ మెయిల్ చేయాలని చూస్తావురా, స్కౌండ్రల్ ?" అంటూ వికటాట్టహాసం చేశాడు.

పులి గడగడ వణికిపోతూ, "తెలియకుండా అడిగాను, బాబూ ! నన్ను వదిలేయండి," అనే లోగానే రవి పొడిచి, ఏట్లోకి తోసేసి, అక్కడ్నుంచి పారిపోయాడు.

కె. బాపయ్య దర్శకత్వంలో ఎ. ఎల్. కుమార్ నిర్మించే విశ్వప్రశాంత్ మూవీస్ "నివురు గప్పిన నిప్పు" చిత్రంలో కృష్ణ, శివాజీగణేశన్, జయప్రద, షావుకారు జానకి, సంగీత, ప్రభాకరరెడ్డి, అల్లు రామలింగయ్య, కాంతారావు ముఖ్యభూమికలు నిర్వహించారు.

"పసుపు తాడా ? ఉరి తాడా ?"

"స్త్రీ జీవితంలో అతి ముఖ్యమైన, అతి పవిత్రమైన పసుపుతాడే ఉరితాడుగా మారితే, ఆ వేదనకు అంతేముంటుందనే ప్రాతిపదికమీద అల్లబడిన కథ," అన్నారు శ్రీరంగం శ్రీధర్. ఈయన స్క్రీన్‌ప్లే, దర్శకత్వ బాధ్యతలు వహించే దేశి ఫిలిమ్స్‌వారి పై చిత్రం హైదరాబాద్ పరిసరాలలో తయారైంది. శ్రీధర్, భానుప్రకాష్, చంద్రలేఖ, ప్రియసుధ, శశి, రాధాస్వామి, హనుమంతరావు, భాస్కర్, బి. నారాయణ నటించారు. డి. ప్రభాకర్, ఆర్ వి. ఎస్. రామస్వామి కథ, మాటలు రాశారు, జూన్‌లో విడుదల చేయదలచినట్లు నిర్మాత బి. రాజేశ్వర్ తెలిపారు. ★


ప్రపంచంలో మొట్టమొదటి మోసం: ఆఖరి అన్యాయం జరిగింది ఆడదానికే..
శ్రీ క్రాంతి చిత్ర
ఇది పెళ్ళంటారా!
THE MOST CONTROVERSIAL FILM OF THE YEAR
నిర్మాత క్రాంతికుమార్
దర్శకత్వం: విజయభాస్కర్
సజ్జానంద్
చక్రవర్తి
వెంకట్
THARAKA PRABHU ADS.
S.N.A.P

హిందీ చిత్ర విచిత్రాలు!

★ నటుడు నసీరుద్దీన్‌షా మార్చి 30న రత్నపఠక్ అనే యువతిని పరిణయమాడాడు. ఇతనికిది ద్వితీయ వివాహం.

★ దర్శక నిర్మాత కమల్ అమ్రోహి ద్వితీయ కళత్రం మీనాకుమారి గతించిన విషయం వాచకులకు విదితమే. ప్రథమ కళత్రం ఆలేజెహ్రా (వయసు 57) ఏప్రిల్ 9న మరణించింది. మీనాకుమారి సమాధి పక్కనే ఈమె సమాధి వేయబడింది.

★ "నేను స్టేట్స్ నుంచి బయలుదేరిన విమానంలోనే రాజ్‌కపూర్ కూడా ప్రయాణం చేశారు," అంది పద్మిని. ఆమె కొడుకుని చూసి, "ఇతన్ని నాకు అప్పగించేయండి. హీరోను చేసేస్తాను," అన్నాడట రాజ్‌కపూర్. త్వరలోనే ఆ మాట నిలబెట్టుకోబోతున్నాడట కూడా.

★ గాంధీజీమీద రిచర్డ్ అటెన్‌బరో తీసిన చిత్రం పట్ల అసంతృప్తి వెల్లడించాడట గాంధీజీ మనుమడు అరుణ్‌గాంధీ. "నిరాడంబరంగా జీవించిన మా తాతగారిపై చిత్రం నిర్మించడానికి ఏడు కోట్లు ఖర్చవడం హాస్యాస్పదం," అన్నాడటాయన.

★ వినోద్ దివాన్ నిర్మించే "యాదోంకి కసమ్" చిత్రంలో జీనత్‌అమన్ తొలిసారిగా త్రిపాత్రలు నిర్వహిస్తోంది. హీరోగా మొదట జితేంద్రను వేయాలనుకుంటే, "ఆ మూడు పాత్రల ముందు నా పాత్ర తేలిపోతుంది," అంటూ ఒప్పుకోలేదట. ఇప్పుడు మిధున్‌చక్రవర్తి బుక్ అయ్యాడు.

★ బొంబాయి తారలు ఆగస్ట్ 15 నుంచి రోజుకు ఒకే షిఫ్ట్‌లో పని చేస్తారట. "ఇండస్ట్రీ సర్వనాశనమవడానికి ముందు ఈ ఒప్పందానికి రావడం ముదావహం," అంటూ ఆలిండియా ఫిలిమ్ ప్రొడ్యూసర్స్ కౌన్సిల్ అధ్యక్షుడు శ్రీ రాంబోహ్రా తన హర్షాన్ని వెలిబుచ్చారట.

★ అరుణా ఇరానీ సోదరుడు చిత్ర నిర్మాత అయ్యాడు. ఇతని చిత్రంలో షబ్నాఆజ్మీ నాయిక. ఈమె తమ్ముడు అమర్‌ఆజ్మీ ఛాయాగ్రాహకుడు. మరో సోదరుడు బాబాఆజ్మీ తెలుగు చిత్రాలకు పని చేస్తున్న విషయం అందరికీ తెలిసిందే.

★ "లవ్ స్టోరీ" హీరో కుమార్ గౌరవ్ తొలి ప్రేయసి విజయేత. తర్వాత పూనమ్ ధిల్లాన్. ఇప్పుడు రతి అట.

సినిమా

నివురు గప్పిన నిప్పులో పులి సాక్ష్యం

ఏటి గట్టున చెట్టుకింద కూర్చొని మద్యం సేవిస్తున్న రవి (గిరిబాబు) దగ్గరికి పులిరాజు (నాగేష్) వచ్చి, "బాబూ, ఆ గోపీ చెల్లి గురించి పోలీసులకు ఏమైనా అనుమానం వచ్చిందా? గోపీ ఆవేళ ఇంటికొచ్చి హడావిడి చేశాడు కదా?" అన్నాడు.

రవి నిర్లక్ష్యంగా నవ్వుతూ, "వాడేం చెయ్యగలడు? వాడెంత గీపెట్టి అరిచినా — కోట గోడలా మా నాన్నగారున్నారు," అన్నాడు.

"ఆహా! కరెట్టు ... పైగా పిట్టగోడలా పక్కన నేనూ ఉన్నాను."

"నువ్వా!"

"అవును, బాబూ! ఆ ఘోరం చూసింది నేను ఒక్కడ్నేగా? బాబూ, ఈ మధ్య సానా ఇబ్బంది పడిపోతున్నాను. మీ పేరు చెప్పుకుని బ్రతుకుతాను. ఒక లక్షరూపాయలు సర్దండి."

"ఏమిట్రోయ్, బుర్ర ఏమన్నా తిరుగుతోందా? మక్కెలిరగతంతాను జాగ్రత్త! నీ బ్రోకరు బతుక్కి లక్షా?"

"హు! బ్రోకరు బతుక్కి రేటు వేరండి. ఇదీ సాక్ష్యం బతుక్కి. బాబూ! లక్షలకు లక్షలు తాగుడికీ వాటికీ విసిరేశారు మీ మనిషిని—నా కొక్క లక్ష పడేయండి. ఈ సాక్ష్యం మొత్తం మరచిపోతాను. మీ మీదొట్టు!"

"ఊఁ ... లేకపోతే పోలీసులకు చెప్తానంటావు. అంతేగా?"

"అయ్యబాబోయ్! నాకేం తెలుసు? నేనెక్కడ చూశాను? మీరు ఒక్క లక్షరూపాయలు మాత్రం పడేస్తే - దీనికన్నా ఒక్క ముక్క ఎక్కువా — తక్కువా పోలీసేకాదు, గూర్ఖా వచ్చి అడిగినా కూడా చెప్పను."

"ఆహా! సరేరా. నువ్వు మాత్రం పరాయి వాడివా. అలాగే తీసుకో," అంటూ జేబులోకి చేతిని పోనిచ్చి, రవి లేచి నిలుచున్నాడు.

"అయ్యో — అయ్యో! నాకు తెలుసు, బాబూ! మీ మనసు బంగారం ... హిహిహి," ఆశగా చేతులు చాపాడు పులి.

రవి జేబులోంచి కత్తిని తీస్తూ, "నన్నే బ్లాక్ మెయిల్ చేయాలని చూస్తావురా, స్కౌండ్రల్?" అంటూ వికటాట్టహాసం చేశాడు.

పులి గడగడ వణికిపోతూ, "తెలియకుండా అడిగాను, బాబూ! నన్ను వదిలేయండి," అనే లోగానే రవి పొడిచి, ఏట్లోకి తోసేసి, అక్కడ్నుంచి పారిపోయాడు.

కె. బాపయ్య దర్శకత్వంలో ఎ. ఎల్. కుమార్ నిర్మించే విశ్వప్రశాంత్ మూవీస్ "నివురు గప్పిన నిప్పు" చిత్రంలో కృష్ణ, శివాజీగణేశన్, జయప్రద, షావుకారు జానకి, సంగీత, ప్రభాకరరెడ్డి, అల్లు రామలింగయ్య, కాంతారావు ముఖ్యభూమికలు నిర్వహించారు.

"పసుపు తాడా? ఉరి తాడా?"

"స్త్రీ జీవితంలో అతి ముఖ్యమైన, అతి పవిత్రమైన పసుపుతాడే ఉరితాడుగా మారితే, ఆ వేదనకు అంతేముంటుందనే ప్రాతిపదికమీద అల్లబడిన కథ," అన్నారు శ్రీరంగం శ్రీధర్. ఈయన స్క్రీన్‌ప్లే, దర్శకత్వ బాధ్యతలు వహించే దేశీ ఫిలిమ్స్‌వారి పై చిత్రం హైదరాబాద్ పరిసరాలలో తయారైంది. శ్రీధర్, భానుప్రకాష్, చంద్రలేఖ, ప్రియసుధ, శశి, రాధాస్వామి, హనుమంతరావు, భాస్కర్, బి. నారాయణ నటించారు. డి. ప్రభాకర్, ఆర్ వి. ఎస్. రామస్వామి కథ, మాటలు రాశారు; జూన్‌లో విడుదల చేయదలచినట్లు నిర్మాత బి. రాజేశ్వర్ తెలిపారు. ★

"కేర్‌ఫ్రీ రక్షణ —దానిలా మరొకటి లేదిక!"

OBM-7827 TL



మిమ్మల్ని దృష్టిలో పెట్టుకుని తయారుచేసారు కేర్‌ఫ్రీ. ఇబ్బందైన ఆ 5 రోజుల్లో ఆధునిక యువతికి కావలసిన శుభ్రతో కూడిన ఆ సంరక్షణని యిస్తుంది.

మీకు అధిక రక్షణ యివ్వడానికి దీనిలో మరింతగా పీల్చుకునే గుణం.

కేర్‌ఫ్రీ శాస్త్రీయంగా రూపొందించబడినది. దీని లోపలి భాగంలో గల మెత్తని పొరలు, ప్రత్యేకమైన రీతిలో పీల్చుకోగలిగే పదార్థంతో చేయబడ్డాయి. కేర్‌ఫ్రీ మీకు యిప్పటి దాకా వాడిన వాటి అన్నిటి కన్నా తేమను నిలుపుకోగలుగుతూ, మీకు మరింతగా రక్షణని యిస్తుంది. అయినా యిది ఎంతో సన్నగా, సున్నితంగా, యిమిడికగా ఉంటుంది.

అద్వితీయమైన దీనికిగల ప్లాస్టిక్ కవచం మరకలు పడటాన్ని నిరోధిస్తుంది.

కేవలం కేర్‌ఫ్రీలోనే, క్రింది భాగం చుట్టులా, నేప్‌కిన్‌కి



రెండు వైపులా గల 3-వైపుల గల నీలి ప్లాస్టిక్ కవచం మధ్యన అడుగా నిలవడం కోసం ఉంది. అందుకే యిది తడిసి పోతుందని గాని, మరకలు పడుతుందని గాని భయం లేదు.

ఎంతో సౌకర్యం. మరెంతో విలువ.

కేర్‌ఫ్రీ మీకు పూర్తిగా సౌకర్యాన్నిస్తుంది. దీన్ని వాడటం, పారెయ్యడం ఎంతో తేలిక...దీన్ని ఫ్లష్ చేసెయ్యండి, అంతే. మార్చుకోవడం కూడా వీలు మీరెప్పుడు మార్చవలసివచ్చినా మీకెంతో సౌకర్యం.

అవును కేర్‌ఫ్రీతో మీరెంతో భద్రంగా, ఎంతో సౌకర్యంగా ఉంటారిక. అసలు నెలలో అది ఏ రోజూ అనే ధ్యాసే ఉండదు. మీరిక ఏం చెయ్యదలుచుకున్నా చేసేయగలరు మరి...ఎందుకంటే మరేదీ యివ్వలేని రక్షణను యిస్తుంది కేర్‌ఫ్రీ!

ఇది 10 మరియు 20 నేప్‌కిన్స్ ప్యాక్‌లలో దొరుకుతుంది.



*Trademark © J&J '81

Johnson & Johnson*

కేర్‌ఫ్రీ* — కాలం మారుతున్న యీ రోజుల్లో పూర్తి రక్షణ.

సీరియల్

మనస్సు కథ

వాసిరెడ్డి సీతాదేవి

(గత సంచిక తరువాయి)

22

"వడ్డించాను. మీరు భోంచేయండి!"

తన గదిలోకి వచ్చిన సుజాతను చూస్తూ లేచి నిలబడ్డాడు శరత్.

టైం చూసుకొన్నాడు.

ఒంటిగంట దాటింది.

మాట్లాడకుండా ఆమె వెనకే డైనింగ్ హాల్లోకి నడిచాడు.

టేబుల్‌వైపు చూస్తూ "అదేమిటి ? మీరు భోజనం చేయరా ? ఒక్క ప్లేటే పెట్టారూ?" అన్నాడు.

"తర్వాత !"

"ఒంటిగంట దాటిపోయింది. ఇంకా తర్వాత ఎప్పుడూ ?"

"నాకు ఆకలిగా లేదు."

"అయితే నాకూ ఆకలిగా లేదు."

టేబుల్ ముందు కూర్చున్నవాడు లేచి నిలబడ్డాడు.

భోజనాలు అయాక ఇద్దరూ ప్రసాద్ పడుకొని ఉన్న గదిలోకి వచ్చారు.

పదినిముషాలు అతడ్ని చూస్తూ మౌనంగా కూర్చున్నారు.

శరత్‌బాబు ఆమెకు కళ్ళతోనే సైగచేసి, లేచి బయటికొచ్చాడు.

హాల్లో సోఫాలో ఆనాటి పేపరు తిరగేస్తూ కూర్చున్నాడు. మరో పదినిముషాలకు సుజాతవచ్చి అతని కెదురుగా కూర్చుంది.

హాల్లో గడియారం రెండు కొట్టింది.

"ఈ రాత్రంతా అలాగే నిద్రపోలారా ? ఆహారం లేకుండా ఎట్లా ?" నింపాదిగా అడిగింది.

"ఫరవాలేదు. మనిషికి ఆహారం ఎంత అవసరమో, విశ్రాంతి కూడా అంతే అవసరం. ఆ మాటకొస్తే మనిషికి ఆహారం కంటే నిద్ర ముఖ్యం. అరవై డెబ్భై రోజులు ఆహారం లేకుండా, నిరాహారదీక్షతో ఉన్నవాళ్ళ మనకు తెలుసు. కాని అన్నిరోజులు నిద్రపోకుండా ఉన్నవాళ్ళు లేరు. నిద్ర కంటే మించిన ఔషధంలేదు. ఆహారం శరీరానికి మాత్రమే సంబంధించినది."

అతను చెప్పుకుపోతుంటే, ఆమె గడ్డం కింద చెయ్యి పెట్టుకొని, చెంపలమీద వేళ్ళానించుకొని వింటూ కూర్చున్నది.

"రేపు లేచేసరికి నిన్నా – ఈ రోజూ జరిగిందంతా మర్చిపోతాడా?" మాష్టారి ముందు కూర్చుని శ్రద్ధగా పాఠం వింటున్న శిష్యురాలిలా అడిగింది.

"సబ్‌కాన్షస్ స్టేట్‌లో ఉండగా జరిగిందంతా స్ఫురణకు రాదు. కాన్షస్ స్టేట్‌లో ఉండగా జరిగింది చాలావరకు తిరిగి గుర్తు చేసుకోగలడు."

– అర్థం అవుతున్నట్టుగా ముఖం పెట్టింది ఆమె.

రెండు నిముషాలు అతను మౌనం వహించాడు

హాల్లో ఆవరించుకొని ఉన్న నిశ్శబ్దాన్ని భంగ పరుస్తూ గోడగడియారం "టిక్ టిక్" మని ధ్వని చేస్తున్నది.

శరత్‌బాబు సోఫాలో ముందుకు వంగి సుజాత ముఖంలోకి చూశాడు. అతడి ముఖం గంభీరంగా ఉంది. సుస్పష్టమైన కంఠంతో ప్రారంభించాడు.

"మీరు నేను చెప్పేది జాగ్రత్తగా ..."

"మీరు నన్ను మీరూ అంటూ సంబోధించడం బాగాలేదు" మధ్యలోనే అందుకొని అన్నది.

శరత్‌బాబు పెదవులపై దరహాసరేఖలు కదిలి ఆగిపోయాయి.

"ప్రసాదు రేపు ఉదయం నిద్రలేచేసరికి కొత్త ప్రపంచంలో కాలుపెట్టాలి. ఆ ప్రపంచంలో అతనికి కొత్త సమస్య ఎదురవాలి !"

"అంటే ?"

"ఆ సమస్యల వలయంలో అతడు చిక్కుకొని పోవాలి. ఆ చిక్కు దారాల ద్వారా అతని అంతరాంతరాల్లోని భావాలనూ, ఛాయాలనూ, బయటికి తోడాలి. వాస్తవిక ప్రపంచంలో అతను ఊహించనిది జరగాలి. తనకు ప్రియాతి ప్రియమైనది దూరం అవుతున్నదనే భావన అతనికి కలగాలి. అతని సబ్–కాన్షస్‌లో ఏమున్నదో దాన్నే కాన్షస్‌లో చూడాలి. అతని కాన్షస్‌కూ సబ్‌కాన్షస్‌కూ ఆ సంఘటన వారధిలా పనిచెయ్యాలి. అతని అంతరంగంల్లోనుంచి, అంతరాంతరాల లోయలకు నిచ్చెనగా అది నిలబడగలగాలి."

"నాకు ... నాకు అర్థం కావడంలేదు" అయోమయంగా అన్నది సుజాత.

"ఇట్ ఈజ్ వెరీ సింపుల్ ! అదేమిటో మీరే ఊహించవచ్చు" అని ఉండిపోయాడు శరత్.

సుజాత ఆలోచించసాగింది.

ఐదు నిముషాలు నిశ్శబ్దంగా దొర్లాయి.

"విడాకులివ్వమంటారా?" నిశ్శబ్దాన్ని బద్దలు కొడ్తూ అన్నది.

"ఊహూ ! అవసరంలేదు" తనలో రేగిన అలజడిని కప్పిపుచ్చుకుంటూ అన్నాడు శరత్.

"ప్రసాదు మంచి దూరంగా పారి పొమ్మంటారా ?"

"అంత పని చెయ్యనక్కర్లేదు."

"మరి ఇంకేం చెయ్యమంటారూ ?" నిట్టూర్పు విడిచింది సుజాత.

"చాలా దగ్గరగానే ఆలోచించగలిగారు – కాని..." అతడు నానుస్తూ ఉండడాన్ని గమనించి "అదేమిటో త్వరగా తేల్చి చెప్పండి." ఆత్రుతగా అన్నది.

"నువ్వు పిచ్చిదానివై పోవాలి." ఆగి శరత్ ఆమె ముఖంలోకి చూశాడు.

ఆమె నెత్తిమీద పిడుగు పడ్డట్టూ, ఆపాద మస్తకం పెద్ద షాక్ తగిలినట్టూ అయిపోతుం దేమోనని ఊపిరి బిగబట్టుకొని చూసిన శరత్‌బాబు, ఆమె మాట వింటూనే తనే షాక్ తిన్నట్టు అయిపోయాడు.

"నేనిప్పుడు సగం పిచ్చిదాన్నే !"

శరత్‌బాబు తల గోక్కున్నాడు.

జరిగిన కథ – 16 : శరత్‌బాబుపై సుజాత పెంచుకొన్న అనుమానాలు వరి భ్రమలు మాత్రమేనని రేడియోలో వచ్చిన వార్తల ద్వారా తేలిపోతుంది. అయినా ఆమె అనుమానం మాత్రం అలాగే మిగిలిపోతుంది. శరత్‌బాబుకి 'మతి స్థిమితంలేదు' అని శివప్రసాద్ ద్వారా తెలుసుకొన్న సుజాత అతనిపై తన సానుభూతిని వ్యక్తం చేస్తుంది. సుజాత గత స్మృతుల్లోకి జారుకొంటుంది. సుజాతను చూడటానికి శివప్రసాద్ వస్తాడు. శరత్‌బాబు పెళ్లయిన కొద్దికాలానికే పిచ్చివాడయ్యాడని శివప్రసాద్ చెప్పగా, సుజాత దానిక్కారణం అతని భార్యేనని వూహించుకొంటుంది. శరత్ భార్య సునంద తనలాగే ఉంటుందనీ, ఈత నేర్చుకొంటూ నీళ్ళల్లోపడి మరణించిందనీ భర్త ద్వారా విన్న సుజాత శరత్తే ఆమెని చంపి వుంటాడని అనుకొంటుంది. సుజాత ఏవేవో పీడ కలలు కంటుంది. శివప్రసాద్ ఢిల్లీ వెళ్లటానికి టికెట్ బుక్ చేసుకొంటాడు. సుజాత శరత్‌ని ఇంకా అనుమానిస్తూనే వుంటుంది. సుజాతకు పసుపు కొమ్మూ, పసుపుతాడుతో తన పెళ్లైన వైనం గుర్తొస్తుంది. క్యారియర్ మీల్స్ తెచ్చిన శరత్‌ను చూసి విస్తుపోతుంది. ఆ రాత్రి తనకు కాపలా పెట్టుకున్న పనిచేసే నర్సమ్మ కూతురు సుజాతని శరత్‌బాబే నీళ్లల్లో పడేసివుంటాడని అనుమానిస్తుంది సుజాత. ఇంతకీ అసలు పిచ్చివాడు శివప్రసాదేననీ, అతను తనకు స్నేహితుడేకాక పేషెంట్‌కూడానని సుజాతకు చెప్తాడు శరత్‌బాబు. సుజాత సహకారంతో అతన్ని మార్చటానికి ప్రయత్నిస్తుంటాడు.



ఆలోచనలు తెగిరావడంలేదు.

"ఈ నాలుగు రోజుల్నుంచీ జరుగుతున్నవి చూసి నిజంగానే నాకు మతిపోయినట్టయింది."

"అలా అనుకుంటున్నారు – అంతే! నిజంగా పిచ్చిదానివి కాలేదుగా? నిజంగానే..."

"పిచ్చిదాన్ని కమ్మంటున్నారా?" ఆమె నవ్వింది.

ఆ నవ్వు శరత్‌బాబును కలవరపెట్టింది.

"అనడంలేదు. అయినట్టు నటించమంటున్నాను."

"ప్రయోజనం?"

"ఇంతకుముందు నేను చెప్పిందే. నీ భర్తను నీవు దక్కించుకుంటావు. ఆలనాటి సావిత్రిలాగ–"

సతీసావిత్రి! యమధర్మరాజుతో పోరాడిన సావిత్రి! భర్తను బ్రతికించుకున్న సావిత్రి!

ఆమె ముఖం వెలిగిపోయింది.

కళ్ళ కాంతులు వెదజల్లుతున్నాయి.

ఆమె ముఖం చూసి శరత్ హాయిగా గాలి పీల్చుకున్నాడు.

రోహిణికార్తె ఎండలోనుంచి, గున్నమామిడి చెట్టు నీడలోకొచ్చి నిల్చున్నట్టు అన్పించింది అతనికి.

"నా భర్త కోసం నేను పిచ్చిదాన్నయిపోతాను."

ఆమె చేతివేళ్ళు పిడికిళ్ళలోకి బిగుసుకుపోతున్నాయి.

"కాదు. నటించాలి." మెల్లగా నవ్వాడు అతను.

"నటిస్తాను. మతిపోయిన మనిషిలా నటిస్తాను."

"వెరీగుడ్! అంటే ప్రసాదు నిద్ర లేస్తుండగానే ఈ పిచ్చి నాటకానికి తెర లేవాలి." ఉషారుగా చిటిక వేశాడు.

"మీరే డైరెక్టర్! డాక్టరే డైరెక్టర్!" పేరు కూడా బాగుంది."

"ఓ. కే." చెయ్యి ముందుకు చాచాడు.

ఆమె సందేహిస్తూ చెయ్యి అందించింది.

"ఏ పరిస్థితుల్లోనూ – మధ్యలో ఈ నాటకం ఆగకూడదు – మధ్యలో తెరపడితే కథ విషాదాంతం అవుతుంది! అది మాత్రం మర్చిపోకూడదు."

"డైరెక్టర్‌గారు ఆపమని చెప్పేంతవరకూ నేను నటిస్తూనే ఉంటాను."

"ఇట్ ఈజ్ ఎ డీల్" అంటూ శరత్‌బాబు ఆమె చేతిని నొక్కి వదిలేశాడు.

సుజాతకు అంతా తమాషాగా ఉంది.

ఉత్సాహంగానూ ఉంది.

ఉత్కంఠతో ఊపిరి సలపడంలేదు.

"ఐయామ్ రెడీ! ఏం చేయమంటారు?" సోఫాలోనుంచి లేచింది సుజాత.

"ఇప్పుడే కాదు."

"నాకు తెలుసండీ డాక్టర్‌గారూ! సారీ! డైరెక్టరుగారూ! ప్రసాదు నిద్రలేచే సమయానికి నన్నేం చెయ్యమంటారని అడుగుతున్నాను."

"ముందు ఓ కప్పు టీ ఈ డైరెక్టర్ ముఖాన పడేయ్ చెల్లెమ్మా! బుర్ర పని చెయ్యడం లేదు."

"నాటకాలవాళ్ళకూ, సినిమాలవాళ్ళకూ విస్కీ తాగితాగానీ ఐడియాలు రావంటగా? మీక్కూడా ...?" సుజాత కళ్ళు చిలిపిగా నవ్వాయి.

"నో! నో! అది స్టేజీమీద – సెట్‌మీద ... కాని మనం ఆడబోయేది జీవనాటకం. వాస్తవికతను అవాస్తవంగా చూపించి మనం నాటకం ఆడబోతున్నాం."

"ఏమిటో అంతంత మెలికలువేసి మాట్లాడకండి డైరెక్టరుగారూ!"

అతను చిరునవ్వు నవ్వాడు.

"ఈ నాటకానికి పేరేమిటి పెట్టారు డైరెక్టరుగారూ?"

"మనసు కథ!"

"వండర్‌ఫుల్! మనసు కథ! ఓ మనసు కథ! ఓ మనసా!" కూనిరాగం తీస్తూ సుజాత వంటింట్లోకి వెళ్ళింది.

శరత్‌బాబు వళ్ళు విరుచుకొని సోఫాలో జారగిలపడ్డాడు. కళ్ళమీద రెప్పలు బరువుగా వాలిపోతున్నాయి.

"డాక్టర్! డాక్టర్!"

శరత్‌బాబు ఉలిక్కిపడ్డాడు.

కళ్ళు తెరిచి చూశాడు.

ఎదురుగా సుజాత ట్రేతో రెండు కప్పులూ, ఒక ప్లేట్లో బిస్కెట్లూ పట్టుకొని నిల్చుని ఉన్నది.


"సోఫాలో కూర్చునే నిద్రపోయారేం?" అతడి ముందు ట్రే పెడుతూ అన్నది.


"చెప్పానుగా ఆహారం కంటే నిద్ర ముఖ్యమనీ!"

భారంగా వళ్ళు విరుచుకుంటూ సోఫాలో సర్దుకొని కూర్చున్నాడు.

టైం చూసుకుంటూ "ఎంత సేపయిందీ?" అన్నాడు.

"ఎంత సేపేనా? అంతా ఇరవై నిముషాల లోపే!" అతనికి ఎదురుగా కూర్చుంటూ సుజాత అన్నది.





"రెండు గంటలు నిద్రపోయినట్టుంది నాకు. అయితే నాల్గో పదికి పడుకున్నానన్నమాట !"

గోడగడియారం ఒక్కసారి మోగింది.

సుజాత తలెత్తి చూసింది.

నాలుగున్నర అయింది.

"ఆయనగారింకా ఎంతసేపు అలా పడుకొని ఉండాలి? మీరు ఇంజక్షన్ ఇచ్చింది ఎన్నిగంటలకూ?"

"ఆరూ ఆరున్నర అయి ఉండొచ్చు" టీ కప్పుకేసి చూస్తూ పరధ్యానంగా అన్నాడు.

"ఆయనగారు అప్పటికి రాలేదు కదండీ ?"

"ఓహో ! ప్రసాదు సంగతా మీరడుగుతున్నది ?"

"మరెవరి సంగతనుకున్నారూ ?"

"సుజాత సంగతి అనుకున్నాను" మత్తువదిలినట్టు ముఖం పెట్టాడు.

"ప్రసాదుకు పెథిడ్రిన్ ఇచ్చేసరికి పదకొండు దాటి ఉండాలి"

"అయితే మళ్లీ తెల్లవారి పదకొండు గంటల దాకా అలాగే —"

"అవసరంలేదు. క్రమంగా మత్తు తగ్గిపోతుంది. తెల్లవారుతుండగా కిటికీ కర్టెన్లు తొలగించండి. ఎండ గదిలో పడ్తుంటే త్వరగా మెలకువ వస్తుంది ఏమాత్రం అలజడి అయినా లేస్తాడు. ఇప్పుడు చెవులో శంఖం ఊదినా లేవని మనిషి..." శరత్‌బాబు టీ సిప్ చెయ్యసాగాడు.

"ముందీ బిస్కెట్లు తీసుకోండి." ప్లేటు అందించింది.

"నేనీ నాటకం ఆయనగారు నిద్ర లేవకముందే మొదలు పెట్టాలా లేక లేచాకా ?"

"ప్రసాదు నిద్ర లేస్తూనే నీ ప్రవర్తనలో మార్పును చూడాలి"

"అయితే ఏం చెయ్యమంటారు ?" అంటూ బిస్కెట్ మునిపళ్లతో కొరికింది.

"ఏం చేయాలా ?" సాలోచనగా అన్నాడు.

"అదే ఏం చేయాలా అని ?"

"ఏదో ఒకటి పిచ్చిపని !"

"అదే ఏం పిచ్చిపనీ అని ?"

మ న సు క థ

"మనిషి చేసేవి సగం పిచ్చిపనులే ! పిచ్చిపనులు చేయడం – అంత తేలికయింది మరొకటి లేదు. మనచుట్టూ ఉన్నవాళ్లు మనల్ని పిచ్చివాడిగా గుర్తించారనుకో ! అప్పుడు మనం ఏం చేసినా పిచ్చి పనే అవుతుంది. అదే మంచివాడు చేస్తే పిచ్చిపనిగా భావించరు. పైగా దానివెనక ఏదో చాలా పెద్ద భావం దాగి ఉన్నట్టు ఆలోచిస్తారు. ఇంతెందుకూ ? ఒకడు తనలో తనే నవ్వుకుంటూ ఉన్నా, ఎదురుగా ఎవరూ లేకుండా మాట్లాడుతూ ఉన్నా, వాడ్ని మనం పిచ్చివాడంటాము. అదే మనం, నవ్వు రాకపోయినా ఒకోసారి ఎదుటివాడిని సంతోషపెట్టడానికి నవ్వుతాం. అవతలివాడు మనం చెప్పేది వినడంలేదని తెలిసే, మాట్లాడుతూ ఉంటాం. ఈ రెంటికీ తేడా ఏమిటీ ?" ఆగి సుజాత మొహంలోకి చూశాడు.

"తేడా...తేడా ఏమీలేదు."ఏదో ఆలోచిస్తున్నది సుజాత.

"తేడా లేదా ? ఉంది. ఉంది." గట్టిగా నొక్కి నొక్కి అన్నాడు.

"ఏమో ! మీ మాటలు వింటుంటే నాకు నిజంగానే పిచ్చెక్కిపోయేట్టు ఉంది."

మార్జిన్

ఒక కన్ను మూతబడుతున్నా
వేరో కన్ను బలవంతాన తెరిచి
మేలుకుంటున్నాను
నిద్రిస్తే ఆలోచించలేను
మేలుకుంటే కలగనలేను
నిన్ను !

— కేఎస్వీ

"నువ్వు ఆడవలసింది నాటకమే. పాత్రలో లీనం అయిపోకూడదు. ఆమధ్య వీధి నాటకంలో రాముడి పాత్రధారి తనే రాముడ్ని అనుకొని రావణాసురిడి వేషం వేసినోడ్ని కత్తితో పొడిచి చంపేశాడట."

సుజాతకు నవ్వాగలేదు.

"ఆ తేడా ఏమిటో చెప్తాను విను. ఒకదానికి కారణం లేదు. రెండోదానికి కారణంఉంది ఇక్కడ ఏదో ఆశించే – చేస్తాం. కాని పిచ్చివాడు ఏమీ ఆశించడు. అర్థం అయిందా ? పిచ్చివాడు అకారణంగానే నవ్వుతాడు. మనం నవ్వడానికి కారణం ఉంటుంది. ఒకటి అకారణం– రెండోది సకారణం-- అంతే తేడా !"

"పిచ్చివాడికి మాత్రం కారణం ఉండదా ?"

శరత్‌బాబుకు వెన్నుపూసలో కలుక్కుమన్నట్టు అయింది.

"యూ ఆర్ అబ్సల్యూట్లీ కరెక్టు. నువ్వడిగిన ప్రశ్న హేతుబద్ధమైనదే. పిచ్చివాడి నవ్వుకూ కారణం ఉంటుంది. అది బాహ్య ప్రపంచానికి సంబంధించినది కాదు. అంతర్ముఖమైనది. అంతరాంతరాలకు సంబంధించినది. అందువల్ల ..."

"ఇక ఆపండి బాబూ నా బుర్ర వేడెక్కిపోతున్నది."


"వెళ్ళి ముఖం కడుక్కురండి. అలా వెళ్ళి గార్డెన్‌లో కూర్చుని మన నాటకం రిహార్సల్ వేసుకుందాం" అంటూ సోఫాలోనుంచి లేచాడు శరత్‌బాబు.

"వారెలా ఉన్నారో ఓసారి చూసొస్తాను."
"అలాగే !"
సుజాత ట్రే పట్టుకొని లేచింది
శరత్‌బాబు తన గదిలోకి వెళ్ళాడు.

23

"మీరు చెప్పింది అంతా బాగానే ఉన్నట్టుంది కానీ "

"కానీ ... ఏమిటి మీ సందేహం ?"


కవితాగానం చేసే కళ్లకు...
ఐటెక్స్
అపురూప సౌందర్యంతో పొంగిపోయే
యవ్వనంతో మురిపించే వనితల వదనాలను
ఆకర్షించే అతివల కళ్లను, అనందంగా
కొనచూపులతో నటనమాడించేది ఐటెక్స్
శాస్త్రీయ విధానంలో తయారుచేయబడు
ఐటెక్స్ కాటుక అందాలు చిందేటి
యువతుల కళ్లను దోషమేమీ చేరనీయక
చల్లగా కాపాడుతుంది...
చూపులనే మాటలుగా మార్చే ఐటెక్స్
ఐటెక్స్ 38 సంవత్సరములుగ మీ నమ్మకానికి
పాత్రమైన ఉన్నతమైన చిహ్నం
EYETEX REGD.
Eyetex REGD
అరవింద్ లాబొరేటరీస్ మద్రాసు 600033
Images-AL-1293 Tel

మనసు కథ

"నాకు కొన్ని అనుమానాలున్నాయి."

"అడగండి! కమాన్! కమ్ అవుట్ విత్ యువర్ డౌట్స్" శరత్ గార్డెన్ ఛైర్లో వెనక్కు వాలుతూ అన్నాడు.

"డాక్టర్! మీరు మీ భార్యను సముద్రంలో ముంచి చంపారనీ, ఆమె అచ్చంగా నాలాగే ఉంటుందనీ, అప్పటినుంచే మీకు మతి చెలించిందనీ ఆయన నాకు ఎందుకు చెప్పారూ ?"

"ఆ కథ అంతా అతని భ్రమలోనుంచి పుట్టినదే. ప్రసాదు చెప్పిన కథలోని కొంత భాగం అతనికే అన్వయిస్తుంది. అతని జీవితంలో వరసగా కొన్ని దారుణ సంఘటనలు జరిగాయి. అందువల్లనే వాడికి మతి చెలించింది."

"మీ భార్య పేరు సునందేనా ?"

"నా కసలు పెళ్ళేకాలేదు."

"మరి ఆ సునందెవరూ ?"

శరత్‌బాబు దూరంగా ఉన్న నిద్రగన్నేరు చెట్టుకేసి చూస్తున్నాడు.

"మాట్లాడరేం ? ఆ సునంద ఎవరూ ?"

"చెప్పి నిన్ను బాధ పెట్టమంటావా ?"

"ఇంతకంటే ఏం బాధపడ్తాను ? నా కిప్పుడు జరిగిన దానికంటే ఎక్కువేం జరుగుతుంది ? నా మనసు రాయి అయిపోయింది. హృదయం పాషాణం అయిపోయింది. మీరు చెప్పినట్టు నాటకం ఆడాలంటే నాకు అన్ని విషయాలూ తెలియాలి. ఉదయం మీరేదేదో చెప్పారు. నర్సమ్మ కూతురు గొడవలో ఉన్న నా మనసుకు ఎక్కలేదు. ఇప్పుడు చెప్పండి."

"సునంద మీ శ్రీవారి మొదటి కళత్రం !"

"ఇది రెండో పెళ్ళా ?" సుజాతకు తను భూమిలోకి గొంతువరకు దిగబడిపోయినట్టు అయింది.

ఐదు నిముషాలు కొయ్యబొమ్మలా ఉండిపోయింది.

కాసేపు ఆగి "అవును ! మీది రెండో పెళ్లి" అన్నాడు శరత్.

"ఆమె ఏమైంది ?"

"చనిపోయి మూడేళ్ళయింది "


"ఎలా ? సముద్రంలోనేనా ?"

"కాదు. కృష్ణానదిలో !"

"ఎలా ?"

"పుష్కర స్నానాలు చేస్తూ కొట్టుకుపోయింది. పూజలు పునస్కారాలంటే ఆమెకు ఇష్టం. పాతకాలం మనిషి. ఇవేవీ ప్రసాదుకు ఇష్టం ఉండేవికాదు. ఆమె బలవంతంమీద తనూ పుష్కర స్నానానికి బయలుదేరాడు. జనం అంతా స్నానాలు చేసే చోటున అన్ని ఏర్పాట్లూ ఉన్నా ప్రసాదు ఆమెను ఓ మైలు దిగువకు తీసుకెళ్ళాడు. జనం రద్దీ లేనిచోట స్నానం చెయ్యాలని అతని ఉద్దేశ్యం. మందలోపడి సరిగంగ స్నానాలు చెయ్యడం అంటే అతనికి అసహ్యం. దూరంగా తీసుకెళ్ళాడు భార్యను." శరత్ చెబుతూ ఓ క్షణం ఆగి ఆమెకేసి చూశాడు.

(ఇంకా వుంది)



సృష్టి విచిత్రమైంది.

ఆటవికుడుగా సంచరించిన పాతరాతి యుగపు మనిషి నుండి నేటి నవనాగరికుల వరకు మనిషి ఎంతో ఎదిగాడు.

కానీ ఒక స్త్రీ, ఒక పురుషుడు కలిసి జీవించడం మాత్రం అప్పటినుండీ అలాగే నిలచివుంది.

ఈ వివాహ వ్యవస్థ కాలగమనంలో ఎన్ని రూపాలను పొందినా, దాని ప్రధాన లక్ష్యంలో మార్పురాలేదు. ఆ లక్ష్యం ఏమిటంటే–జీవితంలో సుఖశాంతులు కావాలంటే ఒక స్త్రీ ఒక పురుషుడు ఒకరికొకరు సహకరించుకుంటూ, కలిసి గృహ కార్యాలని నిర్వర్తించుకుంటూ వివాహబంధంచే బంధింపబడి వుండాలి.

చరిత్రలో మొట్టమొదటివాడైన పాతరాతి యుగం మానవుడు సంచారిగానే జీవించాడు. కొత్త రాతి యుగం మానవుడు సంచార జీవితం కంటె స్థిర నివాసంలోని ప్రయోజనాలను గుర్తించి గుడిసె కట్టుకుని కుటుంబ జీవితం గడపడం నేర్చుకున్నాడు.

పుట్టుకకు, నామకరణానికి, వివాహానికి, మరణానికి సంబంధించిన కర్మకాండల చిహ్నాలు కొత్తరాతియుగంలో కూడా చూడవచ్చని ఒక చరిత్ర కారుడు చెప్పాడు.

ఆర్యులు రాకముందు భారతదేశంలో కోలులు, ద్రావిడజాతుల సంతతి వారుండేవారని చరిత్రకారులు భావిస్తున్నారు. కోలులు ఈశాన్యం నుండి ఈ దేశానికి వచ్చారని, ద్రావిడులు వాయువ్యం నుండి వచ్చారని చెప్పబడుతున్నది.

ఈ కోలు జాతులలో కూడా వివాహ వ్యవస్థ వున్నట్లు చరిత్రకారుల వూహ :

ద్రావిడులు భారతదేశంలో ఒక గొప్ప నాగరికత సృష్టించారు. హరప్పా, మొహంజదారో త్రవ్వకాలలో వెలువడిన శిథిలాలలో ఆ నాగరికత ప్రకాశించినది. ఆర్య నాగరికతతో పోటీ చేయగలిగిన నాగరిక సౌందర్యం దానికున్నది. ఆ ద్రావిడ సంస్కృతి

క్రీ. పూ. 4000 – 200 సం. మధ్య ఉత్తర హిందూ స్థానంలో విరాజిల్లినది !

ఆ త్రవ్వకాలలో మనకు దొరికిన ఆధారాలను బట్టి ఆనాటి ఆచారాలు, సంప్రదాయాలు తెలియడం లేదు. దేవతలు, వారి పూజ మొదలగు విషయాలను బట్టి మాతృస్వామ్య వ్యవస్థ ఆనాడు వుండేవుంటుం దని వూహించవచ్చు. అయితే ఆనాడు సమాజం ఎలా వుండేది ? వివాహ పద్ధతులెలా వుండేవి ? అనే విషయాలను గూర్చి నిర్ణయాలు చేయలేము.

వివాహ వ్యవస్థ ఒక స్పష్టమైన రూపాన్ని సంతరించుకొన్నది ఋగ్వేదార్యుల కాలంలోనే; వారు ఉన్నత భావుకులు, విశాల హృదయులు, వారి సంస్కృతి మహోన్నతమైనది.

ఆర్యుల సామాజిక జీవనంలో స్త్రీకి ప్రధానమైన స్థానమున్నది. ఆమెకు ఇష్టమున్న పెండ్లి చేసుకొనవచ్చు, లేకపోతే మానవచ్చు. వధూవరులకు పరస్పరానురాగం వుంటేనే పెళ్లి చేసుకునేవారు. వివాహేచ్ఛ లేని స్త్రీ తన తండ్రి ఇంటనే జీవితాంతం వుండేది. తండ్రి కూతుళ్లు, కుమారులనే భేదం లేక అందరిని సమానంగా చూచేవాడు ! తండ్రి ఆమెను ఏ కట్టుడులలోనూ బంధించేవాడు కాదు ! కన్యకు పూర్తి స్వేచ్ఛ వుంది. ఆమె వుల్లాసంగా, సంతోషంతో సభలలో, సమావేశాలలో, ఆటల పోటీలలో పాల్గొనేది.

ఆనాడు "సమన" అనే సమావేశాలు జరిగేవి. అక్కడ సర్వ విద్యా ప్రదర్శనలు జరిగేవి. యువతులు, యువకులు అలంకరించుకొని ఆ సమావేశాలకు వెళ్లేవారు. కన్య 'సమన' వుత్సవాలకు వెళ్లి తగిన వరుడిని ఎన్నుకునేది. తండ్రి ఆ వరునకిచ్చి వివాహం చేసేవాడు. తనంతట తాను ఆలోచించుకొని, జీవిత భాగస్వామిని ఎన్నుకునే బుద్ధివికాసము, స్వాతంత్ర్యము ఆమె కలిగివుండేది.

ఆనాటి కన్య ఇతర విద్యలతోపాటు గృహ నిర్వహణకు కావలసిన అన్ని పనులు నేర్చేది. ఆవులను పెంచి పాలుతీసి, వెన్నతీసేది. నూలువడికేది. అల్లిక పనివచ్చు. కడవలతో నీళ్లు తెచ్చేది. పొలాలకు కాపలా కాసేది. భర్తకి అన్ని విషయాలలో సహాయ పడేది. ఉన్నత కుటుంబీకులు స్త్రీలకు ఉన్నత విద్య చెప్పించి పెండ్లి చేసేవారు. సామాన్య ప్రజలలోని కన్యలు కొద్దిగా చదివినా వివేకముతో వివాహ జీవితం గడిపేవారు.

ఋగ్వేదార్యులు ఏకపత్నీత్వమే పాటించారు. బహు భార్యాత్వము అనంతరకాలంలో రాజులు, ధనవంతులు అవలంబించినట్లు నిదర్శనాలున్నాయి.

ఆనాడు వివాహాలు మూడు రకాలు. సమ్మతి మీద జరిగేవి, స్వయంవర వివాహాలు, రాక్షస వివాహాలు.

వివాహం పెండ్లికుమార్తె తండ్రి ఇంట్లో జరిగేది. వధువు మూడు రకాలైన వస్త్రాలు ధరించేది. తలమీది వస్త్రం పురోహితునకిచ్చేవారుట. అంటే వివాహ కార్యక్రమాలు జరిపేందుకు ఈనాటి వలె ఒక పురోహితుడు వుండేవాడన్నమాట.

ఆనాడు పాణిగ్రహణ ఆచారం కూడా వుండేది. వరుడు వధువు కుడిచెయ్యి పట్టుకుని "నిన్ను ఐశ్వర్యం కోసం పరిగ్రహిస్తున్నాను. నీ భర్తనైన నాతో కలిసి జీవించి నీవు వృద్ధురాలివికా ! దేవతలు నిన్ను నాకిచ్చారు" అంటూ ప్రమాణం చేస్తాడు. తర్వాత వధూవరులిద్దరూ సమిష్టిగాదీర్ఘాయుస్సును, సత్సంతానాన్ని ఇమ్మని దేవతలను ప్రార్థించేవారు.

వివాహమైన తర్వాత విందు భోజనాలు. తర్వాత వరునితో కలిసి వధువు అతని ఇంటికి వెడుతుంది. అక్కడివారు "ఇంటికి యజమానురాలివి కావలసింది" అంటూ స్వాగతం చెప్పేవారు.

ఋగ్వేదకాలంలో సప్తపది అనే కర్మకాండ లేదు. మంగళసూత్ర ధారణ కూడా లేదని చెప్ప బడుతోంది.

అధర్వణవేదకాలం వచ్చేనాటికి ప్రతి స్త్రీ తప్పనిసరిగా వివాహం చేసుకోవాలని నియమం ఏర్పడింది. ఋగ్వేదకాలంలో జీవిత భాగస్వామియైన స్త్రీ అధ్వరణవేదకాలం నాటికి పిల్లలను కని, పోషించు తల్లిగా మాత్రమే నిలిచింది. ఋగ్వేదకాలంలో వివాహిత స్త్రీ ఇంటి పనులు చేసుకొంటూ, సభలలో, వుత్సవాలలో, సమాజ కార్యక్రమాలలో పాల్గొనేది. కాని అధర్వణవేద కాలంలో ఇంటిలోనే వుండవలసి వచ్చింది.

అంతేకాదు భార్య గర్భస్థ శిశువు మగబిడ్డ కావాలి, ఆడబిడ్డ కాకూడదు అని భర్త దేవుని ప్రార్థించే పరిస్థితి వచ్చింది. ఆడపిల్ల పుట్టడం తండ్రికి ఎందుకు బాధాకరమైందో ఆ పరిస్థితులు ఏమిటో స్పష్టంగా తెలీదు.

వివాహ కార్యక్రమాల్లో కూడా మార్పులు వచ్చాయి. ప్రధానమైంది – ప్రమాణాలన్నీ పూర్తయ్యేవరకూ వధూవరులు ఒకరినొకరు చూసుకోకుండా వారిద్దరిమధ్యా తెర పట్టడం. ఇక వధువు భర్త ఇంటికి వెళ్లేముందు ఆమెను లాంఛన ప్రాయంగా అప్పగించడం రెండవ మార్పు.

ఆ తర్వాత బ్రాహ్మణముల కాలానికి మానవ నిత్య జీవితానికి సంబంధించిన కర్మకాండ పెరిగి



పోయింది. వివాహకాండ కూడా పెరిగిపోయింది. పురోహితుని ఆధిపత్యము, ప్రాముఖ్యము పెరిగింది. లాజహోమం, సప్తపది అనే క్రొత్త కార్యక్రమాలు వివాహ తంతులో బయలుదేరాయి.

లాజహోమం అంటే వధువు తన భర్త ఆయురారోగ్యాల కోసం, ఆయన కుటుంబంలోని వారి మేలు కోసం, దేవతలను ప్రార్థిస్తూ ధాన్యం వండటం, తర్వాత చివరగా సప్తపది! వధువు చెయ్యి పట్టుకుని వరుడు అగ్నిచుట్టూ ప్రదక్షిణలు చేయించడం సప్తపది. ఆహారము, బలము, వ్రతములు, స్నేహము, పశుక్షేమం, సౌభాగ్యం, పురోహితుడు అనే ఏడింటికొరకు ఏడడుగులు నడిస్తేగాని, ఆమె వరునకు సహధర్మచారిణి కాదు.

వివాహ వ్యవస్థ...

మంత్ర బ్రాహ్మణంలో ఒకచోట వరుడు ఇలా అంటాడు "చెడు దృష్టితో చూడకు. భర్తకు చావు తేవద్దు. పశువులకు అదృష్టం తీసుకురా! పురుషులకు పుట్టుక నివ్వు!"

ఇందులో భర్తకు చావు తేవద్దు అని భార్యని ప్రార్థించడం వింతగా వుంది. భర్త చావుకే కన్య పెళ్లి చేసుకుంటుందా! అంత భయపడుతూ వరుడు ఆ అమ్మాయిని పెళ్లి చేసుకోడం ఎందుకు?

ఈ బ్రాహ్మణము వ్రాసిన పండితుల దృష్టిలో స్త్రీ అపవిత్ర. భర్తకు చావు తెచ్చేది. పశువులకు పాలు లేకుండా చేసేది.

దీనినిబట్టి ఆ బ్రాహ్మణముల కాలంలో పురుషుని దృష్టిలో స్త్రీకున్న విలువ తెలుస్తోంది. ఋగ్వేదార్యుల కాలంలో స్త్రీ అనుభవించిన స్వాతంత్ర్యము, ఈ కాలంలో పూర్తిగా హరింపబడింది. దీనిని అనుసరించే వివాహ మంత్రాల్లో కూడా మార్పు వచ్చింది. ఏదిఏమైనా బ్రహ్మణముల కాలానికి హిందూ జీవిత కర్మకాండ పూర్తిగా విబద్ధమైంది.

పాత, కొత్త రాతియుగంలో స్త్రీ పురుషుల పరస్పర ఒప్పందంపై జరిగిన వివాహం, బ్రాహ్మణముల కాలానికి వచ్చేసరికి ఒక పెద్ద వ్యవస్థగా రూపొందింది.


నేటికీ ఈ కర్మకాండే కొనసాగుతోంది. ★

అసలైన, సిసలైన

గ్లూకోన్-డి ®

ఒక్కటే. దానిని తయారు చేయువారు గ్లాక్సో.

మీకు పరిచయమైన
ఆకుపచ్చ ప్యాకెట్ పై తెలుపు
అక్షరాల్లో వున్న గ్లూకోన్-డి ®
కోసం చూడండి.



చౌకబారు నకిలీ సరుకుల్ని కొని మోసపోకండి. అది మీ కుటుంబ ఆరోగ్యానికే హానికరం, అందుకే గ్లాక్సో వారి అసలైన గ్లూకోన్—డినే కొనండి. గ్లాక్సో వారి గ్లూకోన్—డి, శుద్ధమైన గ్లూకోజ్ పౌడర్‌తో పాటు విటమిన్ డి—2, భాస్వరం మరియు కాల్షియంలతో బలపరచబడిన నమ్మకమైన ఉత్పాదన,

కోట్లాది ప్రజలు వాడతారు దీన్ని—అవసరమైనప్పుడల్లా శక్తి కోసం.

గ్లూకోన్—డి రకరకాల ఆహార పదార్థాలకు, ప్రాణ రక్షణకు వాడే ఔషధాలకు, మందులకు పేరెన్నికగన్న గ్లాక్సో కంపెనీచే తయారుచేయబడుతోంది.

మీరు కొనే గ్లూకోన్—డి ప్యాకెట్ అసలైనదే అని నిర్ధారణ చేసుకోండి.

గ్లూకోన్-డి ® తిరిగి శక్తి నిచ్చేందుకు నమ్మకమైనది.


® ట్రేడ్ మార్క్

HTB-GLL-7027-TC

ఢిల్లీ వెళ్ళాలి

'మానస'





రామారావుకి ఉన్నట్టుండి తోచడం మానేసింది!

రోజూ ఆఫీసుకెళ్ళి రావడం... సాయంత్రం పూట బజార్లలో కాలక్షేపం చెయ్యడం చాల విసుగ్గా అనిపించాయి. శలవు చూస్తే... మురిగిపోయింది పోగా, ఇంకా ఆర్నెల్లుంది. అంతే... అర్జంటుగా ఓ నెల్లాళ్ళు శలవు పెట్టి 'ఎక్కడికైనా వెళ్ళాల'ని నిర్ణయం చేసుకున్నాడు.

"నెల్లాళ్ళ శలవా ? సరే, బాగానే ఉంది — దేనికీ ? ఎక్కడికెళ్తావు ?" అని సెక్షన్ హెడ్డు అడిగేదాకా రామారావుకి ఆ విషయం తట్టలేదు.

"ఢిల్లీ వెళ్ళాలి. మా తోడల్లుడున్నాడక్కడ. చాల రోజులైందతన్ని చూసి. పైగా, ఢిల్లీ చూడాలని చాలకాలంగా అనుకుంటున్నాను కూడా! మన రాజధానిని ఇంతదాకా చూడకపోవడం దారుణం కదండీ! అందుకే అర్జంటుగా శలవు కావాలని అర్జీ పెట్టుకున్నాను" శలవుకి కారణాన్ని రెడీమేడ్‌గా చెప్పేడు రామారావ్.

శలవు సిఫార్సు చెయ్యక తప్పింది కాదు, సెక్షన్ హెడ్డుకి.

ఆ మర్నాటి నుండి మంజూరైంది, శలవు.

హుషారుగా వెళ్ళి భార్యకి చెప్పేడీ విషయం. భర్త హఠాత్ నిర్ణయానికి ఆ ఇల్లాలు రవ్వంత విస్తుపోయినా... చాలకాలం తర్వాత తన అక్కనీ, బావనీ... పిల్లల్నీ చూడబోతున్నందుకు సంబరపడిపోయింది. అయితే... ఆ సంబరం అయిదు నిముషాలు కూడా ఆగలేదు... రామారావు తన తోడల్లుడు సుబ్రమణ్యం అడ్రసు అడిగేసరికి. ఇల్లంతా గాలించింది, అడ్రసు కోసం. దొరకలేదు...

'ఎప్పుడో మూడేళ్ళైందది ఉత్తరం రాసి. ఎక్కడని దాచిపెట్టుకోను ? అయినా, ఆ మాత్రం అడ్రస్‌ల పుస్తకంలో రాసుకుని ఉంచుకోక పోయారూ ?'

'ఆ మాత్రం ఉత్తరం జాగ్రత్త చెయ్యలేక పోయావా ?'ని రామారావు విసిరిన విసురుకి, విసురుగానే సమాధానమిచ్చింది, భార్యామణి.

రామారావు నోరు మెదపలేకపోయాడు. మనసులోనే విసుక్కున్నాడు, భార్యమీద. సుబ్రమణ్యం ఆఫీసు అడ్రసు చూచాయగా జ్ఞాపకం ఉంది. కానీ, ఆ అడ్రసు ప్రకారం రాస్తే — ఉత్తరం అందక పోవచ్చు. ఇంటి నంబరూ, వగైరా గుర్తులేవుగానీ... ఢిల్లీలో రామక్రిష్ణాపురంలో ఉంటున్నాడని తెలుసు. అయితే, ధైర్యంచేసి వెళ్ళిపోతే ఇల్లు పట్టుకోవడం అంత తేలికకాదేమో ?

ఉన్నట్టుండి రామారావుకి మెరుపులాంటి ఆలోచనొచ్చింది. సుబ్రమణ్యం స్నేహితుడొకాయన తనింటికి అయిదారిళ్ళవతలే ఉంటున్నాడు. అతను తనంత బద్ధకస్తుడయ్యుండడనీ...మిత్రుడి అడ్రసు ఎక్కడో రాసుకునే ఉంటాడనీ...అనుకుని వెళ్తే... అతగాడు ఊళ్ళోలేడు. అతని భార్యకి తనొచ్చిన పని వివరించి చెప్పి ... ప్రాధేయపూర్వకంగా చూసేడు. ఆ ఇల్లాలు ఉత్తరాల ఫైలంతా వెదికి అతికష్టం మీద సుబ్రమణ్యం అడ్రసు తీసిచ్చింది. సంబరపడి పోయాడు, రామారావ్.

వాయువేగంతో రైల్వేస్టేషన్‌కి వెళ్ళిపోయాడు!

'ఢిల్లీకి మన ఊరినుండి డైరెక్టుగా ట్రైన్ లేదు. కాజీపేటనుంచి రిజర్వేషన్ చేయించాలి. టెలిగ్రాం కన్ఫర్మేషన్ వస్తేగానీ ... ఖాయంగా రిజర్వేషన్ దొరికిందీ లేందీ చెప్పలేం. కాబట్టి, ఇప్పటికిప్పుడు టిక్కెట్లు దొరకవు. పదిరోజులాగాలి!'

'సరే'ననక తప్పలేదు రామారావుకి. కొంచెం నీరసపడ్డాడు. నెలరోజుల శలవులో పదిరోజులు ఉన్న ఊళ్ళోనే గడపాలనీ ... హాయిగా నెల్లాళ్ళపాటు ఢిల్లీ అంతా గాలించదల్చుకున్న ప్రోగ్రాం రానుపోను ప్రయాణ సమయం తీసేస్తే పదిహేనురోజులకే పరిమితమౌతోందని మరింత దిగులుపడ్డాడు.

స్టేషన్లో కూర్చునే ఉత్తరం రాసేడు తోడల్లుడికి. వారం పదిరోజుల్లో బయల్దేరి వస్తున్నట్టూ ... వచ్చేముందు టెలిగ్రామ్ ఇచ్చే బయల్దేరేటట్టూ! అన్యధాభావించక తను ఢిల్లీలో ఉండే పదిహేనిరవై రోజుల్లో కనీసం ఓ వారం రోజులైనా తనకూడా ఉండి ... చూడాల్సినవన్నీ చూపించమనీ ... అకౌంట్లో శలవు ఆర్నెల్లుంది కాబట్టి ... అవసరం అయి ఇంకా చూడాల్సి ఉంటే తను శలవు పొడిగించే అవకాశం ఉందని కూడా రాసేడు.

'ఢిల్లీలో చలెక్కువట. పిల్లలకి బూట్లు మేజోళ్ళూకొనాలి. మరోరెండు రగ్గులైనాకొంటే గానీసరిపోయేట్టులేవు. ఆడపిల్లలిద్దరికీ అద్దాల పరికిణీలుకొనాలనుకుంది మా అక్కయ్యక్రిందటిసారి. టైమ్ చాలక అది వీలవలేదప్పుడు — వాళ్ళ పిల్లలకవి రెండూ కొనుక్కెళ్తే బాగుంటుంది!" రామారావు భార్య చిన్న ఇండెంటు పెట్టింది.


"మన పిల్లలకి బూట్లూ, మేజోళ్ళూ అన్నావు, బావుంది. కొంటాను — రగ్గులు దండగ — మనకి చలికాలమే లేదు. తరవాతవన్నీ అటకెక్కించాలి. కాబట్టి, ఎలాగో సర్దుకుపోవాం, తెల్సిందా! ఇహ, మీ అక్కయ్య పిల్లలకి పరికిణీలు! వాళ్ళు ఇప్పుడెంతెంత సైజుల్లో ఉన్నారో మనకి తెలీదు. తీసుకెళ్ళినవి సరిపోకపోతే పేచీ! అందుకని, అక్కడికెళ్ళిన తరవాత ఏదేసి రూపాయలిచ్చేదాం, వాళ్ళే కొనుక్కుంటారు —" రామారావ్ నిర్ణయం తీసుకుంటే దాంట్లో మళ్ళీ మార్పన్నది ఉండదని అతని భార్యకి తెలుసు. అందుకే, మళ్ళీ మాట్లాడ లేదా ఇల్లాలు!

ఆరు రోజులు గడిచిపోయాయి!

* * *

రామారావ్‌గారూ!

బొంబాయిలో ఉన్నాం... వచ్చేరుకాదు మీరు!



ఆ తరవాత కలకత్తాకి మారి రెండేళ్ళున్నామా — ఇదిగో అదిగో అనడమేగాని, వచ్చింది లేదు. ఇప్పుడు ఢిల్లీ చేరి మూడేళ్ళౌతోంది. అంటే... ? మరో ఆర్నెల్లలో మకాం ఎత్తేసే పైమన్నమాట ! కనీసం ఇప్పుడైనా దయతలిచారు, మామీద. చాలా చాల థాంక్స్ ! తప్పకుండా మీరూ..., మరదలూ, పిల్లలూ అంతా వచ్చి మాతో గడిపి మమ్మల్ని ఆనందపర్చాలనీ నా ఆకాంక్ష. మీకోసం ఎదురు చూస్తుంటాము, తప్పకుండా రండి — యు ఆర్ మోస్ట్ వెల్‌కమ్ ! ఆ... అన్నట్టు 'వెల్‌కమ్' అంటే జ్ఞాపకం వచ్చింది... మీ రాకకోసం ఎదురు చూసే, ప్లస్ మీకు స్వాగతం పలికే మరో వ్యక్తి గురించి రాయడం మర్చిపోయాను — 'బాబూసింగ్' అని ఆయన నా కొలీగ్. మాటల్లో మీ గురించి ప్రస్తావన వచ్చినప్పుడల్లా ఆసక్తిగా అడుగుతుంటాడు. ప్రవాసాంధ్రుడిగా ఉండాల్సొచ్చినా బాబూసింగ్ కంపెనీలో నేనెంతో రిలాక్సవుతుంటాను. సాంప్రదాయాల్లో... ఆచార వ్యవహారాల్లో... నిజానికి ఎంతో తేడా ఉండాల్సిన పరిస్థితే అయినా బాబూసింగ్ అలా ఉండడు. అందర్లో కలిసిపోతాడు. మనతో ఉన్నప్పుడు మనలాగానే ఉంటాడు. బాబూసింగ్ చరిత్రాత్మకమైన మన ప్రాంతాలు చూడాలనీ... విశేషాలు తెల్సుకోవాలనీ, ఉబలాటంలో ఉన్నాడు. ఆంధ్రదేశ వైభవం గురించి చాలసార్లు ప్రస్తావించాడు.

'నేనీసారి ఆంధ్రాకివెళ్తున్నప్పుడు తీసికెళ్తాన'ని అతగాడికి హామీ ఇచ్చినా ... ఇంతలో వచ్చేట్టులేను. ఆర్నెల్లలో ఢిల్లీ వదిలేసి కోయంబత్తూరు వెళ్ళిపోవాలి ! బాబూసింగ్ కూడా వెళ్ళిపోవచ్చు ఈ లోపల !

సమయానికి దేవుళ్ళాగా కనిపించారు !

'మీ తిరుగు ప్రయాణంలో మీతో కలిసి ఆంధ్రావస్తాడు, బాబూసింగ్.

అరసవిల్లిలో సూర్యనారాయణమూర్తినీ ... శ్రీకూర్మం కూర్మావతారాన్నీ ... సింహాచలం లక్ష్మీనృసింహుడ్నీ...అన్నవరం సత్యనారాయణున్నీ, ద్వారకా తిరుమల వెంకటేశ్వరుడ్నీ ... బెజవాడ కనకదుర్గనీ ... శ్రీశైలం మల్లిఖార్జునుడ్నీ ... భద్రాచలం శ్రీరామచంద్రుడ్నీ ... తిరుపతిలో వెంకన్ననీ ... మంత్రాలయంలో రాఘవేంద్రుడ్నీ ... బందర్లో పాండురంగడ్నీ ... ద్రాక్షారామంలో భీమేశ్వరుడ్నీ చూపించగలరని నాకు తెలుసు !

కానీ, బాబూసింగ్ పుస్తకాల్లోచదివి విశిష్టత తెల్సుకున్నవీ ... మిత్రులద్వారా విని అభిలాష పెంచుకున్ననీ మరికొన్ని ప్రదేశాలున్నాయట. ఎలాగో సాయం పట్టండి. 'అలనాటి చక్రవర్తుల కీర్తి ప్రతీకలుగా ... భక్తిశ్రద్ధలకి తార్కాణంగా మిగిలిపోయిన ప్రశస్త దేవాలయాలెన్నో గొల్లల మామిడాడలో ఉన్నాయటగా ... లెక్కకి కోటి లింగాలూ కనపడకపోయినా ... ఆ అనుభూతిని కలిగించే కోటిపల్లి రేవు చూడదగ్గదిటగా మణ్యంజీ!'

ఏంవిటో బాబూసింగ్ పిచ్చిగా అడుగుతున్నాడు గానీ ... వేరే వేస్టు కాబట్టి, ద్రాక్షారామం వెళ్ళినప్పుడే ఈ రెండూ చుట్టించెయ్యండి !

'సుమారు నలభై అడుగుల ఎత్తులో ఉండి... భూత, ప్రేత పిశాచాలన్నిటినీ నమిలి మింగేసే ఉగ్రస్వరూపంతో ఆంజనేయుడు పొన్నూర్లో ఉన్నాడు. అక్కడే భావన్నారాయణుడూ, గరుత్మంతుడు కూడా ఉన్నారు — చూడాలి' బాబూసింగ్‌లో అన్నీ చిన్నపిల్లాడి లక్షణాలు—తిరుపతి కెళ్తున్నప్పుడు దింపెయ్యండి గురడ్ని పొన్నూరులో! విడిగా వెళ్ళక్కర్లేదు. తిరుపతి నుంచి హైదరాబాదొస్తున్నప్పుడు మహానంది తగుల్తుంది కాబట్టి ఆ ముచ్చటా తీర్చండి ! 'ఏడడుగుల లోతు కొలనులో సూది పడేస్తే కనిపించే స్వచ్ఛమైన నీళ్ళుటగా మణ్యంజీ ... నే తప్పకుండా చూడాలి !' ఒక్కటే ఉబలాటం బాబూసింగ్‌ది.

హైదరాబాద్‌లో గోల్కొండ కోట... చార్మినార్, మ్యూజియం, ఫలక్‌నామా పేలస్సూ... జూలాజికల్ పార్కూ, అసెంబ్లీ, పబ్లిగ్గార్డెన్సూ... బిర్లా వెంకటేశ్వరుడి గుడీ .. పాపం గురుడివే కోరుకున్నాడు. అక్కడికి వెళ్ళిన తరువాత ఇంకా ముచ్చటపడ్డా మీరీజీగా ఏర్పాటు చేసెయ్యగలరుగా... సిటీ టూర్ రెండు టిక్కెట్లు కొనేస్తే సరిపోతుంది కాబట్టి !

యాదగిరిగుట్టకి వెళ్తారు—ఓకే ! దాంతోపాటు వరంగల్‌కి తీసికెళ్ళి పుణ్యం కట్టుకున్నారంటే... వెయ్యి స్తంభాల గుడీ, కాకతీయ శిధిలాలూ, రామప్పగుడీ... పాకాల చెరువూ చూసేస్తాడు, పనిలో పనిగా !

కేవలం పుణ్యక్షేత్రాలూ... చారిత్రాత్మకమైన ప్రదేశాలే చూడాలని ఉవ్విళ్ళూరుతున్నాడు కాబట్టి... టూకీగా ఇలా చూపించెయ్యండి ! - అలాగాక, మిగతావికూడా చూస్తానంటే సింహాచలం వెళ్ళినప్పుడే వైజాగ్‌లో మకాం పెట్టేసి... షిప్ యార్డూ... పోర్టూ, లైట్‌హౌసూ, ఔటర్ హార్బరూ... అరకులోయా చూపించెయ్యండి —

అలాగే, కోనసీమ వైభవం అని ఉవ్విళ్ళూరితే... ద్రాక్షారామ నుంచి అమలాపురం దారి పట్టించి, ఆ సరదా కూడా తీర్చేస్తారని నాకు నమ్మకం ఉంది. అయినా — ఈ విషయాలన్నీ మీరొచ్చినప్పుడు మాట్లాడుకోవచ్చుగా ... మీ టైమెందుకు వేస్టు చెయ్యడం, పోది రాసి ? మీరూ, పిల్లలూ వెంటనే బయల్దేరి రండి — మీ టెలిగ్రాం చూసుకుని నేనూ, బాబూసింగూ స్టేషన్‌కి వస్తాము. మరి శలవా ?

మీ తోడల్లుడు,
సుబ్రమణ్యం.

* * *

"ఏమయ్యా రామారావూ ! తోడల్లుడ్ని అర్జెంటుగా చూడాలని శలవు పెట్టేవు. టిక్కెట్లు కూడా కొన్నావులా ఉంది —"

"అవునండీ దేనికైనా ప్రాప్తం ఉండొద్దూ ? మా తోడల్లుడు ఉన్నట్టుండి ఫారి నెళ్ళిపోయాడు, ఫేమిలీతోసహా !"

"అయితే, శలవు రద్దు చేసుకుని డ్యూటీలో జాయినైపోతున్నావన్నమాట ! పోన్లే, కొన్నాళ్ళాగి వెళ్ళిరా !"

"మళ్ళీ ఇప్పట్లో రారండీ ! కనీసం నాలుగైదేళ్ళైనా పడ్తుంది !"

"సరే .. శలవు రద్దుచేస్తున్నానులే ! ఇవాళే డ్యూటీలో జాయినైపో !"

"అలాగే సార్ !"

* * *

"మిమ్మల్నిందర్నీ ఇప్పట్లో చూసే అదృష్టం మాకు లేనట్టుంది. దేనికైనా ప్రాప్తముండాలి కదా ! ఆఫీసుకి ఆడిటర్లు ఇప్పుడే తగలడాలా ... ? మేమంతా గొప్పగా డిసప్పాయింటయ్యాం ! అందరికన్నా ముఖ్యంగా బాబూసింగు !

స్వాగతం !

మీ కోసం ఆశతో ఎదురు చూస్తుంటాము. ముఖ్యంగా, మీరెప్పుడు ఢిల్లీ వస్తారా అని వెయ్యి కళ్ళతో బాబూసింగ్ ఎదురుచూస్తూనేఉంటాడు— తప్పకుండా వస్తారు కదూ !

సుస్వాగతం !!

— సుబ్రమణ్యం

* * *

"ఏమిటయ్యా ... రామారావ్, ఆంధ్రప్రదేశ్ మ్యాపుని అంత తీక్షణంగా పరిశీలిస్తున్నావు ! ఏదైనా రిసెర్చా ... ?" ఆసక్తిగా అడిగేడు సెక్షన్ హెడ్డు.

"కాదండీ ... పుణ్యక్షేత్రాలూ — విహార స్థలాలూ — చారిత్రాత్మకమైన ప్రదేశాలూ ... పారిశ్రామిక ప్రదేశాలూ, ఇన్వేద్వేయి, ఐదోక్లాసు చదివే మా అమ్మాయి సిలబస్‌లో — పరువుపోతోందంటే నమ్మండి; ఇవన్నీ ఎక్కడెక్కడున్నాయో నాకే తెలీదు.

'ఎక్కడున్నాయి నాన్నా' అని మా అమ్మాయి అడుగుతుంటే ... దడొచ్చేస్తోంది, నాకు !

"అందుకని ... ?"

"దానికి పాఠం చెప్పడానికి నేను తయారౌతున్నాను, అంతే ! అంతేసార్ ... !" ★

ప్రశ్నావళి

కె. రామలక్ష్మి

విజేంద్ర — ఆదోని

సెన్సారు బోర్డులో యింకెవరైనా మహిళా మెంబర్లు ఉన్నారా ?

★ చాలామంది వుంటారు.

మెంబర్లు మారుతూ వుంటారా ?

★ రెండేళ్ల కొకసారి. అసలు ఏటా మార్చినా మంచిదేనని నా అభిప్రాయం.

యు. కె. ఎస్. — కల్లువాయి

కోపంవస్తే ఏ పనీ చేయకూడదంటారు. ఎందుకు ?

★ కోపంతో చేసే పనిలో — న్యాయం వుండదు కనుక.

యు. యు. యు. — ఎమ్మిగనూరు

రచయితలకు మూడు రకాల కష్టాలున్నాయని అన్నారొక కవిగారు. అచ్చుకి యోగ్యమైన రచన చేయడం, యోగ్యుడైన ప్రచురణకర్త లభించడం, ఆలోచించకల పాఠకులు దొరకడం. మీకూ యీ కష్టాలు ఎదురయ్యాయా ?

★ లేదు. రైట్ టు ఆర్డర్ — జర్నలిస్టుని కదా. ప్రచురింప తగినదే రాయడం, ప్రచురణకర్త అడిగినది రాయడం — చదివేవాళ్లేమన్నా పడడం — జర్నలిస్టులకి అలవాటే.

వై. హెచ్. యస్. ఆర్. — డోర్నకల్

ప్రస్తుతం కొన్ని వార పత్రికలలో రచయిత పేరుని సస్పెన్సులో వుంచి సీరియల్స్ ప్రచురిస్తున్నారు. కామెంట్ ?

★ ఆ సస్పెన్సులోనైనా చదువుతారనీ, రచయితకి ప్రమాదం వుండదనీ — ఏమో ?

వీర్ — సామర్లకోట

నేడు ఎందరో యువతీ యువకులు ప్రేమలు ఫలించక ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. కారణం— వరకట్నమా ? బూజుపట్టిన సంఘమా ? కుళ్లిన కులవ్యవస్థా ? ధనదాహం పెరిగిన పెద్దమనుషులా?

★ ఎందుకంత ఆవేశం ?! పిరికివాళ్లు ప్రేమించుకోడం దండగ. వారు ఎవరిమీదా దోషం మోపక్కరలేదు. ఆర్థికంగా స్వంత కాళ్లమీద నిలబడలేని ప్రేమికులు — ఎలా బ్రతుకుదామని ? ఎవరిమీద ఆధారపడదామని ?...ప్రేమించుకొందుకు ఇంగితం అక్కరలేకపోయినా — బ్రతకడానికి చాలా అవసరం ... హైస్కూళ్ల దాటని ప్రేమకధల సినిమాలు చూసి — అదే నిజం అనుకొని — తప్పు దారి పట్టడం — నిజంగా శోచనీయమైన విషయం. ప్రేమ మనుషులని గాలిలో తేల్చేసినా — కాళ్ల నేల నానివుండేలా చూసుకోవాలి. అందుకు ప్రయత్నం చెయ్యాలి. అప్పుడే ప్రేమలు ఫలిస్తాయి.

సిహెచ్. సిహెచ్. — గణపవరం

తల్లి ప్రేమ గొప్పదా ? తండ్రి ప్రేమ గొప్పదా ? పిల్లలయందు తల్లి బాధ్యత ఎక్కువా ? తండ్రి బాధ్యత ఎక్కువా ?

★ తల్లీతండ్రీ అన్నారు. పిల్లల బాధ్యతలు యిద్దరూ సమానంగా పంచుకున్నప్పుడే — పిల్లలు— మానసికంగా కూడా ఆరోగ్యకరంగా పెరుగుతారు.

వి. కె. వి. — విజయవాడ

ఒక చెట్టుకు కాసిన కాయలన్ని ఒకేలా వుంటాయి. ఒక చెట్టుకి పూసిన పూలన్నీ ఒకేలా వుంటాయి. కాని ఒకే తల్లికి పుట్టినవారిలో బుద్ధులు వేర్వేరుగా వుంటాయి. చిత్రంగా లేదూ ?

★ ముందు మీ సూత్రం విచిత్రంగా వుంది నాకు. ఒకే చెట్టు కాయలూ, ఒకే చెట్టు పూవులూ అన్ని ఒకేలా వుంటాయా ?! మనిషికి వారసత్వం అనేది — మహా వింతైనది. ఏ లక్షణాలు ఎవరిలో ఎందుకంత మాత్రంగా పూర్వ తరాలనుండి వస్తాయో — అదీ చిత్రం అయిన విషయం.

కె. ఐ. ఆర్. — పలాస

నా వద్ద కొంతమంది స్నేహితులుగా నటించి, వెనుక గోతులుతీసి నన్ను దింపేయాలని చూస్తుంటారు ?

★ అది వారిలో మీకున్న గుడ్డినమ్మకం వల్ల జరుగుతుంది. అంతే !

శేఖర్ — తిరుపతి


ఒక స్త్రీవల్ల స్వర్ణలంక నాశనమైపోయింది. ఎన్నెన్నో రాజ్యాలు నాశనం అయ్యాయి. స్త్రీ ఎంత ప్రయోజనకారి ?


★ మరిచిపోకండి — ప్రతి స్త్రీ వెనుకా కూడా ఓ పురుషుడు వుంటాడు. నాశనానికి కారణం ఒక్క స్త్రీయే అయివుంటే — మనకి నాగరికత మిగిలి వుండేదికాదు !

పి. ఆర్. ఆర్. — కరీంనగరు

పేదవాడు ఏమి కోరుతాడు ?

★ పెన్నిధి ! సహజమే కదా. ★






ఈ రెండిటినీ ఇస్తుంది గోల్డ్-
కమ్మదనం మరియు సంతృప్తి
EXPORT QUALITY
CHARMINAR
GOLD
FILTER
గోల్డ్
దీనికి సాటి మరొకటి లేదు.

సీరియల్

కాలం కరిగాక

వలివేటి నాగచంద్రావతి

(గత సంచిక తరువాయి)

కేశవరావుగారు మంచిమనిషి. సిరితెచ్చిన అహంకారంగానీ, ఐశ్వర్యం అబ్బిన ఆర్భాటంగానీ ఆయన వద్ద కలికానిక్కూడా కనిపించదు. మితభాషి అయినా మాట్లాడే కొద్దిమాటల్లోనూ సౌమ్యతా, నిజాయితీ తొంగి చూస్తుంటాయి. ఎదుటిమనిషిలో ఆయనపట్ల నమ్మకమూ, స్నేహభావమూ ఇట్టే కలుగుతాయి.

కేశవరావుగారి కలప అడితీ ఆ వూరిలో అడితీ లన్నిటికన్నా పెద్దది. కొన్నేళ్లతో ప్రారంభించిన ఆ వ్యాపారం దినదినాభివృద్ధై ప్రస్తుతం కొన్ని లక్షలమీద నడుస్తోంది.

ఆ అడితీలో దొరికే మంచి కలప చుట్టుపక్కల మరేవూళ్లోనూ దొరకదని పేరుపడ్డది.

కొనుగోలియి వచ్చే కలపని దింపుకునేవాళ్ళూ, అమ్మకమయిన సరుకు లారీ కెత్తించేవాళ్ళూ, కోతకోసేవాళ్ళూ, వరసగా పేర్చేవాళ్ళూ, తెల్లవారిన దగ్గర్నించీ రాత్రి పదిగంటలదాకా కూలీల కేకలూ హడావిడితో మహ కోలాహలంగా ఉంటుందక్కడ.

అడితీలోనే ఓ పక్కగా వ్యాపార విషయాలు చూచుకుందుకు రెండు గదుల డాబా వేయించేరు కేశవరావుగారు.

ముందు గదిలో పెద్దటేబిలూ, చుట్టూతా కుర్చీలూ వున్నాయి. కేశవరావుగారికి ప్రత్యేకం కుషన్ సీటున్న రివాల్వింగ్ ఛైర్ వున్నది. గదిలో రెండు ఉషా పెడస్టల్ ఫ్యాన్లూ, ఫోనూ కూడా వున్నాయి.

వ్యాపారానికి సంబంధించిన లావాదేవీల కాగితాలన్నీ ఓ గాడ్రెజ్ బీరువాలో భద్రపరచబడి అక్కడే వుంటాయి. అక్కడ కూర్చునే ఇద్దరు గుమాస్తాలు లెఖ్ఖా డొక్కా చూసుకుంటుంటారు.

తనని కలవటానికి వచ్చేవాళ్లతో ఆయన మాట్లాడేదీ కూడా అక్కడే. వెనక గది ఆయన అప్పుడప్పుడూ విశ్రాంతి తీసుకోడానికి ఉపయోగ పడుతూంటుంది.

ఆ వేళ కేశవరావుగారు అడితీకి వచ్చి గంట దాటింది. కొనుగోలుదారుల రద్దీ ఇంకా అందుకో లేదు. నిన్నటిదినం దిగుమతైన కలప వివరాలు గుమాస్తాలను వాకబుచేసి కనుక్కుంటూ కాలక్షేపం చేస్తున్నారు కేశవరావుగారు.

ఆ సమయంలో స్ప్రింగ్ డోర్ తెరుచుకుని లోపలికి అడుగుపెట్టాడు రంగనాథం బెరుకుగా చూస్తూ.

తలెత్తి ఆయన్ని చూసిన కేశవరావుగారు లోపల ఆశ్చర్యపడినా పైకి పొక్కకుండా "రండ"ని ఆహ్వానించారు సాదరంగా.

ఆయన చూపించిన కుర్చీలో కూర్చుని ముచ్చెమటలు పోస్తున్న మొహాన్ని కండువాతో అద్దుకుంటూ కేశవరావుగారి వంక చూశాడు రంగనాథం.

ఆ చూపులో 'నీవే దిక్కన్న' దీనత కనిపించింది కేశవరావుగారికి.

క్షణ క్షణం కుర్చీలో ముడుచుకుపోతున్న ఆయన్ని చూస్తుంటే గొప్ప అనర్థమే సంభవించి వుండాలనిపించింది.

తనే సంభాషణ ఎత్తుకోకపోతే ఆయన పెదవి విప్పలేడనిపించి, "ఏమండీ... ఇక్కడిదాకా వచ్చారు? ఇప్పటిదాకా ఇంట్లోనే వున్నానే ?" అన్నారు కంఠ స్వరంతో ఉత్కంఠ బైటపడనీకుండా జాగర్త పడుతూ.

"ఆ...ఆ... మరె...మరే...మరేంలేదండీ — అహ మీతో మాట్లాడాలనీ..." అన్నారు రంగనాథం గారు తడబడిపోతూ.

గంట క్రితం వరకూ తను ఇంట్లోనే వున్నాడు. ఏదైనా మాట్లాడాలిసి వస్తే అక్కడే మాట్లా డొచ్చునే ? ఇంత దూరం రావటమెందుకూ — ? కనీసం మధ్యాహ్నం భోజనానికి తను వచ్చేదాకానన్నా ఆగలేకపోయాడంటే ఏదో బలమైన కారణమే ఉండి ఉండాలనుకున్నారు కేశవరావుగారు.

రంగనాథంగారి ఇప్పటి స్థితిగతులతోపాటు, పూర్వపు ఔన్నత్యమూ, ఎరుగునాయన. ఓడల్ని బళ్ళగానూ, బళ్లను ఓడలుగానూ మార్చే కాలగతికి అచ్చెరువుపడుతూ, దురదృష్టం కాటేసిన రంగనాథంగారంటే అదో విధమైన సానుభూతిని మనస్సులో నింపుకున్నారు ముందునించీ.

దానాదీనా ఆ కుటుంబమంటే అంతకు కొంత మర్యాదా, గౌరవమూ ఏర్పడినయ్యాయనకి. కారణం — తమ ఇంట చేరినప్పటినించీ వారి సౌమ్య ప్రవర్తనా, కలుపుగోలుతనమూ, ఎవరు వారికి సాయపడే గుణాల్నీ స్వయంగా అనుభవపూర్వకంగా తెలుసుకున్నాడాయన.

అంచేత ఆయన ఈరోజు తనని ఏ సహాయం కోరినా కాదనగూడదనుకుంటూ,

"చెప్పండి." అన్నారు దయగా.

చెప్పబోయి, హటాత్తుగా ఆగి తమవంకే చూస్తున్న గుమాస్తాల వంక ఇబ్బందిగా చూశారు రంగనాథంగారు.

ఆయన తమకేసి అభ్యంతరంగా చూడగానే చూపు వద్దు పుస్తకాలవంక మరల్చి కలాలు చకచకా కదిలించసాగారు వాళ్లు కుతూహలాన్ని అణుచుకుంటూ.

రంగనాథంగారి సంకోచాన్ని గ్రహించుకున్న కేశవరావుగారు, "పదండి. మనమా లోపలి గదిలో కూర్చుని మాట్లాడుకుందాం." అంటూ లేచారు.

వెనక గది ఆఫీసు గదిలా కాక చాలామటుకు ఖాళీగా నీటుగా వుంది. కిటికీల దగ్గరగా వేసిన గాడ్రెజ్ ఇనప మంచంమీద యూఫోమ్ బెడ్డూ, పైన అందమైన బొంబే డయింగ్ దుప్పటీ, గోడకి ఆనించిపెట్టిన రెండు గాడ్రెజ్ పడక కుర్చీలు తప్ప మరేమీ లేవక్కడ.

కేశవరావుగారు పడకకుర్చీ ఒకటి వాల్చి సీలింగ్ ఫ్యాన్ స్విచ్ నొక్కారు.

సీలింగ్ ఫాన్ గిర్రున తిరుగుతూ గదిని చల్లని గాలితో నింపేస్తున్నా వచ్చే ముందు పట్టిన చెమటలు ఆరనేలేదు రంగనాథంగారికి. విశ్రాంతిగా వాలాలసిన పడక కుర్చీలో ఆనుకోడానికి లేని బల్లమీద కూర్చునట్టు నిటారుగా కూర్చున్నారు.

కూర్చోగానే తిన్నగా వచ్చిన పని బయటపెట్టి, అసలు రంగంలోకి జొరబడేందుకు తగిన మాటలు దొరక్క గది నలుమూలలా పోయినవస్తువేదో వెతుక్కుంటున్నట్టు చూపులు తిప్పుతూ తాత్సారం చేస్తున్నారు రంగనాథంగారు.

ఆయన అవస్థ గమనించి స్తిమితపడేందుకు కొంత వ్యవధి ఇవ్వదలిచి, కిటికీ తెరలు సరిజేస్తూనూ, దుప్పటి దులిపేస్తూనూ, తలగడలు సద్దుతూనూ తానూ కొంత సమయం గడిపేశారు కేశవరావుగారు.

ఆ తరవాత మంచంమీద కూర్చుంటూ, "ఊ — చెప్పండి" అన్నారు సౌమ్యంగా.

ఆయనకేసి ఓ పిచ్చిచూపు చూసి ఓ గుటక వేశారు రంగనాథంగారు. ఈ సరసత్వమంతా అసలు సంగతి బయటపడ్డాక ఎంతవరకూ 'నిలుస్తుందా అన్న సందేహం అప్పుడే పురుగులా తొలిచటం మొదలుపెట్టిందాయన్ని.

జరిగిన కథ — 2 : కలపవ్యాపారంమీద రెండు చేతులా సంపాదిస్తున్న కేశవరావ్, కామేశ్వరమ్మగార్ల ఏకైక పుత్రుడు మురళి — హైస్కూలు మాస్టారుగా రిటైరయి, వున్న ఆస్తినంతా తెగనమ్మి ముగ్గురు కూతుళ్ల పెళ్లిళ్లు చేసేసి, కేశవరావ్ అవుట్ హౌస్‌లో అద్దెకి దిగిన రంగనాథం, రాజ్యలక్ష్మమ్మగార్ల ఆఖరి సంతానం మీనాక్షిని మాయమాటలతో మోసపుచ్చి తన కోర్కెను తీర్చుకొంటాడు మురళి. కామేశ్వరమ్మకు ఆడపిల్ల పుడుతుంది. మీనాక్షి గర్భవతి అవుతుంది. మురళి కనిపించకుండా తప్పించుకు తిరుగుతుంటాడు. ఆతని తల్లితో ఈ విషయాన్ని రాజ్యలక్ష్మి చెప్పగా, ఆమె వీళ్లమీదే అపనిందలు వేస్తుంది. రంగనాథం కేశవరావ్ దగ్గరకు వెళతాడు.

ఆ క్షణంలో ఆయనకేమనిపించిందంటే, 'తన ఈ రాక అపాపిష్టి విషయం ప్రస్తావించి ప్రాధేయ పడ్డానికికాక ఏ కలప విషయమో ఆయన సలహా సంప్రదింపుల కోసం వచ్చినట్టయితే ఎంత బాగుండునో కదా !' అని.

ఈ సందర్భాన్ని అల్లామార్చగలిగే శక్తి తను నమ్మిన ఏ దేవతకీ లేకపోయింది గదా అని విచారిస్తూ పెదాలు తడుపుకున్నారు.

రంగనాధంగారికేసే ఇక ప్రారంభించండన్నట్టు చూస్తున్నారు కేశవరావుగారు. చల్లకొచ్చి ముంతను దాచటం ఎంతసేపు ? బితుకూ బితుకూ చూస్తూ ఆరంభించారు రంగనాధంగారు.

"అమ్మాయి విషయం మీకు తెలిసే వుంటుందనుకుంటాను. బహుశా వదినగారు చెప్పేవుంటారు" అన్నారు తప్పంతా తనదే అన్నట్టు తలవంచుకుంటూ.

కేశవరావుగారి నొసలు ముడుచుకున్నాయి. "లేదు - ఏమీ చెప్పలేదే ?" అన్నారు తెల్లబోతూ.

'కామేశ్వరమ్మ భర్తదాకా కూడా రానివ్వలేదన్న మాట కొడుకు ప్రయోజకత్వాన్ని!' పేలవంగా నవ్వుకున్నారు రంగనాధంగారు.

ధైర్యం తెచ్చుకుని, "నేను చెప్పబోయే విషయాలు తమరు సావధానంగానూ, సానుభూతితోనూ వినాలని నా మనవి" సాభిప్రాయంగా ఒకసారి కేశవరావుగారి వంక చూసి గొంతు సవరించుకొని తిరిగి ప్రారంభించేరు రంగనాధంగారు— "కల్యాణ తిలకం దిద్దకమునుపే నా బిడ్డ తల్లి కాబోతున్నది. దానికి కర్త మీ మురళీ అని తెలిసింది. ఈ దారుణానికి సాక్షులు కూడా వారిద్దరే.

వివాహ ముద్రపడని కన్య, మాతృత్వం ధరించడాన్ని మన సమాజమెంత ఘోరాపరాధంగా తలుస్తుందో, ఆ కన్య జీవితాన్ని ఎన్ని ఇక్కట్లపాలు చేస్తుందో కూడా తమవంటి పెద్దలకు చెప్పనవసరం లేదు.

స్త్రీ పురుషులిరువురూ ఏకమై చేసిన నేరమే అయినా ప్రకృతి ఒక్క స్త్రీకి మాత్రమే విధిస్తుంది శిక్ష ! అది తెలుసుకుని స్త్రీయే తన కాలు జారనివ్వక తన్నితాను అదుపులో వుంచుకొని జాగ్రత్త పడటం అవసరం — కాదనను. ఆ నిగ్రహం నా కుమార్తె యందు లోపించడం వల్లనే ఈ రోజున నేను మీ ముందు తల ఎత్తలేకపోతున్నాను.

దోసిలి ఒగ్గి వేడుకుంటున్నాను కేశవరావుగారూ! దోషం ఒక్క నా బిడ్డదే అని కానీ, మీ కుమారునిదే అని కానీ నేననను. తప్పు ఇద్దరిదీ అని ధర్మం తెలిసిన మీకుతెలుసు. మీరిప్పుడు వాళ్ళతొందరపాటుని క్షమించకపోతే శిక్ష ఒక్క నా బిడ్డ పరమే అవుతుంది. అరిటాకులాంటి నా బిడ్డ బ్రతుకు చిరక్కుండా కాపాడాలి మీరు. మంచి చెడుల తారతమ్యం తెలిసిన వారు తమరు. మీ చేతులమీదుగా వారి వివాహం జరిపిస్తారనే కొండంత ఆశతో వచ్చాను నేను. కాదని మా గుండెలు వ్రక్కలు చేయకండి." హృదయం ద్రవీభూతమయ్యేలా అర్థించేదు రంగనాధంగారు.

నిర్ఘాంతపోయారు కేశవరావుగారు. కానీ వివారించి ఆలోచిస్తే రంగనాధంగారి పలుకులు విశ్వసించకపోడానికి ఏ ఆస్కారం కనబడలేదు.

కొడుకు కాలేజీ విద్యార్థినుల వెంటబడి వేధించుకు తింటున్న ఉదంతాలు చూచాయగా వింటూనే ఉన్నాడాయన.

పెరట్లో మీనాక్షి కనబడినప్పుడల్లా అతగాడు సాగించే కొంటె వేష్టలు ఒకటి రెండు ఆయన కళ్ళబడకపోలేదు.

ఆ వికారాలూ, ఆ చిలిపితనమూ ఆ వయసుకి సహజం లెమ్మని ఉపేక్షించారు.

కాని ఇంత బరితెగించే వ్యవహారాలకి దిగుతాడని కల్లోగూడా ఊహించలేదు.

ఏది ఏమయినా ఓ ఆడపిల్ల జీవితం అధ్వాన్నం కాకుండా చూడటం తన బాధ్యత అని నిశ్చయించుకున్నాడాయన కపటంలేని మనస్సుతో.


"మీరేమీ గాభరా పడకండి. నేను అన్నీ కనుక్కుంటాను. మీ అమ్మాయి నేమాత్రం అన్యాయం జరగనివ్వను... సరా" దృఢంగా హామీ యిచ్చారు కేశవరావుగారు.


రంగనాధంగారి మొహం మబ్బులు వీడి తేటపడింది.

తన అభ్యర్థన వ్యర్థం కాలేదనే సంతోషంతో నిశ్చింతగా వెడుతూన్న రంగనాధంగారివేపు చూస్తూ భారంగా నిట్టూర్చారు కేశవరావుగారు.

* * *







అభయమిచ్చిన కేశవరావుగారు తన కర్తవ్యాన్ని మరిచిపోలేదు. రాత్రి భోజనాల దగ్గరే కదలేశారు కామేశ్వరమ్మని.

కామేశ్వరమ్మకీ విషయం ముందే తెలుసునని రంగనాథంగారి మాటలవల్ల గ్రహించారు. భార్య ఇంకా తనతో ఆ సంగతులు ప్రస్తావించకపోవటానికి కారణం – అతి గారాబంగా చూసుకునే కొడుకుని తనెక్కడ గట్టిగా మందలిస్తాడోనని భయపడి వుంటుందనీ, సావకాశంగా ఎప్పుడో తను ప్రసన్నంగా వుండే సమయం చూసి నెమ్మదిగా బయట పెట్టొచ్చునని ఆలస్యం చేసి వుండవచ్చుననీ అనుకున్నారు కేశవరావుగారు.

'కానీ ఇది జాగారం చేస్తూ నెమ్మదిగా తేల్చుకోవాలిసిన వ్యవహారమా – ? తొందర్లో ఒక ముహూర్తం చూసి ఆ నాలుగక్షింతలూ వేయకపోతే నలుగుర్లో ఎంత తలవంపులూ...? ముఖ్యంగా ఆలస్యం చేసేకొద్దీ ముందుకొచ్చే గర్భంతో ఆ అమ్మాయీ, దాన్ని దాయలేక ఆ ముసలి దంపతులు పడే పాట్లూ వేరే చెప్పాలా! వాళ్ళనలా అడకత్తెరలో బిగించి చోద్యం చూడ్డం భావ్యం కాదుకూడానూ.

తప్పు కనిపిస్తే చాలు – రేచుకుక్కల్లా వెంట తరిమే ఈ లోకుల దృష్టిలో పడకముందే, ఆ తతంగం ముగించెయ్యటం వాళ్ళకీ తమకీ గూడా మంచిది.' – ఇవీ ఆయన మంచి మనసులో మెదులుతున్న వూహలు.

కానీ కామేశ్వరమ్మ హృదయ గతాభిప్రాయం దీనికి పూర్తిగా విరుద్ధంగా వున్నది.

మొన్నటివరకూ ఆవిడ దృష్టిలో మురళి ఇంకా బాల్యం వీడని పసివాడే. ఆ మూఢాభిప్రాయంతోనే, అతడు ఆడపిల్లల్ని చెడగొట్టేటంత మొనగాడయినాడని రాజ్యలక్షమ్మ బయటపెట్టేసరికి ఓ పట్టాన నమ్మలేకపోయింది. కాగా, 'నిష్కారణంగా అన్నెం పున్నెం ఎరగని తన బిడ్డమీద అత్యాచారం చేశాడనే నింద మోపుతోందే' అన్న కసి గూడా రేగింది. ఆ దురాగ్రహంతోనే తన కొడుకు నిర్దోషిత్వంమీద తన గాఢ విశ్వాసాన్ని బహిర్గతం చేసి రాజ్యలక్షమ్మ నోరు నొక్కి పంపించింది

కాని తరవాత ఆవిడ మనసూ స్థిరంగా ఉండలేకపోయింది. అనేక రకాల ఆలోచనలతో చిత్రవిచిత్రంగా అయోమయంగా అల్లకల్లోలంగా

కాలం కరిచాక

అయిపోయింది ఆవిడ అంతరంగం.

మీనాక్షి సద్గుణాలు తను ఎరగనిదికాదు. రాజ్యలక్షమ్మ ఆ పిల్లను వీధి మొగం కూడా సరిగ్గా చూడనివ్వదు. ఇక ఆ అమ్మాయిని బుట్టలో వేసుకుని వంచన చేసేటంత వీలూసాలూ పై వాళ్ళకి చిక్కటం నమ్మశక్యంకాని మాట.

తామే కాకుండా చుట్టుపక్కల కాపురాలు చేసుకుంటున్న బోలెడు కుటుంబాల వాళ్ళున్నారు. ఇంతమంది కళ్ళుగప్పి మీనాక్షి బయట కాలక్షేపం చేసిరావాలన్నా, తమ పెరట్లోకి మరి ఒకరు రాకపోకలు సాగించాలన్నా దాదాపూ అసంభవమనే చెప్పాలి. మరి అట్లాంటప్పుడు రాజ్యలక్షమ్మ అభియోగం నమ్మాలిసే వుంటుంది. – కొడుకుని అనుమానించే ఆస్కారం కనిపించేసరికి కామేశ్వరమ్మ ఆలోచనలు పుటుక్కున తెగిపోయాయి. మురళిని సంశయించడానికి ఆవిడకు మతరామూ మనస్కరించలేదు.

ఏది ఏమయినా కొడుకు నోటివెంట "మీనాక్షికి నావల్ల అన్యాయం జరగలేద"ని అనిపించుకుని ఖరాగా రూఢి చేసుకుంటేనే తప్ప తనకీ సందిగ్ధం వదిలి ఆలజడి తొలగదనుకుంది.

కామేశ్వరమ్మ ఏ పని చేసినా ముందూ వెనకా అటూ ఇటూ పారజూచి మరీ ముందు కడుగేస్తుంది.

ఆ ముందు చూపుతోనే తాను కొడుకుతో అమీ తుమీ తేల్చుకుని ఓ నిర్ణయానికి వస్తేతప్ప ఈ సంగతి భర్త చెవిని వెయ్యటం మంచిది కాదనుకుంది.

ఆ రాత్రే భర్త నిద్రకొరిగాక మురళిని నిలదీసింది. ముందు తల్లి నోటంట మీనాక్షి ప్రసక్తి రాగానే క్షణం తబ్బిబ్బయ్యాడు. ఆపైన నిలదొక్కుకుని "అబ్బే నాకేం తెలియద"ని బుకాయించబోయాడు. కామేశ్వరమ్మ గట్టిగా రొక్కించేసరికి, "నిజమేనం"టూ తేలిపోయాడు. అతనికి తెలుసు – తల్లి దగ్గర ఒప్పుకుంటే శిక్ష తక్కువ పడుతుందని.

కామేశ్వరమ్మలో పాదుకున్న గుడ్డి నమ్మకాన్ని సమూలంగా పెరికివేశాడు మురళి.

హతాశురాలయింది కామేశ్వరమ్మ. ఈ చేదు నిజం వెల్లడయితే సాక్షాత్తూ తన పెనిమిటే మీనాక్షిని మురళికి కట్టబెడతాడు; తప్పదు.

'మరి ఇన్నాళ్ళూ తను మురళి వివాహం చుట్టూతా పేర్చుకుంటున్న కోరికల మాటేమిటి?'

'ఈ అపాత్రుడిమీద ఎన్ని ఆశలు పెట్టుకున్నది తను! కుబేరులంతటి భాగ్యవంతుల పిల్లను కోడల్నిగా తెచ్చుకోవాలనీ, బంగారు పళ్ళెరంలో, వెండి చెంబుడు పన్నీరుతో తన కొడుకు కాళ్ళు వియ్యంకుడు కడుగుతోండగా చూడాలనీ, ఒంటెడు నగలూ, ఇంటెడు సామానుతో రంభలాంటి కోడలు తన గడప మెట్టాలనీ, తన అదృష్టానికి వూరు వూరంతా విడ్డూర పడిపోవాలనీ...ఇలా ఎన్నికలలు కన్నది తను.

ఈ ప్రబుద్ధుడు తలకు మాసిన వాళ్ళని చేరదీసి కొంపమీదికి తెస్తాడని ఎప్పుడయినా అనుకున్నదా? ఒక్క తప్పుడు పనితో వాటన్నిటి మీదా నీళ్ళు చల్లాడుకద!'

కామేశ్వరమ్మ ఇవన్నీ మురళి దగ్గర వెళ్ళబోసుకుని నెత్తీనోరూ మొత్తుకొంటూ, "ఏమి చూసి వలించేవురా ఆ పిల్లనీ – ? నట్టింట విస్తరేసి కడుపునిండా భోజనమన్న పెట్టలేని నిష్టదరిద్రులే – వాళ్ళు మా వియ్యాలవారని ఎట్లా చెప్పుకునేది?" అంటో లబలబలాడింది.

బిత్తరపోయాడు మురళి.

కళ్ళకు నదురుగా, చేతివాటుకు దగ్గరగా కనిపించేసరికి వలవిసిరేడు; గాలానికి తగులుకునే వరకి అందుబాటులో వున్నది కదా అని అనుభవించేడే కానీ ఆ తర్వాత ఆ పిల్లకేదో అవుతుందనీ, దానికి బాధ్యుడుగా తను నిలవాలిసొస్తుందనిగానీ, దానివల్ల తన బంగారు భవిష్యత్తుకేవేవో ఆటంకాలు కలుగుతాయనీ ... ఇన్ని ఊహించాడా అతను?

ఇప్పుడు తల్లి తను నష్టపడబోయేవన్నీ ఒక్కటొకటిగా ఏకరువు పెడుతూంటే తనదెంత తొందరపాటో తెలిసివచ్చి దివాలా తీసిన మొహం పెట్టాడు మురళి.

పైగా ఇప్పుడతనికి మీనాక్షిమీద పూర్తిగా మోజు తీరిపోయింది. ప్రస్తుతం అతని దృష్టంతా తన స్నేహితులు ఊరిస్తూ చెబుతోన్న మెడికల్ కాలేజీ విద్యార్థినులమీద వున్నది.

అంతేకాక చెట్టాపట్టాలేసుకుని నవ్వుతూ తుళ్ళుతూ తిరగాలిసిన ఈ వయసులో ఆకర్షణ తగ్గిన మీనాక్షిని కట్టుకుని అప్పుడే ఓ బిడ్డ తండ్రయిపోవడం, తన స్వీట్ డ్రీమ్స్‌కి గుదిబండను అంటగట్టి సముద్రంలో ఒదలటమేనని భావిస్తున్నాడతను.

కొత్త సంవత్సరానికి పాతకాలపు ఆయిల్-బౌండ్ డిస్టెంపరా?



బ్రిటిష్ పెయింట్స్ వైనల్ తెచ్చుకోండి మీ ఇంటి గోడల చేత ఉగాది శుభాకాంక్షలు పలికించండి

కొత్త సంవత్సరం, కొత్త ఇల్లు,
ఇంట్లోకి కొత్త పెళ్లికూతురు—
ఇన్ని కొత్త శుభ సందర్భాల్లో ఎవరైనా పాతకాలపు ఆయిల్-బౌండ్ డిస్టెంపర్ ఇష్టపడతారా? మీ ఇంటి గోడలకు వైనల్ వెయ్యండి అవి ఎలా జీవంతో కళకళలాడతాయో చూడండి.

వైనల్ మీ గోడల్లకు నున్నటి ఫినిష్ ఇస్తుంది, ఖరీదైనవిగా కన్పించేలా చేస్తుంది—మును పెన్నడూ లేనంతగా! వైనల్ వల్ల మరెన్నో ప్రత్యక్ష ప్రయోజనాలు కూడా—ఏ ఆయిల్-బౌండ్ డిస్టెంపరూ పోటీ పడలేనివి! ఇవన్నీ అదనపు ఖర్చేమీ లేకుండానే.



వైనల్‌ని ఏ ఆయిల్-బౌండ్ డిస్టెంపర్‌తోనైనా పోల్చి చూడండి ప్రతి విషయంలోనూ అతి శ్రేష్ఠమైనది వైనల్

	వైనల్	ఆయిల్ బౌండ్ డిస్టెంపర్
ఫినిష్	చక్కటి నున్నటి	బాగుండదు
ఆరడానికి పట్టే సమయం	4 గంటలు	12 గంటలు
వాసన	ఇంపైనది	భరించలేనిది
కడుక్కోవేందుకు	ఎంతో వీలైనది	వీలుగా వుండదు
రంగు నిలిచి వుండటం	దివ్యం	వెలవాలేదు
మన్నిక	ఎక్కువ	తక్కువ
వెయ్యటం	— తేడా లేదు —	

అన్నిటికీ మించిన విషయం 5 కిలోల ఆయిల్ బౌండ్ డిస్టెంపర్ కావలసివచ్చే విస్తీర్ణానికి కేవలం 2 లీటర్ల వైనల్ చాలు!

బ్రిటిష్ పెయింట్స్
వైనల్

ఆనందప్రదమైన తరుణంలో విశిష్టమైన పెయింట్

అందుకే, ''మరా పిల్లను పెళ్లాడుతావా?'' అని కామేశ్వరమ్మ నొక్కి అడిగేసరికి, గాభరాపడి, బిక్కమొహం వేసి, ''ఉహూ —'' అంటూ అడ్డంగా తలతిప్పాడు. ''తప్పించలేవా ?'' అన్నట్టు తల్లికేసి దీనంగా చూశేడు.

కామేశ్వరమ్మకు కావాలిసింది కూడా ఆ సమాధానమే.

ఒకరి జీవితం తల్క్రిందులవుతుందన్నంత మాత్రానా తన కోరికలు త్యాగం చేసేంత హృదయ వైశాల్యంలేదు కామేశ్వరమ్మకి.

'ఎవరి ఖర్మ వారిదీ ! దానికోసం తానెందుకు బాధపడాలె ?' ఆమె ఆలోచనలు అతి వక్రంగా తిరిగేయి.

''అయితే నేను చెప్పినట్టు చేస్తావా ?''

తప్పకుండా చేస్తానన్నట్టు నమ్మకంగా బుర్ర వూగించేడు మురళి.

''నేను చెప్పేదాకా నువ్వు మీ నాన్నగారి కళ్ల బడకుండా తప్పించుకు తిరుగు. మిగతావి నేచూసుకుంటాను'' ఏదో నిశ్చయించుకున్న కామేశ్వరమ్మ కొడుక్కి బోధించింది. తల్లి ఆదేశాన్ని అక్షరాలా పాటించాడు మురళి.

రాజ్యలక్షమ్మ దంపతులు తను కాదన్నంత మాత్రాన ఊరుకోరనీ, భర్త చెవిని కూడా వేపి ఆయన కాళ్లా వేళ్లాకూడా పడకమానరని ముందే ఊహించిందావిడ.

భర్త మెతకుడు; జాలిగుండెవాడేకాక మాట విక్కచ్చి మనిషికూడానూ. 'వాళ్ల కన్నీళ్లకు కరిగిపోయి తనను సంప్రదించకుండానే వాళ్లకెక్కడ అభయమిస్తాడో' అని భయపడుతోనే వుందావిడ. 'భర్తని తన కనుకూలంగా ఏ మాటలతో వంచుకు రావటమా ?' అని అప్పటినించీ మనసులో తర్జన భర్జనలు పడుతోనేవున్నది కామేశ్వరమ్మ.

ఇప్పుడు కేశవరావుగారు మీనాక్షి ప్రసక్తి తీసుకొచ్చి, ''మన మురళి ఘనకార్యం నువ్వు ముందే విన్నావటగదా ! నాతో మాట మాత్రంగానన్నా చెప్పనేలేదేం ?'' అని ప్రశ్నించగానే సమరానికి సిద్ధమయినదానిలా మొహం బిగించింది కామేశ్వరమ్మ.

దభేలుమని పప్పగిన్నె కిందపెడుతూ, ''ఆ మాయలాళ్లు మీ వరకూ వచ్చారన్నమాట ! అనుకుంటూనే వున్నాను. మీ కేదో పొడివెయ్యకుండా

వుండరని'' అన్నది గరిటతో పప్పుతీసి విసురుగా వడ్డిస్తూ.

కేశవరావుగారు భార్య దుందుడుకుతనానికి నొచ్చుకున్నారు.

''ఊరికే నోరుపారేసుకోకు. కూతురు జీవితం కుక్క చింపిన విస్తరయి, నడివీధిపాలయిపోతూంటే ఏ తల్లీ తండ్రీ మాత్రం కళ్లప్పగించి చూస్తూ ఊరుకోగలరేం ?'' అన్నారు అర్థిస్తూ వచ్చిన రంగనాధంగారిని తలుచుకుని సమర్థిస్తూ.

తీక్షణంగా చూసింది కా మే శ్వ ర మ్మ. ''అందుకని? 'తిలా పాపం తలా పిడికెడు' అన్నట్టు ఆ పిల్ల చేసిన తప్పుడు పనికి శిక్ష అన్నెం పున్నెం ఎరగని మనబోటి వాళ్లకేసి రుద్దుతానంటే చేవచచ్చినట్టు, ఆ పాపాన్ని పులిమించుకోమంటారా ఏమిటి ? మీ తీర్పు బాగానేవుంది'' ఈసడింపుగా అని రుసరుసలాడుతూ నేతిగిన్నె వం చిం ది కామేశ్వరమ్మ.

కేశవరావుగారు నేతి ధారకు చెయ్యడ్డుపెట్టి భార్య కళ్లలోకి సూటిగా చూశారు. ''కామేశ్వరీ ! నువ్వు అబ్బాయిని అడిగిచూశావా ? ఏమన్నాడు ?'' అని అడిగాడు ఆత్రుతగా.

క్షణం తొట్రుపాటు పడింది కామేశ్వరమ్మ. వెంటనే సద్దుకుంటూ, ''వాణ్ణి అడిగేదేముంది. నేను అంతా కనిపెడుతూనే వున్నాను. ఆ పిల్ల గుణం ముందునించీ అంత మంచిదికాదు'' అన్నది. భర్త చూపులు తప్పించుకొంటూ తలవాల్చి చెబుతోన్న ఆమె స్వరంలో ముందున్న ధాటీ అమాతంగా తగ్గిపోయింది. అసత్య మాడుతోన్న ఆవిడ గొంతుని ఎవరో నొక్కినట్టే అయింది.

ఆ బెరుకే ఆమె ఏదో దాస్తోందని పట్టియిచ్చింది. కేశవరావుగారి భ్రకుటి ముడిపడింది. ''నేనడిగింది నీ సుపుత్రుడి సంగతి. నువ్వు రిసెర్చి చేస్తున్న విషయాన్ని గురించి కాదు కామేశ్వరీ. స్వజనాభిమానం కొద్దీ నిరపరాధులమీద నింద మోపడం క్షమార్హం కాదుసుమీ !'' హెచ్చరిస్తున్నట్టు అన్నారు.

మళ్లీ రోషమొచ్చేసింది కామేశ్వరమ్మకి. ''అవును — నా మాటలు మీరెక్కడ నమ్ముతారు ? మీకు ఆలి చెప్పేవి అబద్ధాలుగా, పరాయివాళ్ల పలుకులే పరమ సత్యాలుగా అగుపడతాయి.'' అన్నది ధుమధుమలాడుతూ.

''కామేశ్వరీ !'' కరుకుగా మారింది కేశవరావుగారి కంఠస్వరం. ''ఒక అమాయిక జీవితం మోసగించబడి మునిగిపోతున్నది. భార్య అవనీ బిడ్డ అవనీ ఆ నైచ్యానికి కారణభూతులైనవారిని వెనకవేసుకువచ్చేటంత అధమ స్థితికి మాత్రం దిగజారలేను. నిజం చెప్పు. ఇందులో మనవాడి దోషమేమీ లేదంటావా ?'' అన్నారు గంభీరంగా. ఆయన చూపులు కామేశ్వరమ్మలో లోపలి లోతుల్ని శోధిస్తున్నాయి.

కామేశ్వరమ్మ జంకింది. మురళి తప్పిదం ఏమాత్రమూ లేదని చెప్పి ఆయన్ని ఏమార్చడం సాధ్యం కాదనిపించింది.

'భర్తను మభ్యపెట్టడం అంత సులువు కాదు. ఆయన మామూలుగా ఎంత శాంత స్వభావుడో ఇలాంటి సందర్భాలలో అంత చండశాసనుడు.'

'మురళి కనిపించిన తక్షణం తనవి నిగ్గదీసినంత తీవ్రంగానూ అతన్ని నిలవెయ్యకమానడు. తండ్రంటే అధిక భయం మురళికి. ఆయన ఘాటుగా బెదిరించాలేగానీ, లెంపలేసుకు మరీ తప్పు ఒప్పుకోవటమేగాక, తలెత్తకుండా మీనాక్షి మెళ్లో మూడు ముళ్లూ వెయ్యమన్నా వేశేస్తాడు.'


'ఉహూ ఈ పద్ధతి బావులేదు. కొడుకు బలహీనతని బయటపెట్టేసి నిజాన్ని ఒప్పుకుంటూనే ఆయన్ని తన మార్గానికి మళ్లించుకోవాలి. ఎలాగ ?' కామేశ్వరమ్మ బుర్ర చురుగ్గా పనిచేసింది. తన వాదన తీరుని నేర్పుగా మరో ఫందాకి మరల్చింది.


''బింకం చూపించాలిసిన ఆడదే బిడియం వదిలేసి ఆహ్వానిస్తూంటే మగవాడన్నవాడు మడిగట్టుకు కూర్చుంటాడా ? మనవాడి తప్పేం అవుపించదు నాకు.'' అన్నది గడుసుగా.

''సరిసరి...! తప్పునో కాదో తరవాత తేల్చుదాం. ముందు పీడా పిల్ల శీలంతో ఆటలాడిన మాట యదార్థమేనన్నమాట.'' పాయింట్ దొరకిన ప్లీడర్లా అన్నారు కేశవరావుగారు.

అవునని ఖాయంగా చెప్పటానికి మనస్కరించలేదు కామేశ్వరమ్మకి.

''మీకు తెలీదు. ఆ ముసలాళ్లిద్దరూ మహాఘటికులు. తెలిగ్గా కూతురికి మంచి సంబంధం కుదురుతుందని ఆ పిల్లని వాళ్లు కావాలనే వీడికి





ఆంధ్రసచిత్రవారపత్రిక

రచయితలకు గమనికలు

★ ఆంధ్ర సచిత్ర వారపత్రికకు కథలూ ఇతర రచనలు పంప దలచుకున్నవారు సంపాదకుడు ఆంధ్ర సచిత్ర వారపత్రిక, గాంధీ నగరం, విజయవాడ—520 003 అన్న చిరునామాకి వ్రాయాలి.

★ కవరు మీద శీర్షిక పేరు పేర్కొనడం మంచిది. రచయితలు తమ పూర్తి పేరూ చిరునామా రచన చివర కూడా స్పష్టంగా వ్రాయాలి—హామీ పత్రం జత చెయ్యాలి.

★ గేయాలు తిప్పి పంపబడవు. వీటి పరిశీలనకు కూడా సుమారు ఏడు నుంచి ఎనిమిది వారాల గడువు అవసరం.

★ కథలుగానీ, ఇతర రచనలుగానీ తిప్పి పంపబడాలని కోరుకునే వారు— వారి స్వంత చిరునామా గల తగినన్ని తపాలా బిళ్ళ లంటించిన కవరు పెట్టడం అవసరం.

★ రచనల గురించి పంపిన వెంటనే గాక ఎనిమిది వారాల తరువాత మాత్రమే వాటిపై నిర్ణయం కోసం ఎదురుచూడడం మంచిది. రచనల గురించి ఉత్తర ప్రత్యుత్తరాలకి తావులేదు కానీ—తప్పనిసరి పరిస్థితులలో వాటిపై వ్రాయ వలసివస్తే రచయితలు— రచన పేరు — అది పంపిన తేదీ, వివరంగా వ్రాయండే. వాటి గురించి పరిశీలించడం కష్టం.

★ మా కార్యాలయానికి రచనలు తెచ్చి ఇచ్చేవారు కూడా పై నిబంధనలన్నీ పాటించాలి. వారికి కూడా స్వంత చిరునామా గల తగినన్ని తపాలా బిళ్ళ లంటించిన కవరు జత చెయ్యాలి అన్న నిబంధన వర్తిస్తుంది.

★ కార్టూన్లు పంపేవారు కూడా 8 వారాలలోగా మా మీద ఉత్తరాల దాడి చెయ్యకూడదు... ప్రతి కార్టూన్ వెనుక పూర్తి పేరు, చిరునామా వ్రాయాలి

★ ప్రత్యేక సందర్భాలుగా వేసిన కార్టూన్ల కవర్ పై ఆ విషయం వ్రాస్తే వాటి పరిశీలన త్వరితంగా జరుగుతుంది.

★ కార్టూన్ల ఎంపిక తరువాత వాటి ప్రచురణ వీలు వెంబడి జరుగుతుంది.

★ రచయితలకు కార్టూనిస్టులకు ఒక్క ఉత్తరాలు, ప్రశ్నావళి, డాక్టర్ సలహాల శీర్షికలో 'పడ్డ' వారికి తప్ప తతిమ్మా అందరికీ; అవి పడ్డ "ప్రతు"లు — కాల క్రమంలో వాటి పారితోషికాలను పంపుతాము కాపీలు టపాలో పోయే ప్రమాదం వుంటుందే తప్ప పంపకపోవడం జరుగదు. సం.

నెరవేశారు." పులుసు వడ్డిస్తూ రహస్యం చెబుతున్నట్టుగా అన్నది కామేశ్వరమ్మ.

పాలోచనగా ఆమెవంక చూస్తూ మౌనంగా ఉండిపోయారు కేశవరావుగారు. భర్త తన బోధన శ్రద్ధగా వింటున్నాడనే భ్రమతో కామేశ్వరమ్మ ఉత్సాహం పుంజుకుంది.

"పిచ్చిబొంద...! మనవాడికేం తెలుసు వాళ్ల పన్నాగం! మలువుగా పడిపోయాడు వాళ్ల కుతంత్రంలో. మీకూ కపటం తెలీదు – వాళ్లకే వత్తాసి ఇస్తున్నారు!" భర్త నెలాగయినా నమ్మించాలనే తాపత్రయంలో ఎన్ని ఆవాకులూ చెవాకులూ వల్లించడానికయినా వెనకాడ్డంలేదామె.

అది అర్థమయింది కేశవరావుగారికి. మరి ఆమెకా సందివ్వకుండా, "నాకిక ఏమీ చెప్పకు కామేశ్వరీ! అబ్బాయి రాగానే నా దగ్గరకు పంపించు." ఖరాఖండీగా చెప్పేసి బయటకు వెళ్లిపోయాడాయన.

మ్రాన్పడిపోయింది కామేశ్వరమ్మ.

* * *

ఆ రాత్రంతా మురళి ఇంటికి రానేలేదు. రాత్రి భార్యాభర్తలిద్దరూ మళ్లీ ఘర్షణపడ్డారు. ఎవరు నమ్మిన విలువలకై వారు శతథా పోరాడారు.

"ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలని, నీతి తప్పి బ్రతకటం వృథా అనీ, తెలియక తప్పు చేసినా తెలిసి దిద్దుకోవటం బుద్ధిమంతుల లక్షణమ"ని కేశవరావు గారి వాదం.

"ఏదో ఒక చిన్న తప్పటడుగు వేసినంత మాత్రాన రాచబాటలో సాగనున్న కొడుకు భావి జీవితాన్ని చేతులారా మళ్ల డొంకల్లోకి లాగడమంత తెలివితక్కువ లేదంటుం"ది కామేశ్వరమ్మ.

భర్తకు ఎన్ని విధాల నచ్చచెప్పవచ్చో అన్ని విధాలా నచ్చచెప్పింది కామేశ్వరమ్మ.

మీనాక్షీవాళ్ల పీడ ఏ ఉపాయంతోనో ఒదిలించుకోమని బలవంతపెట్టింది.

కొడుకూ, తనూ ఎన్ని ఆశాసౌధాలు నిర్మించుకున్నారో వివరించి వాటిని కూల్చవద్దని బ్రతిమలాడింది.

ఆయన తన పట్టుదల సడలించుకోకపోతే తన్నితాను మట్టుపెట్టుకోగలనని బెదిరించింది.

కేశవరావుగారికి లోపల బెరుగ్గానే వున్నా పైకి బిగువుచూపించారు.

భర్త వైఖరి మారలేదనుకొన్న కామేశ్వరమ్మ త్వరత్వరగా పెడదారులు వెదికింది.

ఆ రాత్రి నడిజాము దాటాక నక్కుతూ నక్కుతూ ఇంటికి వచ్చాడు మురళి. అతని జేబులో రూపాయినోట్లు కుక్కింది తల్లి; చేతికి పెట్టె అందించింది; చెవిలో ఏమేమో గుసగుసలాడింది. "చెప్పినట్టు చెయ్యి. క్షేమంగా వెళ్లిర"మ్మని జాగ్రత్తగా సాగనంపేసింది.

(ఇంకా వుంది)

మధ్య [మిథ్యా] తరగతి మర్యాదలు



గంగుల నరసింహారెడ్డి

"ఏమండీ......"

"ఊఁ"

"............"

"పిలిచి మాటాడవేం, ఏం జరిగింది ?"

"ఏం కాలేదండీ మరి..."

"నీళ్లు నమలక చెప్పేదువు."

"అదుగో మీకప్పుడే కోపం వచ్చేస్తుంది. నేనా మాటడిగితే మీకింకా కోప మెక్కువవుతుందేమో."

"అప్పుడేమోగాని నువ్విలా డొంకతిరుగుడుగా మాట్లాడుతుంటేనే..." అంటూ కోపంగా చూశాడు జనార్ధనం.

"అయితే ఏమడగనులెండి, నేను పెదవి విప్పితేనే మీకు చిరాకెక్కువవుతుంది."

"చెప్పేదేదో సరిగ్గా చెప్పమంటున్నా."

"అదే... చీర, సంక్రాంతికి కొంటానన్నారు, కొనలేదు, ఉగాది కయినా..."

"చీరల గురించి తప్ప నీ కింకే ఆలోచనా రాదా, నీ కిప్పుడు చీరలు కరువయ్యాయా ?"

"ఉన్నాయి, ఎందుకు లేవూ మన చాకల్ది కట్టేవాటికంటే నాసిరకంవి చాలానే ఉన్నాయి" మూతి బిగించింది కౌసల్య.

"మన తాహతుకు తగ్గవి మనం కొనుక్కుంటాం కాని నీవేం ఆఫీసరు భార్యవి కాదుగా ఖరీదైన చీరలు కట్టడానికి, కేవలం బతుకలేని బడిపంతులు పెళ్లానివి."

"ఈ మాట చెప్పి నన్ను నోరు మెదపనీయరు, నేనేం గొంతెమ్మ కోరికలు కోరుతున్నానా, అన్నీ కట్టుడు చీరలే ఉన్నాయి. ఎక్కడికయినా వెళ్లేప్పుడు కట్టుకెళ్లడానికి ఒక మంచి చీరైనా లేదనీ..."

"సరే, ఉగాదికి కదా చూద్దాంలే, ఇప్పట్నుంచే పోరడమెందుకు ?"

"ఇట్లా అయితేనే మీరు ఒప్పుకుంటారని."

"నీకు తెలుసుకదా కౌసల్యా మన పరిస్థితి — మనవంతా బడ్జెట్ బతుకులు."

* * *

"ప్చ్, చీర తీసుకురాలేకపోయాను భారతీ, ఎంత కష్టపడ్డా లాభం లేకపోయింది" నీరసంగా అరుగుమీద కూర్చుంటూ అన్నాడు ప్రకాశం.

"అంతేనా..." అని తనూ నిస్పృహ చెందినా వెంటనే తేరుకొని "ఏమయింది, వడ్లు అమ్మలేదా?" అడిగింది భారతి.

"అమ్మాను కాని సావుకారి బాకీ జమ కట్టడానికే సరిపోయింది."

"పోనీలే ఏం చేద్దాం. వేసంగి పంటమీద తీసుకుందాం" అని అయితే అంది కాని ఇంకా రెండు మూడునెలలు ఈ చిరుగుల చీరతో ఎలా గడపాలనే ఆలోచిస్తుందామె. ఎక్కడికయినా వెళ్ల డానికి పెళ్లినాటి ఓ చీర ఇంకా ఉంది కాని ఇంట్లో కట్టుకోవడానికే చీరలు లేవు. ఉన్న రెండు చీరలు ఎన్ని చిరుగులు చిరుగుతున్నా కుట్టుకుంటూ కాలం గడుపుతుంది.

"ప్చ్ !" మరోమారు నిట్టూర్చాడు ప్రకాశం. తనకూ, భార్యాపిల్లలకు ఈరోజు బట్టలు తీసుకువద్దా మనుకున్నాడు. కాని షావుకారు మొత్తం డబ్బును అప్పు చెల్లింపుకు జమ చేసుకోవడంతో చేసేదిలేక ఉత్త చేతులతో ఇంటికి వచ్చాడు. అతనికున్న కొద్దిపాటి పొలంతో అతికష్టంమీద కుటుంబాన్ని పోషిస్తున్నాడు.

"పోనీ, ఇప్పుడెందుకు ఆలోచన చేస్తావు, మనమేమన్నా చుట్టాలింటికి, పెండ్లిళ్లకు పోయేదుందా, ఎట్లనో ఈ మూడు నెలలు నడవనీ" అంది భారతి భర్తను అనునయిస్తూ.

* * *

"అబ్బా ఈనాటితో నేను ఋణ విముక్తుడ నయ్యాను సావిత్రీ" హాయిగా నిట్టూరుస్తూ అన్నాడు సుందరం. "ప్చ్, కాని తాతలు సంపాదించిన ఆస్తిని పోగొట్టుకున్నానే అని బాధనిపిస్తుంది" ఆ వెంటనే ఆవేదనగా అన్నాడు సుందరం.

"పోనీలెండి, మన బాధలకన్న ఆస్తి ఎక్కువా, అప్పులాళ్లకు భయపడుతూ ఎన్నాళ్లని తప్పించుకు తిరగ్గలం. మన అదృష్టం బావుంటే ఇంతకంటె ఎక్కువ భూమిని కొనగలం."

"అవునులే, అప్పులాళ్లను తప్పించుకొని భయం భయంగా తిరిగిన రోజుల్ని తలచుకుంటే ఇప్పుడు కూడా భయమనిపిస్తుంది. మొత్తానికి ఎలాగో అంతా సర్దుబాటయింది."

"ఏమన్నా మిగిలిందా ?" అడిగింది సావిత్రి.

"ఆc, మూడు వందల రూపాయలు మిగిలాయి. రేపు ఆ డబ్బుతో మనకు బట్టలు కొనాలను కుంటున్నా."

"అవును, మళ్లీ సంవత్సరం దాకా బట్టల అవసరం ఉండదు."

"ఈరోజు నుండి మనం చాలా పొదుపుగా ఉండాలి సావిత్రీ. లేకుంటే నా ఈ గుమాస్తా ఉద్యోగంతో బతకడం కష్టం."

"అవునండి, మనం మళ్లీ అప్పు మాత్రం చేయకూడదు."

తృప్తిగా తల పంకించాడు సుందరం.

2

"ఏమండీ ..."

"ఊc."

"............"

"ఏం జరిగింది, పిలిచి మాటాడవేం, చెప్పేదువు."

"నిజంగా ఏడువ వలసిన పరిస్థితే వచ్చిందండీ" అంటూ శుభలేఖ అందించింది కౌసల్య.

గుండెలో రైళ్లు పరిగెత్తాయి జనార్దనానికి.

"ఎవరిది పెళ్లి ?" కవరు తెరుస్తూ అడిగాడు.

"చూడండి మీకే తెలుస్తుంది."

అరనిమిషం తరువాత శుభలేఖను గిరాటేస్తూ "ఏటా ఒకరి పెళ్లి చేస్తూ మనల్ని చంపుతున్నాడు మీ అన్నయ్య. ఇంకా ఎంత మంది చావ్వారా మహానుభావునికి" కోపంగా అన్నాడు.

"వాళ్ల బరువునంతా మీరే మోస్తున్నట్లుగా, శుభమా అంటూ వాడు పెళ్లి చేస్తుంటే మీరు చచ్చారు గిచ్చారని అంటారేం, ఇంకా ఇద్దరున్నారు పెళ్లికి."

"ఉన్నారూ మన ప్రాణం తీయడానికి, ఇంకో ఇద్దర్ని కనమనకపోయావా ?" కసిగా అన్నాడతను.

"బావుంది మీ వరుస, వయసు కలువలేదని కానీ లేకుంటే వాడి చిన్నకూతుర్ని మన వేణుకు చేసుకునేవారం, బంధుత్వం పోయేట్లుంది" బాధగా అంది కౌసల్య.

"నీ బంధుత్వం పాడుగానూ, ఎరక్కపోయి నా ఖర్మానికి నిన్ను చేసుకున్నాను కాని నా కంఠంలో ప్రాణముండగా మీ వంశాన్ని ఈ ఇంటికి కోడలిగా తెస్తానా ?"

"మీకు ఛాన్సు దొరికితే మా వంశాన్ని తిట్టడం మొదలు పెడతారు కాని ఈ పెళ్లి గురించి ఆలో చించండి ముందు."

"అవును ఏం చేయాలి ?" అంటూ ఆలోచనల్లో పడి "ఎంత డబ్బు కావాలో" తనే మూలిగాడు నీరసంగా.

"పిల్లకే గాకుండా తల్లిదండ్రులకు కూడా బట్టలు తీసికెళ్లాలంటే నాల్గయిదువందలవుతాయి" అంది కౌసల్య.

"నాకేం పని లేదనుకున్నావా, లేక నీవు మీ అమ్మగారింటి నుండి తెచ్చిన మడులు మాన్యాలేమైనా ఇక్కడ మూలుగుతున్నాయనుకుంటున్నావా ? నేను మీ అన్నయ్య ఇంటిల్లిపాదికి బట్టలు తీసికెళ్లడానికి."

"తీసికెళ్తే అందరిలో బావుంటుంది ..."

"బావుంటుంది, ఎందుకు బావుండదు ? కాని తర్వాత మన గతి ?"

"............"

"ప్చ్, నాకంతా అయోమయంగా ఉంది. ఇప్పటికే ఎన్నో అప్పులున్నాయి" నిస్పత్తువగా అన్నాడు.

"అందరూ తీసుకొచ్చినప్పుడు మనం ఉత్త చేతులతో వెళ్తే బావుంటుందా, అన్ని అప్పులకు తోడు ఇదో అప్పు. పిల్లకయినా బట్టలు తీసికెళ్లాలి."

"అయితే ఎంత డబ్బుకోసం ప్రయత్నించ మంటావు ?"

"కనీసం రెండు వందలయినా కావాలి."

"హూc..."

* * *

"ఏం చేద్దాం ?"

"ఏం చేద్దాం ?"

ఇద్దరి మనసుల్లోనూ ఇదే ప్రశ్న. చేతిలో శుభలేఖ పట్టుకొని వాళ్లలాగే అరగంట సేపటినుండి కూర్చొని ఉన్నారు. కరువులో అధిక మాస మన్నట్లుగా ఈ పెళ్లి వచ్చిపడింది.

"పెళ్లికి బట్టలు తప్పక తీసుకుపోవాలా భారతీ" అతనికీ తెలుసు, తీసికెళ్లాలని. కాని ఏం తోచక శూన్యమైన మనసుతో అడిగాడా మాటను.

"తీసుకుపోవాలి, తప్పుతుందా, నలుగుర్లో నగుబాటు కామూ."

"అవును, కాని ఆ పిల్లకు బట్టలు తెచ్చే మాట అటుంచి పెళ్లికి ఆ ఊరెళ్లడానికి నీకు, పిల్లలకు బట్టలు కూడా లేవే."

"అవును" నీరసంగా అంది భారతి.

"సావుకారు దగ్గర ఇంకో మూడు వందలయినా తీసుకోవాలి, సరిపోతాయా."

"హూc" బరువుగా అందామె.

"ఈ పనికిరాని మర్యాదల్ని చూస్తుంటే నాకు మంట పుట్టుకొస్తుంది..."

"అట్లనుకుంటే ఎట్లా, మనకు నష్టమేం లేదుగా, మళ్లీ మనకు బట్టలు పెడతారు."

"నష్టమెందుక్కాదు, మనకు అవసరం లేకున్నా, మనం కొనే స్థితిలో లేకున్నా ఆ పిల్ల పేరు మీదుగా మనకోసం మనం కొనడం మనకు నష్టం కాదూ !"

మౌనం వహించిందామె. ఏమని మాటాడ గలదు. భర్త మాటల్లోని నిజం ఆమెకూ తెలుసు కాని దానికి ఎదురీదగల శక్తి ఆమెకు లేదు. తోబుట్టువులందరిలోనూ ఆమె కుటుంబమే మరీ పేదది. ఆ భావనతోనే ఎప్పుడు సగం చచ్చి ఉంటే, మేనకోడలి పెళ్లికి బట్టలు తీసికెళ్లకుండా ఎలా వెళ్తుంది. అదీగాక ఆ పిల్లకు చిన్నప్పటినుండి కూడా తనంటే ఎంతో ప్రేమ. తనే ధనవంతు రాలయితే ఆ పిల్లకు ఏ పట్టుచీరో తీసికెళ్లేది.

"ప్చ్ !"

ఆ రోజు షావుకారు దగ్గరికి వెళ్లిన ప్రకాశం వాడిపోయిన ముఖంతో తిరిగొచ్చాడు.

"ఇంతకు ముందు తీసుకున్న బాకీ మొత్తం ఇచ్చాకగాని కొత్త అప్పు ఇవ్వనంటున్నాడు వాడు."

"మరేం చేద్దాం ?" ఆందోళనగా అడిగింది భర్తను.

అతని దగ్గరా ఇదే ప్రశ్న ఉంది.

దాని జవాబు కోసం ఇద్దరూ ఆలోచిస్తున్నారు.

* * *

"ఇప్పుడెట్లా, ఆ డబ్బుతో అప్పుడే మనం బట్టలు తీసుకోపోయినా బావుండేది, ఇప్పుడు చూడు ఈ పెళ్లి వచ్చిపడింది" సాలోచనగా అన్నాడు సుందరం.

ఈ వార్త తెలిసినప్పటి నుండి సావిత్రికి మనసు మనసులో లేదు. అన్నయ్య కూతురి పెళ్లి,

చేస్తున్నాడని సంతోషపడాలా లేక ఆ పెళ్ళికి తమకయ్యే ఖర్చు గురించి బాధపడాలా ఆమెకు అర్థం కావడంలేదు.

"ఎట్లా ?" అంది ఎటూ తోచక.

"అదే నా కర్థం కావడంలేదు. పెళ్ళికూతురికి బట్టలు తీసికెళ్ళాలంటే ఎంత కావచ్చు ?"

"ఎంత లేదన్నా మాటయాభై కావాలి."

"మాటయాభై ..." గుండెలు గుబగుబలాడినవి. ఈ నెలాఖరులో మాటయాభై రూపాయలంటే మాటలా ? పైగా పోయి రాను ఖర్చులు ఇంకో యాభై కావాలి ... రెండువందలు !

రెండువందల రూపాయలు ఇప్పుడు అప్పుగా తీసుకున్నా వాటిని తొందరగా తీర్చడం తన తరం కాదు. వాటికి వడ్డీ మాత్రం కట్టగలడు.

మళ్ళీ అప్పుల బ్రతుకు !

"తప్పక తీసికెళ్ళాలా బట్టలు ?" తనకు తెల్సు ఆమె నుండి వచ్చే జవాబు. అయినా అయోమయంగా అడుగుతున్నాడు.

"తీసికెళ్ళపోతే ఎలాగండి, నలుగురిలోనగుబాటు కామూ."

"అంటే మనం ఆ పిల్లకు బట్టలు తీసికెళ్ళేది నలుగురి కోసం ! అంతేకదూ."

"అంతేకదా మరి."

"శుభమా అంటూ ఆపిల్ల పెళ్ళి చేసుకుంటుంటే మనం ఏడ్చుకుంటూ వెళ్ళడం ఏం బావుంటుంది చెప్పు."

"మీరనేదేమిటి, ఉత్త చేతులతో వెళ్ళమంటారా ?"

"అలా అనడం లేదు. కానీ మన తాహతుకు తగినది, మనం ఇవ్వగలిగింది మాత్రం ఇద్దాం."

"మనం ఏం ఇవ్వగలమండి ?" చిరాకుగా అడిగింది.

"కోపగించుకోక ఆలోచించు సావిత్రీ, మన గుమాస్తా బతుకులకీ ఫాల్స్ ప్రిస్టేజీలు పనికిరావు. మనం అప్పుచేసి క్రుంగిపోతూ బట్టలు తీసుకొని వెళ్తాం. వాళ్ళూ మర్యాదకు బదులుగా ఇంకొకరు తెచ్చిన బట్టలు మనకు పెడ్తారు. కాని ఈ ప్రాసెస్‌లో నష్టపోతుందెవరో ఆలోచించు. వాళ్ళ పెళ్ళిమీద అవసరం లేకున్నా అప్పుచేసి మనకోసం బట్టలు కొనుక్కుంటున్నాం."

మధ్య[మిథ్య]తరగతి మర్యాదలు

ఏం మాట్లాడలేదు సావిత్రి. నిజమేనన్నట్లుగా అతని వంక చూసింది.

"ఆ అప్పు తీర్చడానికి మన మెన్నో అవస్థలు పడాలి. పదుల్లో అయితే ఎలాగో సర్దుకోవచ్చు. కాని వందల్లో అయితేనే మన జీవితాలు తలక్రిందులవుతాయి. మనం వారంరోజుల క్రిందటనే అనుకో లేదూ అప్పు చేయకూడదని."

"అవును" నిలహీనంగా అందామె.

"ఓ యాభై రూపాయలు ఎవరి దగ్గరైనా బదులు తెస్తాను. అందులోంచే ఓ రవికగుడ్డో, కుంకుంకాయో తీసుకెళ్ళు. వచ్చేనెల కాఫీ త్రాగడం మాని ఆ డబ్బు తీర్చేద్దాం."

"సరే" అంది సావిత్రి ముభావంగా.

3

పెళ్ళి నుండి తిరిగివచ్చిన కౌసల్యకు మనసంతా అసంతృప్తిగా తయారయింది.

తను ఎంతో ఊహించుకొని వెళ్ళింది. అన్నయ్య తనకేదో మంచి చీర పెడతాడనుకొని ఆశపడింది. కాని ఎవరో తెచ్చిన నాసిరకం చీర ముఖంమీద కొట్టి వెళ్ళమన్నారు. ప్చ్ !

తను తీసికెళ్ళిన లేతాకుపచ్చ రంగు చీర ఎంత బావుందో ?! తనకెంతో నచ్చిందది !

ఇక తనకు ఉగాదికి చీర కొంటాడా భర్త. కొనడుగాక కొనడు. ఈ పెళ్ళికని చేసిన మాటయాభై రూపాయల అప్పు తీరేదాకా తను చీర గురించి అడగడానికి వీల్లేదు.

మాటయాభై రూపాయలు !

నెలకు పాతిక పొదుపు చేసినా ఆరు నెలలు కావాలి అవి తీరడానికి.

ఆరు నెలలు !!

తను ఎంత గర్వంగా తీసికెళ్ళిందా పెళ్ళి బట్టలు. ఇప్పుడేమో క్రుంగిపోతూ వచ్చింది.

కూతురి పెళ్ళి చేసిన అన్నయ్య మీద అకారణంగానే కోపం వస్తుంది.

వెంటనే తనమీద తనకే కోపం వస్తుంది.

ఆ తరువాత తమ బ్రతుకులమీదే అసహ్యం కలుగుతుందామెకు.

* * *

ప్రియాతి ప్రియమైన మేనకోడలి పెళ్ళికి బీదరికం కారణంగా వెళ్ళలేకపోయానే అని మొదట్లో కొంత బాధపడ్డా ఇప్పుడు పూర్తిగా మర్చిపోయింది భారతి.

ఏం తీసికెళ్ళకుండా వెళ్ళలేదు. తీసికెళ్ళడానికి డబ్బులేదు. అప్పుకు కూడా ఎవ్వరూ నమ్మడంలేదు.

ఇంకేం చేయగలదు.

పెళ్ళికి వెళ్ళడం మానుకుంది.

ఇప్పుడు భారతికి తన దారిద్ర్యంమీద కాదు కోపం కలుగుతుంది, ఈ పనికిరాని మర్యాదలమీద.

* * *

పెళ్ళినుండి సావిత్రి చాలా ఆనందంగా తిరిగి వచ్చింది.

వెళ్ళేప్పుడయితే చాలా సిగ్గుపడుతూ, గిల్టీగా వెళ్ళింది. అందరిలోనూ బిడియపడుతూ కూర్చుంది. తను తీసికెళ్ళిన కుంకుమ భరిణను మేనకోడలి చేతిలో పెట్టడానికి సైతం ఆమె ఎంతో శక్తిని కూడదీసుకోవలసి వచ్చింది. ఆ క్షణాన — అప్పుడే తిరిగి వెళ్ళిపోయి బట్టలు తీసుకువద్దామా అన్నంత బలీయమైన కోరికలో పడిపోయింది.

ఎలాగో పెళ్ళి గడిచిపోయింది.

ఆమె అనుకున్నట్లు ఆమె ఎదుటనే ఆమె నెవరూ చిన్న చేసి మాట్లాడలేదు.


తను వస్తుంటే తన చేతిలో ఓ రవికగుడ్డ పెట్టారు. అదే చాలనుకుంది.


అప్పుల జీవితం మాత్రం తనకొద్దు. అందుకోసం తనెన్ని అవమానాలైనా భరించగలదు.

తృప్తిగా నవ్వుకుందామె.

* * *

"అబ్బబ్బా, ఎలాగో పెళ్ళి అయిందనిపించాము. పెళ్ళి చేయడమంటే మరేం కాదు, వచ్చిన బంధువులను సంతృప్తిగా సాగనంపడమే. వాళ్ళు "ఏవేవో" తీసుకురాకున్నాసరే మనం మళ్ళీ వాటికి సమానమైన "ఏవేవో" ఇవ్వడం మాత్రం — అబ్బా తల బద్దలవుతుంది — ఈ మర్యాదల్ని ఎవడేర్పరచాడోగానీ..." బరువుగా నిట్టూర్చి తల పట్టుకునే ఉన్నాడింకా, తన కూతురి పెళ్ళి చేసిన ఈ చెల్లెళ్ళ అన్నయ్య. ★





(గత సంచిక తరువాయి)



[ఇంకా ఉంది]



కల్తీకథ

రమణశ్రీ

సీతాపతికి హఠాత్తుగా ఓ పెద్ద కష్టం వచ్చి పడింది. ఆ కష్టం పగవాడికి కూడా రాకూడదనుకునేటంతటి కష్టం.

'తనూ బ్రహ్మాండంగా కథలు వ్రాయాలి. తనకూ రచయితగా పేరు ప్రతిష్టలు రావాలి. ఎలా ?' ఇదే ఆలోచన అతన్ని నెల రోజులుగా పట్టి పీడిస్తోంది.

దేశంలో కథలకు డిమాండ్ పెరిగిపోతోంది. రచయితలకు సినిమా నటులకన్నా గ్లామర్ పెరిగిపోతోంది. ఎంతోమంది అందమైన ఆడపిల్లలు కథలు చదివేసి రచయితల్ని ప్రేమించేస్తున్నారు. పెళ్ళాం, పిల్లలు వున్న రచయితలనే ప్రేమించేసి దాసోహమంటున్న యీ తరుణంలో తనబోటి బ్రహ్మచారి కథలు వ్రాయడం మొదలుపెడితే... మై గాడ్... కళ్ళముందు రాధ తళుక్కున మెరిసి మాయమైంది.

రచయితలకున్న విలువను కాస్త ఆలశ్యంగానైనా సీతాపతి గుర్తించడానికి కూడా ఓ చిన్న కథ వుంది.

ఇంచుమించుగా మూడు నెలల క్రితం బస్టాప్‌లో చూశాడు రెండు జడల రాధను. బాపూ బొమ్మలా బస్టాప్‌లో నిలబడిన రాధను తనివిదీరా చూశాడు మొదటి రోజున.

ఆ తరువాత ఆ అమ్మాయి తను చదివే కాలేజీలోనే చేరిందని తెలుసుకున్న రోజున ఆనందంతో తలమునకలైపోయాడు.

ఎలాగైతేనేం, మెల్లగా రాధతో పరిచయం సంపాదించుకున్నాడు. ఆ తరువాత అవసరమైనప్పుడల్లా చిరునవ్వులు చిందిస్తూ, వాగ్బాణాలు విసురుతూ, చణుకులు రువ్వుతూ రాధా కటాక్షం కోసం ఎదురుచూడసాగాడు.

అయితే కొద్ది రోజులలోనే రాధా కటాక్షం కోసం తనతోబాటు మరో వ్యక్తి కూడా తపస్సు చేస్తున్నాడని గ్రహించేశాడు సీతాపతి.

అతని పేరు శ్రీనివాస్.

ధనంలోనూ, చదువులోనూ, అందంలోనూ, సర్దాగా మాట్లాడటంలోనూ సీతాపతికన్నా తీసికట్టే శ్రీనివాస్. ఈ విషయాలన్నీ పరిశోధించి తెలుసుకున్న సీతాపతి అతన్ని పెద్దగా దృష్టిలో పెట్టుకోలేదు.

"అన్నట్టు శ్రీనివాస్ చాలా బాగా కథలు వ్రాస్తారండీ! నాకు మొన్నటివరకు తెలియనే తెలియదు, 'శీను' పేరుతో కథలు వ్రాసేది ఈయనేనని! నిజంగా ఎంత బావుంటాయో! మీరెప్పుడైనా చదివారా ?" తనతో మాటల సందర్భంలో అంటున్న రాధ వైపు విచిత్రంగా చూశాడు సీతాపతి.

రాధ కళ్ళలో అంతటి మెరుపును అతనెప్పుడూ చూడలేదు గూడా!

ఆ తరువాత ఎప్పుడు రాధను పలుకరించినా శ్రీనివాస్ కథల గురించి ప్రస్తావన లేకుండా సంభాషణ ముగిసేదికాదు.

ఆఫ్టరాల్ కథలవలన రాధకు తనకన్నా దగ్గరైపోతున్న శ్రీనివాస్‌ను చూస్తుంటే సీతాపతికి వేడి నూనెలో వేగుతున్నట్లనిపించేది.

దానికితోడు యీ మధ్య పండుగ కథలపోటీలో సెకండ్ ప్రయిజ్ సంపాదించాడు శ్రీనివాస్.

ఆ సంఘటనతో రాధ ముందు మరో అయిదడుగులు ఎదిగిపోయాడు శ్రీనివాస్.

ఈసారి రాధ ఉత్తినే వూరుకోకుండా శ్రీనివాస్‌కు పార్టీ అంటూ ఓ అభినందన సమావేశం ఏర్పాటు చేసింది. శ్రీనివాస్‌ను పూలదండలతో ముంచెత్తి ధారాళంగా పొగిడేసింది.

"మీకు రచయితలంటే చాలా యిష్టమనుకుంటాను" ఉండబట్టలేక అడిగేశాడు సీతాపతి.

చిద్విలాసంగా నవ్వింది రాధ.

"అవును. తమ కల్పనాశక్తితో పాఠకుల హృదయాలలో ఎన్నెన్నో అనుభూతులను రేకెత్తించే రచయితలంటే, ముఖ్యంగా శ్రీనివాస్ అంటే చచ్చేంత యిష్టం" నిక్కచ్చిగా చెప్పేసింది రాధ.

సీతాపతి పైకి నవ్వేసి లోపల ఏడ్చేశాడు.

అప్పటినుండీ ప్రయత్నాలు ప్రారంభించాడు సీతాపతి. తను కూడా కథలు వ్రాయాలి. పోటీలో మొదటి బహుమతి పొందాలి. బహుమతులు కాకపోయినా తను వ్రాసిన కథలు ఏదో ఒక పత్రికలో ప్రచురణ అయినా కావాలి.

అదే పట్టుదలతో కృషిచేశాడు సీతాపతి.

వారంరోజులు అహోరాత్రాలు కష్టపడి తను


Lets
do the
Goldspot
వారెవ్వా! వహ్వా!
ఇదేమరి గోల్డ్‌స్పాటింగ్ రోజు!
గోల్డ్‌స్పాటింగ్‌తో వహ్వా...
మజాయే మజా!
Is there a

చూసిన సినిమాలు, చదివిన నవలలు అన్నింటినీ తీరికగా జ్ఞాపకం చేసుకొని రాసిన వాక్యం వ్రాయకుండా ఓ కథ వ్రాసి పంపాడు. కానీ పాపమా కథ పట్టుమని పదిరోజులయినా పత్రికాఫీసులో నిద్ర చేయకుండా భద్రంగా సీతాపతిని చేరుకుంది.

సీతాపతికి కోపం తాటి ప్రమాణాన లేచింది.

"నాన్సెన్స్! ఈ పత్రికలవాళ్ళకు తలకాయ లేదు. లేకపోతే యింత కష్టపడి కథ వ్రాసి పంపిస్తే తిరుగు టపాలో పంపించివేస్తారా? శ్రమ జీవులంటే పత్రికలవాళ్ళకు యింత అవహేళనా? ఏమి అహంకారం? వీళ్ళకే వున్నాయను కుంటున్నారేమో పత్రికలు! తలుచుకుంటే తనూ క్షణంలో పత్రికను ప్రారంభించవచ్చును. తను గనుక పత్రిక పెడితే ముందు త్రిప్పిపంపేవి "శీనుగాడి కథలే!" సీతాపతి హృదయంలో కోపం సుళ్ళు తిరుగుతోంది.

కొద్దిసేపట్లో ఆవేశం తగ్గి ఆలోచనలో పడ్డాడు.

'ఛ! అయినా ఒక్క కథకే తనింత నిరాశ పడగూడదు! పత్రికలు ఎన్నివున్నాయి? ఇదొక్కటే కాదుగదా? రచయిత కావాలంటే ఎంత కష్ట పడాలి? పత్రిక స్వంతదైతే ఫర్వాలేదుగానీ, మరొకరి ద్వారా ప్రచురితం కావాలంటే కనీసం ఆ పరిశీలించే వ్యక్తికైనా వచ్చాలికదా!' ఎడతెగని ఆలోచనలతో కొట్టుమిట్టాడుతున్న సీతాపతికి మెరుపులా ఓ ఆలోచన వచ్చింది. ఆ ఆలోచన రాగానే హృదయభారం చాలా తగ్గిపోయినట్లు ఫీలయ్యాడు. నరాల్లోకి మాతనోత్సాహం దిగుమతి అయింది.

'ఆహా. ఎంత బ్రిల్లియంట్ ఆలోచన! భేష్, నీకూ బుర్రవుందిరా సీతాపతీ, కాదు కాదు కాబోయే రాధిపతీ' రాగయుక్తంగా తనను తాను అభినందించుకున్నాడు సీతాపతి.

ఆలశ్యం అమృతం విషమన్నట్లు వెంటనే చొక్కావేసుకొని బయలుదేరాడు.

సరాసరి పురాతన గ్రంథాలయంలోకి వెళ్ళాడు సీతాపతి. లయన్‌లావున్న లైబ్రేరియన్ని పట్టుకొని ఫలానా పత్రిక పాతకాపీలు కావాలని అడిగాడు.

అతనోసారి జూలులావున్న జుట్టును గమ్మత్తుగా కదిలేలా తలవూపి గర్జించాడు "ఎందుకని మీకు" అంటూ.

ఆ గర్జనకు లేడిలా వణికాడు సీతాపతి. తనెంతో సౌమ్యంగా అడిగినా ఆయనలా కరిచినట్లు ఎందుకు సమాధానం చెబుతున్నాడో అర్థంకాక తల్లడిల్లి, తెప్పరిల్లి "రిఫరెన్స్ కోసం" అంటూ గొణిగాడు.

అప్పుడే ఆహారం తినకోవడం పూర్తిచేసిన పులిలా త్రేన్చి ఓ రాక్‌వైపు చేయి చూపించాడు లైబ్రేరియన్.

బ్రతుకుజీవుడా అనుకుంటూ ఆ రాక్ వద్దకు పరుగుతీశాడు సీతాపతి.

చకచకా రాక్‌ను గాలించడం ప్రారంభించాడు. అరగంట తర్వాత సీతాపతి అన్వేషణ ఫలించింది. అయిదు సంవత్సరాల క్రిందటి ప్రత్యేక సంచికను తీసుకొని బయటపడ్డాడు సీతాపతి.

ఇంటికివచ్చి తాపీగా కూర్చొని ఆ ఫలానా

కల్తీ కథ

పత్రికలో ప్రథమ బహుమతి పొందిన కథ చదవడం ప్రారంభించాడు.

ప్రముఖ రచయిత పరాత్పరరావు వ్రాసిన ఆ కథను నిదానంగా చదవడానికి అరగంట పట్టింది సీతాపతికి.

"అబ్బా! ఎంత బాగా రాశాడీ రచయిత!" కథ ఆసాంతం చదివి మెచ్చుకోకుండా వుండలేక పోయాడు సీతాపతి.

ఓ తెల్ల కాగితం తీసుకున్నాడు. తను చదివిన కథలోని సారాంశాన్ని క్లుప్తంగా కాగితంమీద కెక్కించాడు. అంతా పూర్తయిన తర్వాత ఒకసారి చూసుకున్నాడు. క్లుప్తంగా కథ ఇది...

'మధు లక్షాధికారి. గీత మధ్యతరగతి యువతి. ఓ సంఘటనతో మధుతో గీతకు పరిచయ మేర్పడుతుంది. గీత కష్టాలను గమనించి మధు ఆమెకు తన ఫ్యాక్టరీలో ఉద్యోగం యిప్పిస్తాడు. వారిద్దరి పరిచయం ప్రణయంగా మారుతుంది. అయితే ప్రణయం పుష్పించి పరిణయంగా మారేలోపే ప్రళయం సంభవిస్తుంది. ఆఫీసులో గీతకు ఓ కార్మికునకు సంబంధమున్నదని పుకారు పుడుతుంది.

మధు గీతను అపార్థం చేసుకుంటాడు. ప్రేమించి పుచ్చుకున్న తన హృదయాన్ని వాపసు యిచ్చేయమంటాడు. కారణ మడుగుతుంది గీత. నా హృదయం స్థానంలో నీ హృదయముంది. నీది నీకిచ్చేస్తే నేను బ్రతకలేనంటుంది. కారణం నీకు తెలియదా అని ప్రశ్నిస్తాడు మధు. నాకు తెలియదంటుంది గీత. అయితే వినమంటూ ఓ కార్మికునితో గీతకు సంబంధమున్న విషయాన్ని ఎత్తిచూపిస్తాడు. అంతా విని శివ శివా అంటూ చెవులు మూసుకుంటుంది గీత. ఆ కార్మికుడు ఎవరో కాదని, అతగాడు తన అన్న అని, చిన్నప్పుడే వ్యసనాలకు బానిసై యింట్లోనుండి పారిపోయాడని, ఇప్పుడిప్పుడే అతన్ని మంచి మార్గంలోకి తీసుకురావడానికి ప్రయత్నిస్తున్నానని చెబుతుంది.

అంతా విని తాను అపార్థం చేసుకున్నానని తనను క్షమించమని అడుగుతూ గీతను ఆలింగనం చేసుకుంటాడు మధు.'

కథా సారాంశం సీతాపతి హృదయాన్ని గట్టిగా ఆకట్టుకుంది.

'ఈ కథను కొంచెం మార్చి, జస్ట్ పాత్రలను ట్విస్ట్ చేస్తే ఎలా వుంటుంది?' ఆలోచించాడు సీతాపతి.

ఈ కథ ప్రచురించి అయిదు సంవత్సరాలవుతుంది. ప్రవాహంలా వచ్చిపడుతున్న కథలలో యీ కథ ఎవరికీ గుర్తుండదు. గుర్తున్నా తనకొచ్చిన ప్రమాదం లేదు. ఎందుకంటే తను పాత్రలను ట్విస్ట్ చేస్తున్నాడు కాబట్టి!

ఆ కథనే ట్విస్ట్ చేసి పంపించాలని నిర్ణయించుకొని నిశ్చింతగా నిదురపోయాడు సీతాపతి.

ఆ మర్నాడే ప్రయత్నాలు ప్రారంభించాడు. రెండు దస్తాల తెల్లకాగితాలు, నాలుగు పేకట్ల సిగరెట్లతో కథనుపూర్తిచేశాడు. పాత్రలు, స్వభావాలు మారుతాయి. కథా గమనమంతా ఒక్కటే. శైలి అమోఘంగా వుంది. శిల్పం బ్రహ్మాండంగా కుదిరింది.

మరోసారి కథ జాగ్రత్తగా చదువుకొని కవరులో పెట్టి అడ్రస్ జాగ్రత్తగా వ్రాసి రిజిష్టర్ పోస్ట్‌లో మరీ పంపాడు కథల పోటీకి.

సరిగ్గా నెల రోజుల తర్వాత సీతాపతికి టెలిగ్రాం వచ్చింది. వణుకుతున్న చేతులతో టెలిగ్రాం విప్పి చదివిన సీతాపతికి ఆనందంతో స్పృహ తప్పుతున్నట్లనిపించింది.

కథల పోటీలో సీతాపతి కథకు ప్రథమ బహుమతి వచ్చింది.

ఆ తరువాత పది రోజులకు జరిగిన సన్మాన సభలో తన మెడలో దండ వేసి తనకేసి ఆరాధనగా చూస్తున్న రాధకేసి చూస్తూ నిండుగా నవ్వాడు సీతాపతి.

* * *

సుబ్బలక్ష్మి ఆ రోజు పొందిన అవమానం అంతా యింతా కాదు.

'పదిమందిలో వనజ తనను అంత అవమానిస్తుందా? బోడి కథలు రాసేది తనేనా? అలాంటి కథలు ఎన్నైనా రాయొచ్చు తలుచుకుంటే!' కడుపు మండిపోతోంది.

అయినా తనేమన్నదని? 'ఆ కథలో ఏమిటి బొత్తిగా అలా వ్రాశావ్? ఆడది అలా ఎక్కడైనా ప్రవర్తిస్తుందా?' అని అడిగింది. వనజ రాసిన కథ చదివి అభిప్రాయం చెబుతూ.

'ఎందుకు ప్రవర్తించదు! ఏదైనా రచయిత కలంలో వుంది గమ్మత్తు! అయినా రచనల గురించి నీకేం తెలుసులే' అంటూ పదిమందిలో ఛీత్కారం చేసింది వనజ.

తను ఎలాగైనాసరే వనజకు బుద్ధి చెప్పాలి. ఇంతవరకు వనజ చాలా కథలు వ్రాసింది కానీ, ఏ కథకూ పోటీల్లో బహుమతి రాలేదు. ఈసారి పోటీలో తను ఏదో బహుమతి సంపాదించాలి. అప్పుడుగానీ తెలుస్తుంది వనజకు తనంటే ఏమిటో!

మొత్తంమీద కథ రాయాలని నిర్ణయించుకొని ఓ శుభ ముహూర్తం చూసుకొని కాగితాలు, కలం ఖరీదు చేసింది.

దాదాపు పదిరాత్రులు కూర్చుని పది దస్తాల తెల్లకాగితాలను నలుపు చేసింది సుబ్బలక్ష్మి. ఏమిటో ఒక్క కథా సరిగా కుదరడంలేదు. తలా తోక వుండటంలేదు. కథా ప్రారంభం కొంచెం బాగా కుదిరితే, ముగింపు చెత్తగా వుంటోంది ఒకవేళ ముగింపు బ్రహ్మాండమైన మలుపు వచ్చినా ఎలా ప్రారంభించాలో అర్థం కావడంలేదు. అయినా పట్టువదలని 'విక్రమార్కుడి'లా మరో పది దస్తాల కాగితాలు ఖరాబు చేసింది. కానీ ఏ ఒక్కటీ సంతృప్తిగా ముగియడంలేదు.

నిరాశగా కాగితాలను కట్టగట్టేసి ఆలోచిస్తున్న సుబ్బలక్ష్మికి తారాజువ్వలాంటి ఆలోచన వచ్చింది.

ఆలోచన వచ్చిన మరుక్షణంలోనే తనను తాను అభినందించుకొని ఆచరణకు పూనుకుంది.

వెంటనే అటకమీద వున్న వారపత్రికల కట్టల్ని క్రిందకు దించింది. తీరికగా పుస్తకాలను వెదకడం ప్రారంభించింది.

సుబ్బలక్ష్మి తాను కొన్న ఏ పత్రికనైనా

దాయడం అలవాటు చేసుకుంది మూడేళ్ళనుండి. అది నేడు ఉపయోగపడింది.

సరిగ్గా మూడేళ్ళ క్రిందటి పండుగ ప్రత్యేక సంచికను చూస్తున్న సుబ్బలక్ష్మి కళ్ళు ప్రథమ బహుమతి పొందిన కథమైపు చూసి ఒక్కసారి ఆగిపోయాయి. గబగబా కథ చదివింది. అద్భుతంగా వుంది. రచయిత పేరు చూసింది. సీతాపతి!

వెంటనే తెల్లకాగితం తీసుకొని తను చదివిన సీతాపతి కథలోని సారాంశాన్ని వ్రాసుకుంది.

'గీత లక్షాధికారి ఏకైక పుత్రిక. మధు నిరుద్యోగ పేద యువకుడు. ఓ సంఘటనలో గీత కెంతో సహాయంచేసి గీత అభిమానాన్ని చూరగొంటాడు మధు. తనకు చేసిన ఉపకారానికి ప్రత్యుపకారంగా మధుకు తన తండ్రి ఫ్యాక్టరీలో ఉద్యోగం యిప్పిస్తుంది గీత. మధు–గీతల పరిచయం ప్రణయంగా మారుతుంది. ఆ ప్రణయం పరిణయంగా మారేలోపు ప్రళయం సంభవిస్తుంది. మధుకు ఫ్యాక్టరీలో పనిచేసే మరో అమ్మాయితో సంబంధమున్నట్లు తెలుసుకుంటుంది గీత. కోపంతో మధును నానా మాటలంటుంది. తన హృదయాన్ని వాపస్ యిచ్చేయమంటుంది. ఆశ్చర్యపోయిన మధు తన ప్రేమను తిరస్కరించడానికి కారణమడుగుతాడు. గీత తనకు తెలిసిన విషయం చెబుతుంది. అంతావిన్న మధు గీత తొందరపాటుకు చింతిస్తాడు. 'తనకు పరిచయమైన ఆ యువతి మరెవ్వరో కాదని, తన తోబుట్టువని, కుటుంబం – జరగని పరిస్థితిలో ఫ్యాక్టరీ కొచ్చి పురుషులతోబాటు పనిచేస్తున్నదని, ఆమెతో మాట్లాడటం చూసి అపార్థం చేసుకున్నావని' చెబుతాడు. విషయం గ్రహించిన గీత తన అల్పత్వానికి సిగ్గుపడి మధు నిండుమనసును అర్థిస్తుంది!

సీతాపతి విరచితమైన ఆ కథ సుబ్బలక్ష్మిని విశేషంగా ఆకర్షించింది.

'తను యీ కథను స్వల్పంగా మార్పులు చేసి మరో పత్రికకు పంపిస్తే సరి. ప్రవాహంలా వచ్చి పడుతున్న నేటి కథలలో యీ చిన్న నీటి బిందువును ఎవరు గుర్తిస్తారు? ఇలా చేయడం తప్పు కావచ్చును. కానీ తప్పదు!' దృఢంగా నిర్ణయించుకొని కార్యాచరణకు పూనుకుంది.

వారం రోజులలో కథ పూర్తయిపోయింది. తృప్తిగా ఓసారి చదివి చూసుకొని పండుగ కథల పోటీకి పంపించింది.

కథ పంపిన తర్వాత నిమిషాలు, గంటలు లెక్కబెట్టడం ప్రారంభించింది రిజల్టు కోసం. దాదాపు నెల రోజులకు తన కథకు ద్వితీయ బహుమతి వచ్చిందని తెలియపర్చుటకు సంతోషిస్తున్నామంటూ వచ్చిన టెలిగ్రామ్‌ను చూడగానే ఆనందంతో నోట మాట రాలేదు సుబ్బలక్ష్మికి.

ఆ మరుసటి రోజు పదిమంది ఆడవాళ్ళముందు వనజ వ్రాసిన కథలను విమర్శిస్తూ ఘాటుగా దులిపేసింది సుబ్బలక్ష్మి.

* * *

పండుగ ప్రత్యేక సంచిక వచ్చిన పది రోజులకు పోస్ట్‌లో వచ్చిన (సదరు పత్రికవారు రీడైరెక్టు చేసినవి) ఉత్తరాలను ఉత్సాహంగా పఠిస్తున్న సుబ్బలక్ష్మిని ఓ ఉత్తరం ఆశ్చర్యంలో ముంచెత్తింది.

తిరిగి ఆ పుత్తరాన్ని చదివింది.

కుమారి లేదా శ్రీమతి సుబ్బలక్ష్మిగార్కి –

అమ్మా,

ఈ వారం ప్రత్యేక సంచికలో తమచే విరచితమైన కథ చదివాను. అమోఘంగా వుంది. నాకెంతో ఆనందం కూడా కలిగింది. ఎందుకంటే దాదాపు ఎనిమిది సంవత్సరాల క్రితం యిదే నా కథ ఫలానా పత్రికలో ప్రచురింపబడింది. సదరు పత్రిక తాలూకు నావద్ద దాచుకున్న కాపీ నా భార్యామణి తప్పిదం వలన మరికొన్ని పుస్తకాలతో కలిసి నన్ను విడచి వెళ్ళిపోయింది (కూరగాయల కొస్తాయని చిత్తు కాగితాలవాడికి అమ్మకోవడం వలన). ఆ కాపీకొరకు నేను కొంత ప్రయత్నంచేసి ఫలించక పూరుకున్నాను. తిరిగి మీ దయవలన నా కథను ఈ వారం పత్రికలో చూసుకోగల్గాను. పేరు ఎవరి దైతేనేమిలెండి, మళ్ళీ నా కథ అచ్చుపత్రికలో నాకు దొరికింది అందుకు మీకు ధన్యవాదాలు. మరో విన్నపం. నా కథ ప్రచురింపబడిన పత్రిక కాపీ మీ వద్ద వున్నదని యీ సంఘటన వలన రూఢి అవుతున్నది. దయచేసి ఆ కాపీ నాకు పంపినయెడల (అందులోనైతే కథతోబాటు నా పేరుగూడా వుంటుందనే దుర్బుద్ధి సుమండి) మీకు తగిన పారితోషికం పంపగలవాడను.

కృతజ్ఞతలతో

పరాత్పరరావు.

ఉత్తరం మడిచి నొసలు చిట్లించి మరీ ఆలోచించింది సుబ్బలక్ష్మి. తను కాపీ గొట్టిన కథా రచయిత 'సీతాపతి' అయితే ఈ 'పరాత్పరరావు' ఎవరో ఎంత ఆలోచించినా అర్థంగాక అమృతాంజనం సీసాదగ్గరికి పరుగుతీసింది సుబ్బలక్ష్మి. ★

లోకులకు కాకులు

లోకులు కాకులు – లోకులు కాకులు అని పలువురు కేకలు పెడుతుంటే
ఆ కేకలు విని విని కాకులు ఒకట్టై లోకులమీదకు ఒక లేఖను విసిరాయి.

లోకులకు కాకులు వ్రాయులేఖ :–

తాళి పెళ్ళి కాదు మాది – ఎగతాళి బ్రతుకసలే కాదు
కడదాకా కలిసి బ్రతికే అనురాగపు దాంపత్యం మాది
తాళి కడతారు మీరు – ఆలుమగల మంటారు
కలిసి కడతేరలేక కొందరు విడాకులందుకుంటారు

మాలో గూడులేనివారు లేరు ఒకరి గూడు కోరుకోరు
మీలో ఎందరివి సొంత యిళ్ళు? మీ బ్రతుకే అద్దె కొంపలపాలు

గుడ్లుపెట్టి కలిసి పొదిగి పిల్లలకై పరితపిస్తాం
ఏరుకొచ్చిన తిండిపెట్టి మా పిల్లల్ని మేం పెంచుకుంటాం
మీలోన మాయగాళ్ళు కడుపుజేసి పారిపోతే
పసిగుడ్డును పారేసే కన్నతల్లి అదే దౌడు

రెక్కలొచ్చిన మా పిల్లలు మాపై ఆధారపడరు
పౌరుషంగా పదిమందిలో స్వతంత్రంగా బ్రతుకుతారు
మీసమొచ్చినా పెళ్ళమొచ్చినా మిమ్మొదలరు కొందరు పిల్లలు
కన్నందుకు తల్లిదండ్రులు పోషించడం లా అంటారు

మా కెవరికైనా యెక్కడైనా తిండి కనిపించిందంటే
అందర్నీ పిలుస్తాం అందరం కలిసి తింటాం
మీలో కొందరు పెద్దలు పాపం! ఉన్నది తామే మేసేద్దామని
తక్కినవారిని తోలేస్తారు అడ్డు తగిలితే పాతేస్తారు

మాలో ఒకరు చచ్చిపోతే అందరం చేరతాం
దూరమైపోయినందుకు భోరుమని యేడుస్తాం
పాటివాడి శవం రోడ్డు పక్కన కుళ్ళుతుంటే
ఎందుకొచ్చిన గొడవంటూ పక్కనుంచి పోతారు మీరు
పైపెచ్చు పోజుకొట్టి మానవ జన్మ మహత్తరమని
మానవుడే దేవుడని దెయ్యం కబుర్లు చెబుతుంటారు

అందుకే యికమీదట లోకులు కాకులు అనొద్దు
నీతిలేని మీతో మమ్మల్ని కలపొద్దు

ఇట్లు
పలు గాకులు

— టి. ఎస్. ఎస్. రంగనాథ్

రంగుల
బొమ్మల కథ


మమ్మల్నే ఎదిరిస్తావా! ఎంత ధైర్యం!
ఈపిల్ల తల తీసేయండి!
అసలు మీకు తలలుంటేకదా! మీరూ, మీ వల్లకాటి నిబంధనలూను!.... వట్టి చెత్త!
రాజ్యంలో మిగతా జనం చెత్తకింద మారిపొయ్యారు!
చెత్తంటే నాకేం భయం లేదు!
ఆలిస్! ఏవిటో కలవరిస్తున్నావు చాలా సేపట్నుంచి- లే లే!
అబ్బ! ఏంకల బాబూ!
ఐపోయింది!

పరువు

కుప్పాల వెంకట సుబ్బారావు



ఆ రోజేదో శలవు రోజు.

మధ్యాహ్నం పూట ...

ఎండ పెళ పెళా కాస్తూంది బయట. లోపల గదిలో శ్రీహరిరావు ఏదో మేగజైను చదువుకోవడంలో లీనమై వున్నాడు.

అప్పుడొచ్చింది భ్రమరాంబ. ఇల్లు కాస్త ఎత్తైన ప్రదేశంలో వుండటం వల్ల, వీధిలోంచి రావాలంటే పది పదిహేను మెట్లెక్కి రావాలి.

అసలే భారీ కాయమూ ... మెట్లెక్కి రావడమూ...అందునా ఒకటే మని ఎండ...

భ్రమరాంబ గదిలోకి అడుగు పెట్టేటప్పటికి ఆమెని చాల నీరసం ఆవహించింది. కొద్దిగా ఆయాసమూ, చిన్నగా ఒగర్పు కూడానూ.

అయితే ప్రస్తుతం భ్రమరాంబను అవేవీ బాధిస్తున్న దాఖలాలు లేవు.

శ్రీహరిరావు పక్కన స్టూలు మీద తన కాయాన్ని జేరవేసి "ఇంకేముంది! మన పరువు పోయింది!..." అంది ఆవిడ.

కాస్త బొంగురు గొంతు ఆవిడది.

ఈ హఠాత్సంఘటనకి, పక్కనేదో బాంబు పేలినట్టు జడుసుకున్నాడు శ్రీహరిరావు. కుర్చీలోంచి పడబోయి తమాయించుకొని, "ఏమిటి? ప్రాణం పోయిందా?!" అన్నాడు కంగారుగా.

"ఖర్మ! ... అంతకంటే విలువైంది పరువు ... పరువు పోయింది" అంది భ్రమరాంబ.

శ్రీహరిరావు కాస్త తేరుకొని, "కాస్త వివరంగా చెప్పవోయ్" అన్నాడు.

"ఆరు నెలలయి మీరు 'మిక్సర్' కొందాం కొందాం అని మురిపిస్తూ వస్తున్నారా! నేనేమో ఇరుగు పొరుగు వీధులక్కూడా చెప్పేశానా ఇలా మేం 'మిక్సర్' కొనబోతున్నాం అని! ఊళ్ళో వాళ్ళందరూ కొనుక్కున్నారుగాని మనం మాత్రం కొనకపోతిమి! ఈ రోజు చివరకి అప్పలమ్మ వాళ్ళు గూడ కొనేశారు. ఇంకెందుకు మనం బ్రతుకు బ్రతికి!" అంది భ్రమరాంబ.

శ్రీహరిరావుకి గొంతులో వెలక్కాయ అడ్డం పడ్డట్టయ్యింది.

* * *

తనను భ్రమరాంబ పెళ్ళాడిన తొలి రోజులవి ...

భ్రమరాంబ అప్పుడు సన్నగా, రివటలా బావుండేది. గొంతు గూడ బొంగురుగా వుండేది గాదు.

"మీకో సంగతి చెబుతా! జడుసుకోకుండా వుంటారా!" అంది.

శ్రీహరిరావు తలూపేడు.

"మన పెళ్ళికి ముందే నేనో అబ్బాయిని ప్రేమించేను" అంది.

ముందైతే జడుసుకోనన్నాడుగాని, తీరా చెప్పేక జడిచేసుకున్నాడు శ్రీహరిరావు.

అప్పుడామె కిలకిలా నవ్వింది. అప్పట్లో ఆమె అలాగే నవ్వేది.

నవ్వి, "ఆ అబ్బాయి మరెవరో కాదు, మీరే!" అంది.

శ్రీహరిరావు కొద్ది కొద్దిగా తేరుకుంటుంటే, తమ ఇంటి ముందుగా రోజూ అతను కాలేజీకి వెళ్ళొస్తున్నప్పుడు తమ కిటికీలోంచి ఎలా తొంగి తొంగి చూచేదో, 'అతనే నీ కాబోయే మొగుడు' అని తన తల్లి తనవెలా పూరిస్తుండేదో, ఆ వివరాలు చెప్పింది.

ఆ దెబ్బతో ... తమది పెద్దలు కుదిర్చిన వివాహమే అయినా ప్రేమ వివాహంగానే భావించుకొని, శ్రీహరిరావు భ్రమరాంబని ఆ రోజు నుంచి ప్రేమించడం మొదలు పెట్టేడు.

పెళ్ళైన కొద్ది రోజులకే, శ్రీహరిరావుకి వూళ్ళో ఉద్యోగ మొచ్చింది. అప్పుడందరూ అదంతా భ్రమరాంభ అదృష్టమే అన్నారు కూడాను!

ఆ విధంగా తను కొత్త ఉద్యోగంలో చేరి, కొత్త వూళ్ళో, కొత్త పెళ్ళాంతో, కొత్త కాపురం పెట్టబోతున్నప్పుడు, కూతుర్ని సాగనంపుతూ, భ్రమరాంబ గారి అమ్మగారు శ్రీహరిరావుని ప్రక్కకి పిలిచి, కొన్ని జాగ్రత్తలు చెప్పేరు.

"నాయనా శ్రీహరిరావూ! భ్రమరాంబ చిన్నప్పట్నుంచీ చాల గారాబంగా పెరిగిన పిల్ల, ఆమె అదృష్టంకొద్దీ, మీ అమ్మా వాళ్ళు నిన్నామె చేతుల్లో పెట్టేరు, తొలి నుంచీ ఆమె మాటకు ఎదురు చెబితే సహించడం అలవాటు కాలేదామెకి ముందుగా నేనీమాట చెబితే, నువ్వు తగిన జాగ్రత్తగా వుండగలవని మువ్వు నీ కాపురాన్ని పచ్చగా పదికాలాలపాటు చూచుకోగలవని చెబుతున్నాను నీకు నేను చేయగలిగిన సాయం ఇదొక్కటే!" అంది.

ఆమె చేసిన సాయానికి బిత్తరబోయి "థాంక్స్" చెప్పాడు శ్రీహరిరావు.

కొత్త కాపురం పెట్టీ పెట్టగానే, భ్రమరాంబ శ్రీహరిరావుని 'భర్త'గా చూడటం మొదలు పెట్టింది, భ్రమరాంబ ఉద్దేశ్యంలో భర్తంటె ఏమిటో తెలీక. శ్రీహరిరావు ఆమెని ప్రేమించ బోయేవాడు. అయితే ఇప్పుడామె ప్రేమంతా స్టీలు పాత్రల మీదకీ, కళాయి గిన్నెల మీదకీ, డోర్ కర్టెన్ల మీదకీ, మంచాలు, కుర్చీల మీదకి మళ్ళిందాయె!

"ఇదెక్కడి గొడవోయ్" శ్రీహరిరావు.

"ఛీ.. మీకేం తెలీదు. ఒక్కసారి ఇరుగు పొరుగు ఇళ్ళకు వెళ్ళి చూచి రండి. ఒక్కొక్కళ్ళ ఇళ్ళలో ఎన్నెన్ని సామానులు...

పరువు

వస్తువులు వున్నాయో! ఇంటి నిండుగా సామాను లేకపోతే అదేం ఇల్లు చెప్పండి. ఇకనుంచీ మనం కూడ ఒక్కొక్క వస్తువే అమర్చుకోవాలి" అంది భ్రమరాంబ.

"ఇప్పుడు మనకేం తక్కువోయ్. మీ అమ్మగారి పుణ్యమాని మనకు కావల్సిన కంచాలు – మంచాలు వున్నాయి గదా!" శ్రీహరిరావు అమాయకంగా అన్నాడు.

"ఖర్మ! సామానంటే కంచాలూ గాసులూ కాదు. అవి ఏ అడుక్కుతినే వాడికైనా వుంటాయి."

"......" శ్రీహరిరావు

ఓ ఫైన్ నైటు– "మనం అర్జంటుగా రెండు స్టీలు బిందెలు కొనాలండీ" అంది సీరియస్సుగా భ్రమరాంబ.

"అర్ధరాత్రి బిందెల దరువేమిటోయ్!" శ్రీహరిరావు.

"మీకేం, అలాగే అంటారు పేరుకి పెద్ద ఎల్ డి. క్లార్కు, ఇంట్లో చూస్తే ఈగలు గూడ వుండవు. 'మీ ఇల్లేమిటి? ఇంత బోసిగా వుంది' అని ఇరుగు పొరుగు అంటూంటే తల తీసేసినట్టుగా వుంది" భ్ర రాంబ.

"సరే! స్టీలు బిందెలే గదా! ఈసారి పండక్కి మీ అమ్మగార్ని అడుగుదాంలే" శ్రీహరిరావు.

"అబ్బ! మీ కెంత ఆశో! ఎవరో ఇస్తే అది ముష్టి అవుతుందే తప్ప, మనం కొన్నటెలా అవుతుంది? మనం మన కష్టార్జితంతోనే సంపాయించుకోవాలి! అప్పుడే గొప్ప! అప్పుడే తృప్తి!" కనుబొమ ఎగరేసి ధీరోదాత్తంగా పలికింది భ్రమరాంబ.

భ్రమరాంబ అలా పలికినందుకు శ్రీహరిరావు న్యాయంగా ఆవేశం తెచ్చుకోవాలి!

కానీ ఆవేశం ఖరీదు మూడొందలు! అంచేతే ఆలోచనలో పడిపోయాడు శ్రీహరిరావు.

"అయినా ఇప్పుడు మనకి స్టీలుబిందెలెందుకో! ఎంచక్కా ఇత్తడి బిందెలున్నాయి గదా!" అన్నాడు.

అందుకు భ్రమరాంబ "ఇప్పుడు మనమున్నది ఏ యుగం?" అని తాపీగా ప్రశ్నించింది. ప్రశ్నించి "స్టీలు యుగం" అని ఆమే జవాబిచ్చింది ఇచ్చి, "స్టీలు యుగంలో వుంటూ చండాలంగా ఇత్తడి బిందెలు వాడుతామా!" అని తిరిగి క్వొశ్చన్ వేసింది వేసి, "అలా చేస్తే, ఇరుగుపొరుగు అందరూ మన ఇల్లు ఇల్లు అనరు పురావస్తుశాల అంటారు" అని దీర్ఘంతీసి భయపెట్టింది.

శ్రీహరిరావు కొంత కన్విన్స్ అయ్యాడు. ఇంకొంచెం ఓపికపడితే భ్రమరాంబ తనను పూర్తిగా కన్విన్స్ చేయగలదన్న సంగతి తేటతెల్లమై పోవడంతో, అంత దాకా తెచ్చుకునేకంటే, ఆస్టీలు బిందెలేవో కొనేయడమే మర్యాదగుంటుందని, నిర్ణయించుకొని, "నువ్వంత ముచ్చటపడుతున్నప్పుడు ఇక కాదనేదేముంది, అలాగేకానీ" అన్నాడు.

ఆ మాటతో మూడొందలు పోతే పోయాయిగానీ, "భర్తంటే మీరే!" అన్న భ్రమరాంబ కాంప్లిమెంటొకటి దొరికింది శ్రీహరిరావుకి

అయితే, ఈకాంప్లిమెంట్ వెనుక 'అంతంకాదిది ఆరంభం' అనుకథొకటి దాగుందని శ్రీహరిరావుకనుక్కోలేకపోయాడు.

ఆ కథా కమం బెట్టిదనిన ...

"ఏమండీ! ఈ రోజు మనింటికి గెస్టులొస్తున్నారు" అని వేడుకగా చెప్పిందో రోజు భ్రమరాంబ.

గెస్టులకి ఘోస్టులకీ తేడాతెలీని శ్రీహరిరావు ప్రత్యేకించి బాధపడలేదు.

ఆ సాయంత్రం భ్రమరాంబ చెప్పిన గెస్టులు రానేవచ్చారు.

"మీ ఇంట్లో స్టీలుబిందెలు గూడాలేవా!" అని మొన్నెప్పుడో ఆశ్చర్యపోయిన ప్రక్కింటి




ఇప్పుడు 20 పై. తగ్గింపుతో అందుకోండి
ట్రిలో
ఇప్పటికే ఇతర వాటికన్న 25% తక్కువ ఖరీదైన నీలి డిటర్జెంట్ బిళ్ళ!
ట్రిలోతో వచ్చే నురుగు ఎక్కువ—గనక మీరు మరెన్నో బట్టల్ని ఉతికే వీలు. మరే యితర డిటర్జెంట్ బిళ్ళతో కన్న మరింత ఎక్కువగా!
ట్రిలో ఎంతో బాగా శుభ్ర పరుస్తుంది—బాగా మురికి పట్టేసిన మీ బట్టల్ని కూడా శుభ్రపరచగల శక్తిగలది యిది. దీంట్లోనే గల నీలి మందు మీ బట్టల్ని మరింత తెల్లగా, తాజాగా రూపొందిస్తుంది.
ట్రిలో మరెంతో కాలం మన్నుతుంది—ఇది ముద్దగా అయిపోదు. దీన్ని పూర్తిగా అరిగిపోయేదాకా వాడే వీలు.
అదనంగా నురుగు
అదనంగా శక్తి
అదనంగా పొదుపు
NEW Triple action
Trilo
BLUE DETERGENT WASHING TABLET
Extra lather • Extra power • Extra economy •
A Godrej Product
ఇప్పుడే కొని చూడండి—త్రివిధ చర్యగల ట్రిలో ఎంత ఎంతెంత మేలైనదో!
గోద్రెజ్
ఉత్పాదన
CHAITRA-G-144 TEL

ప రు వు

పిన్ని, ఆవిడ అనుయాయులు భ్రమరాంబ చెప్పిన గెస్టులు.

"మొత్తానికి స్టీలుబిందెలు కొన్నారన్న మాట!" అని పిన్నిగారు అదోరకంగా ఆశ్చర్యపోతూంటే, భ్రమరాంబ లోపల్లోపల సంబరపడిపోతూ వాటిని ఏదుకాణంలో ఏతతరేటుకి కొన్నాదో వివరిస్తున్నంతలో...

"అయ్యో... ఆ దిక్కుమాలిన దుకాణమే దొరికిందా మీకు! అక్కడంతా మోస మమ్మాయ్! అయ్యో అయ్యో ఎంత మోస పోయారు ?! నిజం స్టీలువి వాడు చస్తే అమ్మడు. ఒక్కసారి తోమేవంటే పైస్టీలు పూతంతా వూడిపోయి ఇనుము బైట పడుతుంది. పడకపోతే వాటిని కోయించు కుంటాము" అందిపిన్ని మళ్ళీ, "అన్నట్టు ఈ మధ్య బొంబాయికి మాకు తెలిసినవాళ్ళు వెళ్తూంటే అక్కడనుంచొక చల్లగుత్తి తెప్పించాను. ఎంతబావుందో! రేపొస్తావు గదూ... చూద్దువుగాని. ఏమైనా బొంబాయి బొంబాయే మనూరుమనూరే! ఏమంటావు?" అంది పిన్ని.

"అంతేగా పిన్నీ..." భ్రమరాంబ.

అర్థాతి – "ఇష్టంలేకపోతే ఇష్టం లేదని చెప్పాలిగాని, ఇనపబిందెలు కొనిపెడ తారా!" అని యధాప్రకారం తగులుకుంది భ్రమరాంబ

"అబోదిబో" శ్రీహరిరావు

ఆ తరువాత ఎన్నిసార్లు తోమినా పై పూత వూడనప్పటికీ, ఆ పైపూత ఎప్పుడో సారి వూడిపోయేదే!... అని తీర్మానించు కొంది భ్రమరాంబ అది వేరే కథ!

ఆ తరువాత జరిగిన కథలో, తను 'పిన్ని' చుట్టూ తిరుగుతూ, తనచుట్టూ శ్రీహరిరావుని తిప్పుకుంటూ ఇద్దరుపిల్లల్ని కనేసి శ్రీహరిరావుకి వేసెక్టమీ చేయించింది భ్రమరాంబ. అటకల మీదకి, అలమార్లలోకి చిన్నవీ చితకవీ బోలెడు సామానులు సంపా యించింది.

తనేమో కొంచెం ఒళ్ళు చేసింది. గొంతు కాస్త బొంగురు పోయింది.

"అందుకు కారణం వన్నస్థానం మవ్వాడిపోసుకోవడమే" అంటాడు శ్రీహరి రావు.

"ఏం తెలివి శుద్ధ బుద్ధావతారమాయె

లౌక్యం

జంతువుని పట్టుకొని
నోటితో చీల్చి
రక్తాన్ని పీల్చి
పచ్చిగా తినివేస్తుంటే
రాక్షసుడు;
గొర్రెను కొని, పెంచి
ఇతరులతో
చంపించి
వండించి
పెట్టించుకొని తింటే
నాగరికుడు.

– రావి రంగారావు

తమరు. ప్రతి చిన్నదానికి పాఠాలు చెప్పి చెప్పి నా గొంతు ఇలా అయింది" అంటుంది భ్రమరాంబ.

సరే... గొంతు గొడవాదిలేస్తే, మిగిలేది గోడల గొడవ

అందరిళ్ళలోనూ కుర్చీలుంటాయి గాని, భ్రమరాంబగారింట్లో గోడకుర్చీలు కూడ వుంటాయి.

అదెలాగ అంటే...

ఎదురింటి అత్తగారు కొన్న లేటెస్ట్ మోడల్ సోఫాసెట్టు చూశాక, అలాంటి దొకటి తమ ఇంట్లో లేకపోతే ఇంటి పరువు నట్టేట్లో కలిసిపోతుందని తీర్మానించింది భ్రమరాంబ

"చాలే సంబడం! ప్రక్కింటి పిన్నిగారి దయింది. ఇక ఎదురింటి అత్తగారా! అత్తగారి ఆయనగారికి జీతంకంటే గీతం లావు! వాళ్ళకీ మనకీ పోలికేమిటి ?" అని అంపకాలప్పుడు అత్తగారు చెప్పిన 'జాగ్రత్త' సంగతి మరిచిపోయి ఓ రోజు గట్టిగా కోపం చేసుకున్నాడు శ్రీహరిరావు.

ఫలితమేమిటనిన ?! ...

కొంపలో కన్నీటి కాలువలు... ఫెంటె త్తుకు పడవవలసి వచ్చింది మూడ్రోజులు. దానికితోడు 'మూగనోము'... 'మౌనవ్రతం' 'పొయ్యిలోపిల్లి' ... మూడో నాటికల్లా ఆత్మహత్య చేసుకోవాలన్న కోరిక పుట్టింది శ్రీహరిరావుకి.

ప్రాణంమీద తీపితో సోఫాసెట్టు కొన్నాడు శ్రీహరిరావు, పి. యఫ్.లోనుబెట్టి.

సోఫాసెట్టొచ్చేక, ఛైర్స్‌ని వాల్స్‌కి హేంగ్ చేసింది భ్రమరాంబ.

ఏదో పనిమీద గోడపక్కకెళ్తే, ముక్కు పచ్చడయిందో రోజు శ్రీహరిరావుకి.

"ఒసేవ్ భ్రమరం. ఇంకా ఇవెందుకే ఇక్కడ! ఏ పాస్టిక్ సామానువాడికో ఇచ్చి దణ్ణం పెట్టేయక పోయావా ?" అన్నాడు.

"మీకేం బాబూ. మగమహారాజులు. వందరూపాయల కుర్చీ పన్నెండు రూపాయలైనా పడలేదు. మనసొమ్ము మనకక్కెరదులేపడివుంటుందని అవని చేసేమ!" అంది భ్రమరం

ముక్కువద్దంలో చూసుకోవడం తప్ప ఏంచేయులేక పోయాడు శ్రీహరిరావు.

ఆతరువాత కొద్దిరోజులకి, 'నా మొగుడు గొప్ప వాడుగదా అని భ్రమరాంబ అనుకుంటుందిగదా !' అన్నకక్కుర్తితో తనకు యు. డి. క్లర్క్‌గా ప్రమోషన్ వచ్చిన సంగతి ఇంట్లో చెప్పాడు శ్రీహరిరావు

క్షణికమైన సుఖాః కాశిసే జన్మంతా బాధపడటమంటే ఏమిటో ఆ తరువాతగాని అర్థమవలేదు శ్రీహరిరావుకి.

ఆ సంగతి అర్థమవడానికో పూటముందు జరిగిందేమంటే ...

మధ్యాహ్నంవేళ ... ఇంట్లో అక్కడ సామాను ఇక్కడ... ఇక్కడ సామాను అక్కడ ఒకటేపనిగా సర్దేస్తూ..."ఏమిటో ఆయనప్పుడే యు డి. క్లార్కుగూడ అయ్యారు. కొంపజూస్తే ఇలావుంది" అని భ్రమరాంబ ఆందోళన పడుతుండగా ఓ ఆగంతుకరాలు ఇంట్లో ప్రవేశించింది.

ఆవిడెవరో అర్థంగాక భ్రమరాంబ తేరిపార జూస్తుంటే, "నేను, వెనకింటి వదినగారి నమ్మాన్లే. ఇప్పుడే ఫోంబెడ్డు మీంచి దిగొస్తున్నాను" అందామె.

"మీ ఇంట్లో ఫోంబెడ్డుందా !" ఆశ్చర్యంగా భ్రమరాంబ.

"మరే ! మీకు గ్యాస్‌స్టవ్ వుందా !" వంటగదిలోకి తొంగిచూస్తూ, వెనకింటి వదినగారు.

"కూర్చోండి చెప్పుకుందాం ! ..."

"... ..."

"... ..."

ఆ రాత్రి – అర్ధరాత్రి మంచంమీంచి లేచికూర్చుంటే, "ఏమిటే వేళప్పుడు మెలుకువ వచ్చింది ?" అని అడిగాడు శ్రీహరిరావు.

"ఏమిటో వెధవమంచం. కాపురానికొచ్చిందగ్గర్నుంచి ఇదే ! ఓ పక్కకు దొర్లదు పొడుకువరదు ..."

'ఏదోవుంది యవ్వారం' శ్రీహరిరావు మనసులో.

వింత సేపటికీ తిరిగి పడుకోకపోతే, "ఏమిటేకథా ?" అని అడిగాడు శ్రీహరిరావు.

"ఓడబల్‌కాటూ, ఫో బెడ్డు కొనరూ !" ముద్దుముద్దుగా గునుస్తూ భ్రమరాంబ.

"ఎవరింట్లో చూశావ్"

"వెనకింటి వదినగారింట్లో..."

"అప్పయ్యగారేం చేస్తుంటారు ?"

"బ్యాంకులో ఆఫీసరుట"

"చూడూ, ఆఫీసర్లు డబల్ కాటూ, ఫోం బెడ్డుల మీదే పడుకోవాలన్న రూలేమైనా వుందేమోగాని, మనలాంటి గుమస్తాగాళ్ళకలాంటి రూల్సేమీ లేవు. పడుకో."

"మీదంతా చోద్యమండి ! ఫోంబెడ్డుల మీద ఇవి ఆఫీసర్లకి మాత్రమే అని గాని రాసుంటుందేమిటి ?"

"మనల్ని ఏడిపిద్దామని వాళ్ళలా రాయరే! మనమే మన సొంత బుద్ధి జ్ఞానాలతో తెలుసుకోవాలి ! అయినా ఈ మామూలు మంచం మీద పడుకుంటుంటేనే మనకి తెల్లారేదాకా మెలుకువ రాదు దగా ! మళ్ళీ ఫోంబెడ్డు అదీ అంటే...తొమ్మిదిగంటలకల్లా నాకు ఆఫీసు... నీకు వంటా..."

"నేను విద్దామంటే మీరు తెద్దామంటమే తప్ప నేను కొనమంటే మీరొనని చెప్పాడన్నారు ?!" మూతి ముడిచి, ముక్కు చీదుతూ.

అంటే అతిశయోక్తిలా వుంటుంది గాని, మళ్ళీ భ్రమరాంబ నిదరబోయుంది శ్రీహరిరావు నిదరు డబల్‌కాటూ, ఫోంబెడ్డూ తెచ్చేకే ! కో-ఆపరేటివ్ లోను ఆ విధంగా సద్వినియోగం అయింది.


మనుషులై పుట్టాక రకరకాల కోరికలు, ఆశలు, దురదలు వుంటాయి. అవి వ్యక్తుల్ని బట్టి, వస్తువుని బట్టి మారుతూ వుంటాయి. భోజనమే లేనివాడికి కడుపునిండా భోజనం చేయాలని వుంటుంది. కడుపునిండా భోజనమున్న వాడికి మరేవో సుఖాల మీదకి మనసు లాగుతూ వుంటుంది. కొందరికి బాగా డబ్బు సంపాయించాలని వుంటుంది. కొందరికి డబ్బు బాగా ఖర్చు పెట్టాలని వుంటుంది. కొందరికి అచ్చు కండగాతి–ఇంకొందరికి కీర్తి కండూతి ఇలా చిన్నోరకాల దురదలు. దురదల్లోకెల్లా శ్రేష్ఠమైన దురద పక్కవాడి కంటే అధికులమనిపించుకోవాలనేది !


పక్కింటివాడు వీలావున్నా మనం సచ్చగా వుండాలి. పక్కింటివాడు సచ్చగా వుంటే మనం మరింత సచ్చగా వుండాలి. ఇదీ సూత్రం.

ఈ సూత్రం తనకు తెలిసో తెలియకో తనతో జీర్ణించుకుపోయిన భ్రమరాంబ, పక్కింటావిడ కొత్తరకం గాజు సామాను కొంటే అది చూచి, "మీరు కొంచెం సహకరిస్తే మన ఇంటిని ఆధునీకరణం చేద్దాం" అంది.

శ్రీహరిరావు గుండె గతుక్కుమనగా, "మరివ్వాళిట్టా మవ్వు చేసిందేమిటి ?" అని అమాయకంగా ప్రశ్నించాడు.

"ఈదశాబ్దంలో బతుకుతున్నారన్నమాటే





ధర్మపథం

బులుసు వేంకటరమణయ్య

సాత్త్విక ప్రాముఖ్యం

సత్త్వ - రజ - స్తమో గుణాలు మూడు - ఇవి సర్వ ప్రాణి సామాన్యాలు. దేవ - దానవ - మానవులనే భేదం లేదు. సత్త్వగుణం వున్న వారిని సాధువులని, అమాయకులని అంటారు. రజోగుణం ఉన్నవారు ఔద్ధత్యాన్ని చూపుతూ ఉంటారు. తమో గుణం అధికంగా ఉన్నవారు మూర్ఖత్వాన్ని వెళ్ళడిస్తూ ఉంటారు మన పెద్దలు సత్త్వగుణాన్ని అలవరుచుకోవాలనే ప్రబోధిస్తూ ఉండడం అందరూ ఎరుగుదురు.

ఆత్మరక్షణకు సత్త్వగుణం ఎంతగానో సహకరిస్తుంది. సాత్త్వికులను ఎదిరించే వారు ఉండరు. ఒకవేళ ఉన్నా చాలా తక్కువగానే ఉంటారు. రజస్తమో గుణాలు కలవారు సాత్త్వికుల వలె ఉండక ఇతరులపై తిరగబడటం స్వాభావికం అందువల్ల వారిని వ్యతిరేకి చేసారూ, అపకారం చేసేవారూ ఉండడంలో ఆశ్చర్యం లేదు

మనస్సు చంచలమైనది కొన్ని సందర్భాలలో అది ఉద్రేకానికి గురికావడం సహజం సత్త్వం ఉద్రేకాన్ని అదుపులో పెడుతుంది. సత్త్వగుణం నశిస్తే ఉద్రేకం కలుగుతుంది. ఉద్రేకం వల్ల బలహీనత ఎక్కువ అవుతుంది. అది అనారోగ్యానికి కారణమవుతుంది ఇలా సాత్త్విక స్వభావం క్షీణించటవల్ల మనో వైక్లబ్యంతోపాటు శరీరారోగ్యం చెడుతుంది.

సత్త్వగుణం లోపించి రజస్తమోగుణాలు ప్రకోపించినప్పుడు, అనుకున్న పని కానప్పుడు విపరీత పరిణామాలు కలగడం జరగవచ్చు. మతిభ్రమ కలగవచ్చు ఉన్మాదావస్థకు దారి తీయవచ్చు. ఇట్టి స్థితిలో కొందరు ఆత్మహత్యకు కూడా పాల్పడిన సంఘటనలు కొన్ని కానవస్తున్నవి ఈ అంశాలను గమనించి రజస్తమో గుణాలకు లోను గాకుండా సత్త్వగుణాన్ని పెంపొందించుకొంటే అన్నివిధాలా క్షేమం దానివల్ల తాము బాగుపడడమేకాక, ఇతరులకు మేలు చెయ్యడం సాధ్యమవుతుంది ●

గావి, మీవన్నీ గతశతాబ్దపు బుద్ధులు! కాలమెంత స్పీడుగా ముందుకెళ్తోంది? కాలంతోపాటు బ్రతకలేకపోయాక ఇంకెందుకు మనం బ్రతుక్కు బతికి, ఎక్కడో సమాధుల్లో జీవిస్తున్నట్టు!"

"ఔరా! భ్రమరం! చిన్నిమాటలు నేర్చావే కానివ్వు. నాకు అప్పుపుట్టే పరపతి ఇంకా కాస్తో కూస్తో మిగిలింది. ఈలోగా నీ ఆధునీకరణ పూర్తయితే, నేను 'మంచి మొగుడు' అన్న కీర్తి దక్కించుకుంటాను. లేదా ఆ తరువాత ఏం జరగాలనుందో అదే జరుగుతుంది" ఏడుపుకీ - నవ్వుకీ అందని అలౌకిక స్థాయినందుకున్న శ్రీహరిరావు కర్మ సిద్ధాంతాన్నాశయించాడు.

"నేను మిమ్మల్ని కష్టపెడుతున్నట్టు గదూ! పోనీలెండి. ఇప్పటికి ఈలోకాలిటీలో మనదే మోస్ట్ మోడర్న్‌హౌస్ అన్న పేరుంది. మనల్ని, మన ఇంటినిమాచి చలుగురూ అసూయతో అట్టుడికి పోతున్నారంటే మీరు నమ్మతారో లేదో! ఇదంతా ఎవరికోసం!" ఎఫెక్టివ్‌గా వుండాలని కాబోలు ఆఖరి రెండు మాటలూ మరో రెండుసార్లు అంది.

ఆ విధంగా భ్రమరాంబ ఇరుగుపొరుగు

పరువు

మధ్య పరువుగా బతుకుతున్న సందర్భంలో కుడిపక్కింటావిడ మారిపోయి అప్పలమ్మ వాళ్ళు క్రొత్తగా దిగేసరికే ... ఓ లారీడు సామానుతో సహా దిగేరు

నాలుగురోజులైనా పరువుగా బ్రతకనీకుండా అప్పలమ్మవాళ్ళు పైవిధంగా దిగగానే దిగాలు పడిపోయింది భ్రమరాంబ.

సడన్‌గా ఆమె ఆరోగ్యం దెబ్బతినేసింది.

ఓ రోజు ఆమెకి కడుపులోమంట మరీ ఎక్కువగా వుంటే డాక్టరు దగ్గరకు తీసి కెళ్ళాడు శ్రీహరిరావు

బాగా పరీక్షించేక డాక్టరమ్మ ప్రిస్క్రిప్షను మీద, "అప్పలమ్మవాళ్ళు కొనుక్కున్నగా దెజీ" వారి స్లీలుబీరువా 5 x 3' సైజు" అని రాసిచ్చింది. దాన్ని మూడుపూటలా ఇంట్లో వాడి, ఆమెకి ఒంట్లో ఎలావుందో వారం రోజుల తరువాత చెప్పమంది. మరీఎక్కువగా వుంటే 'ఇదిగూడ కొనివాడండి' అని మరో ప్రిస్క్రిప్షనుమీద "టు - ఇన్ - వన్, మర్ఫీవారిది" అని రాసిచ్చింది.

ఆవిడెవరో మంచి డాక్టరే! మందులు బాగానే పనిచేసి భ్రమరాంబకి నయమవ్వించింది.


కాగాపోతే, ఎరియర్సూ, ఎకుములేటెడ్ పి ఎఫ్ లోనులు, కో ఆపరేటివ్ లోనులు, ఎల్. ఐ సి. లోనులు, బ్యాంకు పెర్సనల్ లోనులు, పండగ అడ్వాన్సులు, అక్కడా ఇక్కడా చేబదుళ్ళూ అన్నీ అయ్యాయి. 'ఇక మిగిలింది' ఒకే ఒక్కదారి!

*　　*　　*

ఆ రోజు సంతకం పెడుతూంటే, ఎన్నడూ లేనిది శ్రీహరిరావు చేయి వణికింది. రెవిన్యూ స్టాంపుల మీద సంతకం పెట్టడం ఇదే ప్రథమమా! ... ఎన్నిసార్లు పెట్టలేదు గనక! జీతాలందుకునేటప్పుడు, డిపార్ట్‌మెంటు మంచి లోనులు, అడ్వాన్సులు పుచ్చుకునేటప్పుడు, ఎల్. ఐ. సీ; కో-ఆపరేటివ్‌ల మంచి అమౌంటు లందుకున్నప్పుడు.

అయితే ఇది అలాంటిది కాదాయె!

కాబూలీవాడి ప్రామిసరీ నోటు మీద సంతకం నూటికిన్నూరుశాతం వడ్డీ తీసుకుంటున్నది వెయ్యే అయినా సంతకం పెడుతున్నది రెండువేలకి!...



డాక్టర్ సలహాలు

డాక్టర్ కె. వెంకటేశ్వరరావు

కె. వి. కలియంబాకం

రెండు సంవత్సరముల క్రితం కంటియందలి నల్లగుడ్డుయందు చిన్న తెల్లని మచ్చఏర్పడినది. ఇప్పుడు ఆ మచ్చ కొంచెముపెద్దదయినది. నాకు చాలా ఆందోళనగా ఉన్నది. నివారణోపాయము తెలుప ప్రార్థన.

ఈ తెల్లని మచ్చలను ల్యూకోమా అని అంటారు. ఈ తెల్ల మచ్చ కనుపాపకి అడ్డం కానంతవరకూ ఏ విధమైన ప్రమాదమూ ఉండదు. పూర్తిగా కనుపాప మూసుకుపోవటం జరిగితే అది మందులకి సాధ్యంకానప్పుడు కార్నియల్ గ్రాఫ్టింగ్ చేయువచ్చును.

కనుపాప భాగానికి కొద్ది మాత్రంగా ఈ మచ్చ అడ్డతగులుతూ ఉంటే డైలెటేషన్ చేసి తాత్కాలికంగా చూపు మామూలుగా ఉండేటట్లు చేయువచ్చును.

చూపుకి ఏ అవరోధమూ లేనప్పుడు ఆందోళన పడటం అనవసరం.

కె. వి. ఆర్. ఆర్. – కొత్తపేట

మా అబ్బాయి వయస్సు 5 సం.లు. పుట్టకతోనే రెండు పాదములు వంకరగా ఉన్నాయి. మోకాళ్ళు మాత్రమే సన్నముగా ఉంటాయి. పాదముల వంకరకు ఆపరేషన్ చేయించినాము. ఏ మాత్రము వంపులుతగ్గలేదు. పాదములు వంకరగా ఉండి మోకాళ్ళ సన్నముగ ఉండుటకు కారణమేమిటి ? దీనికి ఏమి చేయవలెను? వెన్నెముక మీద గోళీకాయంత కాయ వుండి మూత్రము చుక్కలుచుక్కలుగా రోజంతా పోస్తు ఉండేవాడు. ఆ కాయకు ఆపరేషన్ చేయించాము. అయినా మూత్రము చుక్కలు, చుక్కలుగా పోయుట తగ్గలేదు. మూత్రము ఈ విధముగా పోయుటకు కారణమేమిటి ? దీనికి చికిత్స ఏమిటి ?

ఈ లక్షణం మెనింగో మైలోసీల్ అనే రోగాన్ని సూచిస్తున్నది. వెన్ను పాము పైన గల పొరలు వెన్నెముకలో ఉన్న ఖాళీ ద్వారా బయటకి ఉబ్బటమే ఈ రోగం. ఈ కాయవంటి బాగంలో వెన్నుపాములో వచ్చే నరాలు కూడా ఉండటంవల్ల అవి ప్రేరేపింప బడటం జరిగి చుక్కలుచుక్కలుగా మూత్ర విసర్జన జరుగుతుంది. దీనికి అసలు కారణం ''స్పైనా బైఫిడా.'' దీనికి శస్త్ర చికిత్స చేయవలసి ఉంటుంది.

ఆర్ ఆర్ ఆర్ - చీరాల

గత నాలుగు సంవత్సరాలుగా ఫైలేరియల్ హైడ్రో సీల్ వలన బాధపడుచున్నాను. ఇక్కడ డాక్టరుని సంప్రదించి మందులు వాడినాను. ప్రయోజనము కన్పించలేదు. ఆపరేషన్‌తప్పక చెయ్యాలని చెప్పుచున్నారు. ఆపరేషన్‌కి భయపడి పూరుకున్నాను. ఇప్పుడు టెస్టికల్స్ మరింత పెద్దవగుచున్నవి.

హైడ్రోసీల్ నివారణకి శస్త్ర చికిత్స శ్రేష్టమయిన పద్ధతి. మందులవల్ల ఈ లక్షణం నయమవటం దాదాపు అసంభవం అనే చెప్పాలి.

ఆపరేషన్ చాలా తేలిక అయినదే ! భయపడటం అనవసరం. ఒక వారం, 10రోజుల ఆస్పత్రినుంచి వచ్చాక, విశ్రాంతి తీసుకొంటే సరిపోతుంది.

ఒ. జి. - తిరుపతి

నా వయస్సు 23 సంవత్సరములు. ఒక సంవత్సరమునుండి అతి మూత్ర వ్యాధితో బాధ పడుతున్నాను. గంటకోసారి మూత్రం విసర్జించాల్సి ఉంటుంది. లేకపోతే పొత్తికడుపులో నెప్పి, మంటగ ఉంటుంది. దీనికి కారణమేమిటి? నివారణోపాయం తెలుప ప్రార్థన ?

అతిగా మూత్ర విసర్జన జరగడం వల్ల అది అతి మూత్ర వ్యాదేనని తీర్మానించకూడదు. మామూలుగా అతిమూత్రవ్యాధి అనగానే డయాబెటిస్ అని అందరూ అనుకొంటారు.

అతిగా మూత్ర విసర్జన ఎన్నో కారణాలవల్ల జరగవచ్చును, మూత్రకోశపు గోడలలోని కండరాలు అతిగా ప్రేరేపింపబడటం, నరాల బలహీనత, అతిగా ద్రవ పదార్థాలను తీసుకోవడం ముఖ్య కారణాలవుతాయి. అరుదుగా మెదడు క్రింది భాగంలో ఉన్న పిట్యూటరీ గ్రంథిలో ఒక భాగం అయిన పోస్టీరియర్ పిట్యూటరీ సరిగా పనిచేయకపోవడం వల్ల ఇలా జరిగే అవకాశం ఉంటుంది. రోగ నిర్ధారణని బట్టి చికిత్స నిర్ణయించవలసి ఉంటుంది. ●

ప రు వు

ప్రాణంకన్నా విలువైన పరువు పోతున్నప్పుడు ఇక చేసేదేముంది గనుక !

వెయ్యిరూపాయలూ అందుకొని వీధిలో కొచ్చాడు శ్రీహరిరావు.

అప్పుడు బాగా చీకటి పడింది.

మెయిన్ బజారులోంచి నడుస్తూంటే, రకరకాల షాపులు రంగు రంగు దీపాల కాంతుల్లో, జిగ్ జిగేల్ మంటూ, ఒక్కసారి లోపలికి రమ్మని, రాకపోతే నీ జన్మ వ్యర్థమనీ చెబుతున్నాయి.

'మిక్సర్' కోసం తెచ్చిన డబ్బు మరెందుకోసమో అయిపోగలదేమోనన్న శంకతో అటూ ఇటూ చూడకుండా అర్జంటుగా ఇంటికేసి నడిచాడు శ్రీహరిరావు

ఇంటికెళ్ళేటప్పటికి ఇంటి ముందు వాతావరణమంతా భయానకంగా వున్నట్టు కన్పించింది. ఎక్కడెక్కడి జనం అక్కడే వున్నారు.

ఏం అర్థంగాక అయోమయంగా ఇంట్లో కెళిన శ్రీహరిరావుని పట్టుకొని, ''అప్పలమ్మ ఆత్మహత్య చేసుకుందండీ'' అంటూ భోరుమని ఏడ్చింది భ్రమరాంబ

''ఆర్నెల్లయి ఇన్‌స్టాల్ మెంట్స్ కట్టకపోతే, ఫర్నిచరుషాపు వాడొచ్చి, ఇంట్లో సామానంతా బయట కీడ్చి. ఈ రోజు మధ్యాహ్నం నానా రభస చేసాడు అప్పలమ్మ వాళ్ళ ఆయన మీద చేయి కూడా చేసుకున్నాడు ఆ అవమానం భరించలేక అప్పలమ్మ ఈ అఘాయిత్యానికి ఒడికట్టింది'' భ్రమరాంబ ఏడుస్తూనే చెప్పింది.

శ్రీహరిరావు గుండె నీరయిపోగా, మెల్లగా తెప్పరిల్లుకొని, ''మిక్సర్ కొంటావని డబ్బు తెచ్చానే'' అన్నాడు.

భ్రమరాంబ ఘొల్లుమని ఏడ్చేసి, ''నన్ను క్షమించండి'' అంటూ అతని పాదాల మీదకి జారిపోయింది.

భేతాళుడి (చెప్పని) చివరి కథ

వియస్సెస్స్ కవిత



పట్టు వదలని విక్రమార్కుడు చెట్టుపై నుంచి శవాన్ని దించి భుజాన వేసుకొని ఎప్పటిలా ఈ రోజైనా భేతాళుడికి దొరక్కూడదనుకుంటూ మౌనంగా నడవ సాగాడు. మామూలుగానే కొంచెం దూరం నడిచిన తర్వాత, శవంలోని భేతాళుడు –

"రాజా! నీవు యుగ యుగాల నుంచి పడుతున్న అవస్థ చూస్తుంటే నా మీద చాలా జాలి వేస్తోంది. మార్గాయాసం తెలీకుండా ఉండేందుకు గాను ఓ కప్పు కాఫీ సేవిద్దువుగాని రా!" అని విక్రమార్కుణ్ణి కోఠీలోని రాజ్‌మహల్ హోటల్లోకి లాక్కుపోయాడు.

ఓ పావుగంట సీటు కోసం వెతుక్కుని కూర్చున్న తర్వాత మరో అరగంటకు వచ్చిన సర్వర్‌కు భేతాళుడే రెండు కాఫీలకు ఆర్డరిచ్చాడు. (సారీ! విక్రమార్కుడు మాట్లాడ కూడదు గదా!) మరో గంటకు సర్వరిచ్చిన కప్పూసాసరు అందుకున్నాడై విక్రమార్కుడు భేతాళుని వైపు సూటిగా చూశాడు.

"సగం కప్పులోనూ, సగం సాసర్‌లోనూ ఉన్న యీ కాఫీలో దేన్ని తాగాలి?" అన్నట్టు గా ఉందా చూపు. అది గమనించిన భేతాళుడు చిన్నగా నవ్వాడు.

"దేంట్లోది తాగినా ఒకటే" అన్నట్టుగా ఉందానవ్వు.

అయినా భేతాళుడు కప్పులోదే తాగడం చూసిన విక్రమార్కుడు తాను కూడా కప్పునే పరిగ్రహించి పెదవుల కానించి ఓ సిప్ చేశాడు.

ఉత్తర క్షణంలోనే కాఫీ డికాక్షన్‌లా నల్లగామాడి (రి)న విక్రమార్కుడి వదనాన్ని చూసి భేతాళుడు సానుభూతిగా, "రాజా! ద్రాక్షా సవంలో తేనె కలిపి తాగే నువ్వు యీనాడు యిలాంటి కాఫీ త్రాగవలసి రావటం నిజంగా యీ హోటల్ అదృష్టం! ఓ చిన్న సహాయం మాత్రం చేయగలను. కాఫీలో పంచదార ఉందోలేదో తెలీకుండా ఉండగలందులకు ఓ కథ చెప్తాను విను" అంటూ బోరు కొట్టడానికి ఉపక్రమించ బోయాడు

మళ్ళీ భేతాళుడికి దొరికిపోతానేమో అన్న తొందరలో కప్పులోని కాఫీతో బాటు సాసరు లోది కూడా ఒక్క గుక్కలో తాగేసిన విక్రమార్కుడు, భేతాళుణ్ణి ఆగమన్నట్లు సైగ చేశాడు.

ఎప్పుడూ బుద్ధిగా కథ వినే విక్రమార్కుడు యిలా ఆపమనటం ఆశ్చర్యంగా తోచిన భేతాళుడు దాన్నించి తేరుకొనే లోగానే విక్రమార్కుడి ఓ చేయి భుజాన ఉన్న సంచీలోంచి ఓ టేప్ రికార్డర్ బయిటకు తీయడం, రెండో చేయి దాన్ని 'ఆన్' చేయడం అతివేగంగా జరిగిపోయాయి.

"భేతాళా! నువ్వు చెప్పదల్చుకున్న కథేదో నాకూ తెలుసు! అయినా నువ్వు మర్చిపోకుండా ఉండేందుకు మరోసారి విను, చెప్తాను" అంటూ అందులోంచి విక్రమార్కు కంఠస్వరం విన్పించ సాగింది.

భేతాళుడు ఓ సిగరెట్ వెల్గించి కుతూహలంగా ఆలకించ సాగాడు.

* * *

ఓ పూర్వ కల్పంలోని ఓ మహా యుగంలో హిగిరాజుగారు బ్రేక్‌ఫాస్ట్ చేస్తూ ఆకాశవాణి ప్రభాత ప్రసారం ఆలకిస్తున్నారు. హిగిరాజు గారంటే, హిమగిరి రాజుగారు! అయ్య

భారతదేశంలోని ఉత్తర ప్రాంతంలో ఓ భాగానికి ఆ రోజులో అధిపతి.

"ఆ..కాశవాణి, వార్తలు ... చదువుతున్నది విశ్వకర్మ. గత అయిదు రోజులుగా సాగుతున్న క్షీర సముద్ర మథనంలో నేడు ప్రతిష్టంభన ఏర్పడింది. దీనికి కారణం మందర్ శైల్ డ్రిలింగ్ మెషిన్ బరువు ఎక్కువై లోపలికి కూరుకు పోవటం అని భావిస్తున్నారు. అధికార పక్షం దేవతలు, ప్రతిపక్షం దానవులూ ఏర్పాటు చేసుకొన్న ఈ సహాయ సహకార ప్రణాళికలో కలిగిన ఈ ఆటంకం ఉభయ పక్షాల్లోనూ తీవ్ర సంచలనం రేపింది. శ్రీ శ్రీమన్నారాయణ్ గారి నాయకత్వాన ఏర్పాటైన ఏకసభ్య కమిటీ ముమ్మరంగా దర్యాప్తు నిర్వహిస్తోందనీ, ప్రత్యామ్నాయ ఏర్పాట్లు జరుగుతున్నాయని, వైకుంఠం నుంచి మా ప్రత్యేక విలేఖరి శ్రీ నారద్ పంపిన కడపటి వార్తలు చూపిస్తున్నాయి.. సత్యలోకంలో..."

సావధానంగా వార్తలు వింటున్న హిగిరాజాగారు పార్వతి పిలుపుతో ఉలిక్కిపడి తన లోకంలోకి వచ్చారు.

"ఏమిటమ్మాయ్?" అసహనంగా ప్రశ్నించారు.

పార్వతి కొంచెం ముఖం చిన్నబుచ్చుకుని "ఏం లేదు నాన్నగారూ! కబురేమయినా తెలిసిందేమోనని" అడిగిన పార్వతి వదనం చూసి రాజగారు బోల్డు బాధపడిపోయి—

"మరేం దిగులుపడకమ్మా! అల్లుణ్ణి వెండక్కు రప్పించే భారం వాది! నిన్ననే తుంబురావు వెళ్తుంటే కబురు పంపించాను కదా! వస్తాడ్లే!" కూతుర్ని సముదాయించాడు పాపం హిగిరాజాగారు.

ఇంతలోనే ఓ భటుడు వచ్చి నారద్‌గారు వచ్చారని చెప్పటం ఆయన లోపలికి అడుగు పెట్టడం ఒకేసారి జరిగిపోయినాయి.

"నారాయణ! నారాయణ! బాగున్నారా రాజగారూ!" అంటూ పరామర్శించిన నారద్‌కు ఎదురేగి—

"నమశ్శివాయ! నమశ్శివాయ! దయచేయండి" అంటూ ఉచితాసనం చూపించారు రాజగారు.

"అమ్మలూ! నారద్‌గార్కి ఉపాహారం ఏర్పాటుచేయి తల్లీ!" కూతుర్ని ఆదేశించి నారదులవైపు తిరిగారు రాజగారు.

"కొంచెం ఆలస్యం అయినా ఫర్వాలేదు!" అనుజ్ఞ ఇచ్చి నారదులవారు -

"రాజగారూ! తమరేదో పోగొట్టుకున్నట్టు అలా అశాంతిగా కన్పిస్తున్నారు..." ఆగిపోయాడు

"ఆ! అశాంతిగాక మరేమిటి?..." పరధ్యానంగా అని నాలిక్కొరుక్కున్నాడు రాజగారు

"ఫర్వాలేదు చెప్పండి" అభయమిచ్చి, నారదులవారు ఉపాహారానికి ఉపక్రమించారు

"-రేవాడినా! శీఘ్రవాడినా! అని అనుకోకండి! ఏ పుటలో ఏ పాముంటుందో? జర్నలిస్టు దగ్గర ఏ వార్త దొరుకుతుందో!"

"అందుకేనయ్యా నేనూ భయపడేది!" ఆవేదన వెలిబుచ్చాడు రాజగారు.

"రాజగారూ! మీకెందుకు! విషయం చెప్పండి చిటికెలో తేలుస్తాను!" హామీ ఇచ్చి ఓ గ్లాసుడు మంచినీళ్ళు త్రాగాడు నారద్

"ఇది కూడా ఆ ఆకాశవాణిలోకి ఎక్కించేవనుమా! కొంప మునుగుతుంది"

"హహ్హహా!" చిన్నగా నవ్వి, "అదేమిటి రాజగారూ! పోయినసారి మీ చేతులమీదే కదా ఉత్తమ విలేఖరి బహుమతి ఇచ్చారు నాకు! ఇంకా ఏడాది కూడా కాలేదు అయినా నా వార్త లెప్పుడన్నా కొంపలు కాల్చాయా?" ఓమారు చుట్టూ చూసి "పోనీ ముంచాయా?"

"ఇంతకు ముందులేదనుకో! కానీ ఇవాళ ఆకాశవాణిలో నీ వార్తలు వింటుంటే కొంప మునిగేటే ఉంది!"

"హమ్మయ్య! అంతమాట!"

"ఎంత మాటైతే నేమిటి! ఈ బృహత్తర ప్రణాళికని ఆ శ్రీమన్నారాయణ్ నా దగ్గర శతకోటి వరహాలు లోన్ తీసుకొన్నాడు తెలుసా?" ఆందోళనతో అన్నాడు హిగిరాజా.

"ఆ!" ఆశ్చర్యంగా నోరు తెరిచాడు నారద్.

"అవును! అసలే మాది పర్వత దేశం! పంటలు పండవు గదా! ఏదో మా రాజ్యంలో నీటి గనులకు కొదవలేదు కాబట్టి వాటిని ఎగుమతి చేసుకొని ఆహార ధాన్యాల్ని దిగుమతి చేసుకుంటున్నాము ఉహుం! నీకు తెలిందేముంది! అదీగాక పొరుగున ఉన్న పెద్ద రాజ్యం! అంతర్జాతీయంగా వింతో పలుకుబడి ఉన్నవాడు! ఇంకా మా అల్లుడి తరఫున ఏదో చుట్టరికం కూడా ఉంది గదా! ఇవన్నీ దృష్టిలో ఉంచుకుని నేను ఆయన అడిగిన ధనం ఇచ్చాను. పోనీ అప్పుగానే అనుకో! అప్పయినా ఈ క్షణ క్షణానికీ మారుతున్న పరిస్థితుల్లో ధనంపుట్టాలంటే ఎంత అవస్థగా ఉందో నీకు తెలిందేముంది? ఏకనమిక్స్‌లో పది పుస్తకాలు రాసినవాడివి! అసలు కుబేరవర్మ గారే మొండి చేయి చూపించారు! నాకు తప్పలేదనుకో!..." ఆగారు హిగిరాజాగారు.

"అంతేకాదు! ఏదో ఒడంబడిక ఉందని" నసిగాడు నారద్

"హార్నీ! వీడికేం తెలిసిందనుకున్నాను! అఖండుడు -పురిస్తే ఎన్ని బాటిల్స్ తాగమో చెప్తున్నాడు" అనుకొని ఆపులించబోయి ఆగిపోయిన హిగిరాజాగార్ని నవ్వుతూ చూశాడు నారద్!

మళ్ళీ మొదలెట్టాడు రాజగారు

"ఒడంబడిక అంటే, వ్రాతకోతల్లో ఏం లేదనుకో! ఏదో లోపాయకారీగామాటల్లో..."

"అదేమిటీ! మూడు రోజుల రహస్య శిఖరాగ్ర చర్చల్లో వ్రాత పూర్వక ఒప్పందం ఏదో కుదిరిందని ఆ శ్రీమన్నారాయణ్ పీయే విష్వక్సేన్ చెప్పాడే!"

"అన్నీ తెలుసు వీడికి! పైగా నాటకం! ఎంతైనా జర్నలిస్టు గదా!" లోలోపల అనవసరంగా తను బైట పడినందుకు చింతిస్తూ, కోటి బొత్తములు వర్చుకున్నాడు రాజగారు.

"ఆఁ ఏదో చేసుకున్నాం అనుకో! అయినా అన్ని కాన్ఫిడెన్షియల్‌గానే ఉంచమని ఆ నారాయణ అంటేనూ" కాసేపు నీళ్ళు నమిలి "ఇంతకూ నా భయం ఏమిటంటే?..."

చెప్తున్న హిగిరాజాగార్ని ఆపి,

"ఆయన ఇతర రాజ్యాలకన్నా మీకు అమృతాన్ని ట్వంటీ పర్సెంట్ తక్కువరేటుకు సప్లై చేస్తానన్నాడు... ఐ మీన్ హామీ ఇచ్చాడు అంతేగదా!" అన్నాడు నారద్ ది గ్రేట్ జర్నలిస్ట్ ఆఫ్ ఆకాశవాణి

"ఎంతైనా నీవు అవతలి పక్షానికి హితుడివి! కాకుంటే ఈ విషయాన్ని... హమ్మ! హమ్మమ్మా!" లోపల కాసేపు ఆశ్చర్యపడి నారద్‌కు కొంచెం దగ్గరగా జరిగాడు.

"ఇంతకూ అసలు సంగతేమిటంటే..."

"ఇప్పుడు పాల సముద్రంలో అమృతం దొరుకుతుందా? దొరకదా ? దొరికితే ఎంత? యీ ఎగ్రిమెంట్ అమలవుతుందా ? యిదేగా మీ సందేహం !" తలాడించాడు హిగిరాజా.

"చెప్తాను విను !" బహుశు ఏకంచేసి "చెప్పేవాడికి అడిగేవాడు లోకువ" (ఇది దేవలోకంలోని సామెత) అన్నట్టు ప్రారంభించాడు. అసలు కథేమిటంటే – మన ఎస్. నారాయణ బ్రహ్మచారికదా! ఆయన్ని, ఆయన త్రిలోక నాయకత్వాన్ని చూసి ముచ్చట పడిపోయి సముద్రం గారు తన కూతురు లక్ష్మినిచ్చి వివాహం చేద్దామనుకున్నారు. అయితే అల్లుడికి తగిన కట్నం యివ్వాలంటే ఆయనకు స్తోమత లేకపోయింది! అసలే రాజ్యంలో ద్రవ్యోల్బణం ఎక్కువగా ఉంది! అందునా మాంద్యం శాతం లోటు బడ్జెట్! ఇంతలో యీ మధ్య ఆయన దేశంలోని శాస్త్రవేత్తలు సహజ వనరుల కోసం అశ్వనీదేవతల నాయకత్వంలో అన్వేషణ మొదలు పెట్టారు. అప్పుడే యీ అమృతం గని మొదలైంది. అయితే దీన్ని అతి కాన్ఫిడెన్షియల్‌గా ఉంచి లేబొరేటరీలో పరీక్షలు గట్రా చేసి, ఎలుకలు పగుల గొట్టుకుని (ఎవరివి వారే) ఇది చాలా గొప్ప ఔషధ రాజమనీ, సంజీవిని కంటె గొప్పదని, దీన్ని సేవించినవాడు నిత్యయౌవ్వనుడు, ఆకలి దప్పులు లేని వాడని తేల్చారు. కాని ..." క్షణం ఆగాడు నారద్

"ఆఁ! ఆఁ! తర్వాత !..." మరికొంచెం జరిగాడు హిగిరాజా–

"కాని దాన్ని వెలికి తీయాలంటే చాలా ఖర్చవుతుంది. భరించే స్తోమత తన ఖజానాకు లేదు. ఆయన ఉన్నత స్థాయిలో చర్చలు జరిపి చివరకు దీన్ని మన శ్రీమన్నారాయణ్ చేతిలో పెట్టాడు. గనిని పూర్తిగా భేదించి అమృతం బయటకు తీసి తనకు సగం యిచ్చేటట్టు, మిగతా సగంతో తన కుమార్తె శ్రీలక్ష్మి నిచ్చి కట్టబెట్టేట్టు! ఇది దేవ రహస్యం. అయితే దీన్ని మొదట ఒప్పుకోక పోయినా ఆ పిల్ల లక్ష్మీదేవిని–బంగారు తల్లి గదామరి! చూసే సరికి ఆ నారాయణ్ మనస్సు మారిపోయి ఇందుకు ఒప్పుకున్నాడు. తన దగ్గరా చాలినంత ధనం లేదు కాబోలు నీ దగ్గరకు..."

"అది సరేనయ్యా! మరి తన కొచ్చే ఆ సగంలో నా కెంత ఎక్స్‌ట్రా చేస్తాడు? ఆ ప్రతి పక్షులను కూడా కలుపుకున్నాడు మరి ?"

"యిది యింకో దేవ రహస్యం !..." కాలమూచిక వైపు దృష్టి సారించాడు నారద్.

విషయం గ్రహించిన హిగిరాజా కేకేశాడు. "అమ్మాయ్ పారూ ! యివ్వాళ నారద్ మన గెస్ట్‌గా ఉంటారని చెప్పు అమ్మతో !"

చిర్నవ్వు విసిరి నారద్ తిరిగి ప్రారంభించాడు.

కార్లకి పెయింట్ వేసే మరమనుషులు !

ప్రయాణీకుల కార్ల తయారీలో రెండవస్థానం ఆక్రమిస్తున్న నిస్సాన్ మోటారు కంపెనీవారు కార్ల పెయింటింగ్‌కు మర మనుషులను ప్రవేశపెడుతున్నారు కార్ల పరిశ్రమలో వెల్డింగ్, పెయింటింగ్ పనులు మానవులకు ప్రమాదకరం, అనారోగ్య హేతువు, అందువలన యీ పనులకు మర మనుషులను వుపయోగించడం ప్రారంభించారు. నిస్సాన్ మోటార్సు, టొయోటో, అమెరికా లోని సెంట్రల్ మోటారు కార్పొరేషన్ వారు వెల్డింగ్ పనులకు పూర్తిగా యిప్పటికీ మర మనుషులను వుపయోగిస్తున్నారు. నిస్సాన్ మోటారు కంపెనీవారు పెయింటింగ్‌కు 36 మరమనుషులను ప్రవేశ పెడుతున్నారు.

"సముద్రంగారితో జరిగిన అగ్రిమెంటులో ఇంకా చాలా క్లాజులున్నాయి. అమృతంతో బాటుగా లభించే యితర వనరులేమున్నాసరే అది నారాయణ్‌కే చెందాలి! వాటిమీద ఆయనకు పూర్తి హక్కు ఉంటుంది. దొరికిన అమృతం శుద్ధి చేయటానికి అయ్యే ఖర్చు సముద్రంగారే భరించేటట్టు..."

"అది సరే..."

"అసలు విషయంలోకి వస్తున్నా! తొందరపడకండి! యీ అగ్రిమెంట్ లోని నిబంధనలన్నీ ఏకపక్షంగా మార్చే అధికారం కూడా శ్రీమన్నారాయణ్ చేతిలోనే ఉంది మరి! కాబట్టి మీకేం భయం లేదు. మీకు రావాల్సిన భాగం వస్తుంది."

"ఎంత రాజకీయం ! ! !" నోరు తెరుచుకున్నాడు హిగిరాజా అన్నాడే కాని శ్రీమన్నారాయణ్ రాజకీయం అర్థం అయ్యేసరికి హిగిరాజా గార్కి చాలా టైం పట్టింది అది ఎలాగంటే

అత్తవారింటికి సంక్రాంతికి వచ్చిన అల్లుడు పశుపతికి అమాంతం జబ్బుచేసింది. ఏమిటంటే మరేమిలేదు. ఒళ్ళంతా తిమ్మిరు ఎక్కడం! విపరీతంగా వణకడం! రాజవైద్యులెంత వైద్యం చేసినా అది తగ్గలేదు. వాళ్ళంతా చేతులు కట్టేసుకున్నారు. అప్పుడు యిక్కడో విషయం చెప్పాలి. ఈ పశుపతికి ఆ శ్రీమన్నారాయణ్ ప్రాణమిత్రుడు బాహ్య శరీరాలు వేరేగాని అంతరంగా లొకటే నంటారు తిరిగినవాళ్ళు. అందువల్ల శ్రీమన్నారాయణ్‌కు కబురంపించాడు హిగిరాజగారు !

ఈ అర్జంట్ టెలిగ్రాం అందేసరికి ఆ నారాయణ్ పెద్ద డైలమాలో ఉన్నాడు. మంధరశైల్ లోపలికి దిగబడిం తర్వాత కూర్మ యంత్రం రూపొందించి దాని సాయంతో మళ్ళీ డ్రిల్లింగ్ మొదలు పెట్టించాడు నారాయణ్. అప్పుడొక వింత జరిగింది. క్షీరసముద్రంలో వివిధరకాలైన నాచురల్ ప్రొడక్ట్స్ నిచ్చే కల్పతరు జాతి మొక్కలు బయట పడ్డాయి. వాటన్నింటిని బయటకు చేరవేయించి స్వర్గంలోకి తరలించేడు. ఆ తర్వాత కామధేను జాతి జీవుల్ని బయటకు తోలించేడు. (ఇవి ఒక రకమైన జంతువు ల్లాంటివి, మన లవణ సముద్రాల్లో తిమింగలాల్లా! ఈ జాతి క్షీరదాల ప్రస్థానం వల్లనే క్షీర సముద్రం ఏర్పడిందని ప్రతిపాదించి సముద్రంగారబ్బాయి చంద్రుడు ఆ తర్వాత డాక్టరేట్ పుచ్చుకున్నాడు.)

ఇక అమృతం వస్తుందను కుంటున్న చివరి క్షణాల్లో ఊహించరాని అద్భుతం జరిగింది. శతసహస్రార్క ప్రభాభాసమానమైన కాంతితో విపరీతమైన హీట్ రేడియేట్ చేస్తూ ఓ రకమైన గ్యాస్ బయటకు విరజిమ్మింది. డ్రిల్లింగ్ చేసే వాళ్ళు ప్రభుత్వం ప్లస్ ప్రతిపక్షాల్లో చావగా మిగిలిన వాళ్ళు నారాయణ్ దగ్గరకు పోయి ఆ వైకుంఠ నాధునికి విషయం వివరించారు. ఆయన వెంటనే అశ్వనీ దేవత·

సారధ్యంలో ఓ కమిటీని రూపొందించగా వాళ్ళు దాన్ని పట్టి ప్లాటినం సిలిండరలో బంధించి ఎనలైజ్ చేసి రిపోర్ట్ సమర్పించారు. అక్కడ డ్రిల్లింగ్ కొనసాగుతోంది. యిక్కడ నారాయణ్ ఆ రిపోర్ట్ చేతో పుచ్చుకొని కూర్చున్నాడు.

"ఇది అత్యంత ప్రమాద కరమయిన గరళం అనబడే పదార్థం అత్యంత శీతలం కమ్మి మరణావస్థలో వున్నవాళకు మాత్రం సంజీవినిలా పని చేస్తుంది. (ఆరోగ్యవంతుణ్ని శవంగా చేస్తుంది) అయితే ఒక్కొక్కప్పుడు రోగికి స్వల్పంగా ఉన్మాద లక్షణాలు కన్పించవచ్చు."

సరిగ్గా ఆ సమయంలోనే హిగిరాజాగారు కొట్టించిన టెలిగ్రాం వచ్చింది. క్షణం ఆలోచించిన నారాయణ్ అశ్వినీ దేవతలను గరళాన్ని వెంటబెట్టుకుని 'గరుడ్'' జెట్ విమానంలో హిగి రాజ్యం చేరుకున్నాడు. వెంటనే యీ గరళాన్ని క్షీరంతోనూ మధువుతోనూ కలిపి పూర్తిగా ఎక్కించేశారు పశుపతికి! అతడు నెమ్మదిగా కళ్ళు విప్పి చూశాడు. పార్వతి కళ్ళ నుంచి ఆనంద భాష్పాలు రాలాయి.

హిగిరాజా గారు అశ్వినీ దేవతల వైపు చూశాడు, ఆయోమయంగా వారిట్లా చెప్పారు.

"అలవాటులేని హిమాలయ వాతావరణం వల్ల మీ అల్లుడుగార్కి అతిశీతలం కమ్మింది. అతనికి యిప్పుడే మార్కెట్లోకి వచ్చిన ఈ కొత్త మెడిసిన్ ఎక్కించగా బ్రతికి బయట పడ్డాడు. డోన్ట్ వర్రీ! మీరేం విచారించకండి."

అప్పుడే అక్కడకు వచ్చిన నారద్ అన్నాడు "స్వామీ! మా క్కూడా యిలాంటి బాధ ఎప్పుడన్నా రావచ్చు! అందులోనూ నేను అనేక లోకాలు తిరుగుతూ వుంటాను. ఒంటరిగాడిని!తరుణోపాయం సెలవియ్యండి"

నారాయణ్ చిర్నవ్వు నవ్వి, "ఇందాక మేము వస్తున్నప్పుడు సిలిండర్ లీక్ అయి యీ గరళంలో కొంత భాగం భూలోకంలో పడిపోయింది. ఆ ప్రాంతాల్లో కొన్ని మొక్కలు మొలుస్తాయి వాటిని కాఫీమొక్క లంటారు. వాటి గింజలో మీకు సరిపోయే ప్రమాణంలో యీ గరళం లభ్యంఅవుతుంది. దాన్ని క్షీరంతోనూ మధువుతోనూ కలిపి సేవించండి. రోజూ ఓ కప్పు తాగి, యీ కథ చెప్పుకొన్న వాళ్ళకు ఏలాంటి భయం లేదు'' అన్నాడు.

"తథాస్తు'' అన్నారు అంతా!

ఆ తర్వాత చాలా వింతలు జరిగాయి. పశుపతిగారు బాగుపడిన సందర్భంలో హిగిరాజాగారు కొత్త సంచెలజత పెట్టారు. ఆయన అవి మూలకు గిరాటేసి గోడనున్న పులిచర్మంకట్టుకున్నారు 'స్నో, పౌడర్లు' పక్కకు తోసేసి విభూతి పూసుకున్నారు. బంగారు పళ్ళెంలో భోజనం పెడితే వద్దని...''

మొత్తానికి కొన్ని ఉన్మాద లక్షణాలంకురించాయని హిగిరాజాగారు గ్రహించి, తెగ విచారించి అల్లుణ్ణి తన దగ్గరే అట్టే పెట్టుకున్నారు శాశ్వతంగా.

ఆ తర్వాత అమృతం దొరికింది. శ్రీమన్నారాయణ్ లక్ష్మీనాథుడై మామగారి రాజ్యం కూడా తానే పాలించడం మొదలు పెట్టాడు అక్కడే ఉండి!

హిగిరాజాగారు నేటికీ తన వాటాకోసం కబురు పెడుతూనే వున్నారు.

* * *

"ఇదేకదా! నువ్వు చెప్పదల్చుకున్న కాఫీ [పి] కథ'' అన్నట్టు విక్రమార్కుడు భేతాళుని వైపు చూసి తల పంకించాడు.

భేతాళునికి వెంటనే ఓ ధర్మసందేహం వచ్చింది. "తాను ధర్మ విజితుడా? అధర్మ విజితుడా?''

వెంటనే ఓ దీర్ఘ నిశ్వాసం విడిచి, "రాజా! కథ నువ్వు చెప్పినా. నే చెప్పినా పాఠకులు పెద్ద బాధ పడరు. కానీ ప్రశ్న వేసే హక్కు మాత్రం నీకిస్తే వాళ్ళు నన్ను క్షమించరు ఇంతకూ యిది చెప్పు. నేనీరోజు యీ కథ చెప్పబోతున్నానని నీకెలా తెలుసు? తెలిసి చెప్పకపోయావో ఏం జరుగుతుందో నీకు తెలుసు కదా!'' అన్నాడు భేతాళుడు. వెంటనే విక్రమార్కుడు రికార్డర్ను మళ్ళీ సంచిలో వేసికొంటూ – గర్వంగా –

"అసలు సంగతేమిటంటే...'' అని ప్రారంభించాడో లేదో భేతాళుడు అమాంతం వందసంతోషాల కందిళతాంత 'గంగు'డై,


"రాజా! మౌనభంగము...మౌనభంగము'' అంటూ ఈలలా పాడుకొంటూ గెంతబోయాడు.

విక్రమార్కుడు ఓ క్షణం తెల్లబోయినా వెంటనే తమాయించుకొని ఆ హోటల్ దద్దరిల్లేటట్లు నవ్వసాగాడు

ఆ నవ్వుని చూసి కంగారుపడిన బేతాళుడు గెంతటం ఆపి, "ఏం?'' అన్నట్టు చూశాడు భృకటివైచి

విక్రమార్కుడు తాపీగా ఓ గ్లాసు 'ఫ్రిజ్' వాటర్ తాగి భేతాళుడితో

"ఇంకెక్కడికి పోతావ్? నువ్వు రోజూ నాకు కథలు వినిపించి పారిపోయి ఎక్కుతావు చూడూ, ఆ చెట్టును భట్టీవేత కొట్టించేశాను. ఈపరికి వేళతోసహా మొత్తం కూల్చివేయబడి వుంటుంది ఇంక నా వెంట రాక నువ్వు చేసేదేమీ లేదు ఈ హైదరాబాద్లో అద్దె కొంపలు కూడా దొరకవు నీకు'' అంటూ బిక్క మొగం వేసిన భేతాళుణ్ణి భుజాన వేసుకొని ఒక్క ఉదుటున బిల్లు చెల్లించి బయటకు వచ్చాడు



హైదరాబాదు నోట్‌బుక్

ఆయుర్వేద విద్యార్థుల సత్యాగ్రహం—
డాక్టరు శంకరశాస్త్రి సలహా :

డాక్టర్ వేటూరి శంకర శాస్త్రి గారు ఆయుర్వేద మహోపాధ్యాయులు, ఆయుర్వేద భూషణులు. ఆయుర్వేదోద్ధారానికి అవతరించిన వైద్య రత్న పండిత డి. గోపాలాచార్యు లంతేవాసులు. లైఫ్ సేవింగ్ డ్రగ్స్ వాడడానికి తమకు అనుమతి ఇవ్వాలనే ఆయుర్వేద విద్యార్థుల సత్యాగ్రహం పట్ల ఆయన తమ విచారం ప్రకటించారు. "ఇవి శాస్త్ర విషయాలు. బజారులో పరిష్కరించదగినవా?" అని ఆయన ప్రశ్నించారు. మందుల రసగుణ వీర్యవిపాకాలు తెలియక వాడే టప్పుడు కాంపౌండరుకు, వైద్యునికి ఏమిటి భేదం? అని ఆయన నిర్వేదం చెందారు.

"వ్యాధేః తత్త్వ పరిజ్ఞానం
వేదనాయాశ్చ నిగ్రహః
ఏతద్ వైద్యస్య వైద్యత్వం
న వైద్యః ప్రభుః ఆయుషః

వ్యాధి అనుపానులు తెలుసుకోడం, వ్యాధిని అరికట్టడం, వైద్యుని కర్తవ్యాలు. అంతే కాని ఆయుస్సు వాడి చేతిలో వుందా? అంటాడు భావ మిశ్రుడు. లైఫ్ సేవింగు డ్రగ్స్ (ప్రాణ రక్షకవుషధాలు) అనేవి ఇంతవరకు ఏ వైద్యం లోను లేవు. వాటి కోసం ప్రతి వైద్య సంప్రదాయమూ ప్రయత్నాలు చేస్తున్నది. వైద్యునికి తాను వాడే మందుల రసగుణ వీర్య విపాకాదులు తెలిసి వుండాలి. అవి తెలియని మందులను వారు వాడరాదు. ఇంజక్షన్‌ల విషయంలో ఆందోళన జరిపారు లోగడ ఆయుర్వేదవిద్యార్థులు. అది సబబే. ఇంజక్షన్ ఆయుర్వేద శాస్త్ర సమ్మతమే. క్రీస్తు శకం పదవ శతాబ్దానికి చెందిన వృద్ధవాగ్భటుడు తన రసరత్న సముచ్చయమనే గ్రంథంలో సూచీ ముఖరసం, సూచికాభరణం అనే మందులు చెప్పాడు. సన్నిపాతాదు లలో తాలూని ప్రచ్ఛయిత్వాధ అని అన్నాడు.

తాలూని ప్రచ్ఛ యిద్వాధ
రసం ఏసం వినిక్షిపేత్
సూక్ష్మాత్రి సూక్ష్మయా లోయ
భిన్నయా అతిప్రయత్నతః


మాడు చిప్పి పట్టీ వేయడమంటే ఇదే. సన్నిపాత జ్వరంలో గ్రామ వైద్యులు నేటికీ ఈ పద్ధతిని అనుసరిస్తున్నారు. 16 వ శతాబ్దపు బసవ రాజీయం కూడా

రక్త భేషజ సంపర్కాల్
మూర్ఛితో సి హి జీవతి.

మందు రక్తంలో కలిసేట్టు చేస్తే వెంటనే మందు దేహమంతటా వ్యాపించి మూర్ఛితుడు కూడా జీవిస్తాడు—అని అంటున్నది. సూచీముఖ రసాన్ని, సూచికాభరణాన్ని రక్తంలో వెంటనే కలిసేట్టుగా ఇంజక్షన్ చేయవచ్చు. సూచీ ముఖం మొదలైన సిరెంజులు సుశ్రుతుడు చెప్పినవే. అవి కొంచెం మోటుగా వుంటాయి గనుక అధునాతనంగా నాజూకుగా చేసుకోవచ్చు. కాని, మందుల విషయంలో అలా కాదు. ఇప్పుడే ఆయుర్వేద విద్యార్థుల లక్ష్యం ధన సంపాదన. ఇది తప్పు కాదు. ఇతర వైద్యులు సులభంగా ధన సంపాదన చేసుకొంటున్నప్పుడు, ఆ మందులు తామే వాడి బాగా గడిద్దామని ఆయుర్వేద వైద్యులు భావించడం అసహజమేమీ కాదు. కాని శాస్త్రాభివృద్ధి కోరే వారు ఇలా చేయరు. లేబరేటరీలలో అలాటి మందులను పరిశోధించి స్వయంగా వాటి రసగుణ వీర్య విపాకాదులు తెలుసుకుని, వాడిన తర్వాత, వాటి వలన కలిగే రియాక్షను గ్రహించి, దానికి ప్రతిక్రియచేయ గలిగి వుండాలి. అలా కాక ఎవరో చేసిన మందులు వాడి, రియాక్షన్ కలిగితే, నాకు తెలియదు పెద్ద డాక్టరు దగ్గరికి పొండి అని చేతులు దులిపే టట్లు వుండరాదు. ఇలాంటి శాస్త్ర విషయాలు ఆయుర్వేద శాస్త్రజ్ఞులు, విజ్ఞాన శాస్త్రజ్ఞులు చర్చించి, నిర్ణయాలు చేయవలసినవిగాని సచివాలయ మహాద్వారం ముందు సత్యాగ్రహాలతోను, ముఖ్యమంత్రులు విద్యార్థులు చర్చించి గాని పరిష్కరించ తగినవి కావు. రాజకీయ స్థాయిలో ఇలాంటివి చర్చించడం సాధ్యమా? ఈ సందర్భంలో డాక్టర్ నాయుడమ్మ ఇటీవల సైన్స్ అకాడమీలో ఆయుర్వేద అవుషధాలను గురించి చేసిన సూచన గమనించాలి. ఆయుర్వేద శాస్త్రంలో గొప్ప అవుషధాలు ఉన్నాయని, వాటిని సక్రమంగా ప్రజా హితం కోసం వాడాలని ఆయన అన్నారు. ఇంతకూ ఈ సత్యాగ్రహాల మూలానికి వెళ్దాం. విద్యార్థులకు ఆయుర్వేద కళాశాలలో ప్రవేశం ఇవ్వడ ముందే లోపాలున్నాయి. ఇటీవల ఒక ఆయుర్వేద విద్యార్థిని పృథివీభూతం తత్త్వ మేమిటని అడిగాను. ఆ భూతాలూ, పిశాచాలు నాకు తెలీవు సార్ అన్నాడు. ఆయుర్వేదం సాంఖ్య వైశేషికాది దర్శన సిద్ధాంతాల పై కట్టిన ప్రాసాదం, మూల బంధం సరిగా లేక పోతే ప్రాసాదం స్థిరంగా ఎలా వుంటుంది? ఆయుర్వేద విద్యార్థులకు సంస్కృతం ప్రధానం. ఇంగ్లీషు అదనపు యోగ్యత. అలా కాక మెట్రిక్యులేషన్, ఇంటరు మీడియంలో సంస్కృత గ్రంథమే లేని వారికి ప్రవేశ మిస్తే, వారికి ఆయుర్వేదం పై అభిమానం ఏముంటుంది? శ్రద్ధ ఏముంటుంది? శాస్త్రోక్తంగా చదువుకొన్న వారు తాము వాడే మందుల రసగుణ వీర్య విపాకాలు గ్రహించ గలుగుతారు. బజారులో తయారైన మందులను వాడడానికి జంకుతారు. వాడవలసివస్తే, వాటి గుణ వీర్య విపాకాలు తెలుసుకుని వాడుతారు. అవుషధాలలో వ్యాధి నిరోధక, వ్యాధి నివారక అవుషధాలు వున్నాయి గాని ప్రాణరక్షకవుషధాలనేవిలేవు. ఆయుర్వేదం ఉద్దేశం అదే, కాని ఇంతవరకు నెరవేరలేదు.

శరీరేంద్రియ సత్త్వాత్మ
సంయోగో ధారి జీవితం
నిత్యగశ్చ అనుబంధశ్చ
పర్యాయైః ఆయుః ఉచ్యతే

ఆయుస్సనేది శరీరం, ఇంద్రియాలు, సత్త్వం ఆత్మ, వీటన్నింటి సంయోగం. దీనికి ధారి, జీవితం, నిత్యగం, అనుబంధం అని పర్యాయాలు.



ఇటీవల కడపలో "యువ సాహితీ సమితి" ఆధ్వర్యంలో జరిగిన 'నాటక సాహిత్య సమాలోచనా సదస్సు'లో ప్రసంగిస్తున్న ప్రముఖ నాటక, కథా రచయిత, పరిశోధకులు డా. పి. వి రమణ, శ్రీయుతులు అరవీటి శ్రీనివాసులు, జానమద్ది హనుమచ్ఛాస్త్రి, డా అనంత పద్మనాభరావు, వై. ఎస్. సిలార్‌లని చిత్రంలో చూడవచ్చు.

ఈ ఆయుస్సుకు హితాహితమైనవి, వ్యాధి నిదానం, వ్యాధి శమనం తెలిపేది ఆయుర్వేదం.

ఆయుర్హితా హితం వ్యాదే:
నిదానం శమనం తథా,
విద్యతే యత్ర విద్వద్భి:
స ఆయుర్వేద ఉచ్యతే.

ఈ లక్షణాలు ఒక భారత దేశంలో పుట్టిన ఆయుర్వేదానికే కాదు, అన్ని వైద్య శాస్త్రాలకు సమానం. కనుక ఆయుర్వేదం జీవకోటి కంతా సంబంధించిన శాస్త్రం. కేవలం భారత దేశీయం కాదు. ప్రాచీనాచార్యులు ఇతర ప్రక్రియలు గ్రహించినా, వాటిని కృణ్ణంగా తెలుసుకొని గ్రహించారు. ఇప్పటి వారూ అలాచేయాలి గాని నిరాహార దీక్షలతో నిర్ణయించాలను కోడం సమంజసం కాదు. ఇలాటి విషయాలను శాస్త్రజ్ఞులు పరిష్కరించాలే గాని, మంత్రులు, రాజకీయ నాయకులు, విద్యార్థులు బజారులో తేల్చవలసింది కాదని మరొక మారు చెబుతున్నాను— అన్నార డాక్టర్ శంకర శాస్త్రి గారు. దాదాపు తొంభయ్యేళ్లున్న శాస్త్రి గారి సూచనలు ఆ రంగంలో వారు ఆలోచింప దగినవి.

శ్రీ దత్తాత్రేయ విమర్శ :

శ్రీ ఎన్.టి. రామారావు ప్రారంభించిన తెలుగు దేశం పార్టీ ప్రాంతీయ తత్వాన్ని ప్రోత్సహిస్తున్నదని రాష్ట్ర భారతీయజనతాపార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ బండారు దత్తాత్రేయ కొడంగల్లులో ఏర్పాటుచేసిన తమపార్టీ కార్యకర్తల సమావేశంలో అన్నారు. ప్రాంతీయపార్టీలవల్ల ఒక ప్రాంతం అభివృద్ధి చెందదని ఏ ప్రాంతమయినా అభివృద్ధి చెందాలంటే అన్ని పార్టీల సహకారం కావాలని ఆయన అన్నారు. శ్రీ ఎన్.టి.ఆర్. లక్ష్యం పదవేనని, ఆయన పార్టీకి క్రమబద్ధమైన సిద్ధాంతమేమీ లేదని, అవినీతిపరులని అపఖ్యాతి గాంచిన శ్రీ నాదెండ్ల భాస్కరరావు, పి. నారాయణవంటివారు నాయకులుగాఉన్న తెలుగుదేశం అవినీతికి దూరంగా ఉండడం కష్టమని ఆయన అన్నారు. ఇంతవరకు తెలుగుదేశం ఇందిరా కాంగ్రెస్ పార్టీ విధానాలను విమర్శించకపోవడంఆశ్చర్యకరమని ఆయన అన్నారు.

ఉపశ్రుతి :

ఏం సార్, మీ విదేశయాత్ర బాగా సాగిందా? అక్కడి స్థానిక రచయితలను కలుసుకొన్నారా ? అనడిగాను—ఇటీవల విదేశాలలో పర్యటించి అక్కడి తెలుగువారితో సన్మానాలు పొంది వచ్చిన ఒక రచయితను. అక్కడి వారిని కలుసుకోడం ఎందుకు? ఏ దేశమేగినా, ఎందు కాలిడినా, పొగడరా నీ తల్లి భూమి భారతిని— అని మహా కవి చెప్పారు. ఆ పని చేశాను. దానితో పాటు సొంత డబ్బా కూడా వాయించుకొన్నాను— అన్నారు ఆయన.

—తిరుమల రామచంద్ర

అవీ... ఇవీ... అన్నీ...

నేఫ్తా సంగీత నృత్య కళా పరిషత్

నెల్లూరు ఫిలిం జర్నలిస్టుల ఆధ్వర్యాన జులై 10, 11 తేదీలలో అఖిల భారత స్థాయిలో లలిత సంగీత సినిమా పాటలు, హిందీ సినిమా పాటల లోను, కూచిపూడి, భరతనాట్యము, రికార్డు డ్యాన్సులలోను నెల్లూరు టవునుహాలులో పోటీలు జరుగుతాయి. పాటల పోటీలకు ప్రఖ్యాత సినీ సంగీతదర్శకులు శ్రీ చక్రవర్తి, నృత్యపోటీలకు సినీ నృత్య దర్శకులు శ్రీ సలీం న్యాయ నిర్ణేతలుగా వ్యవహరింతురు. ప్రతి పోటీలోను ప్రథమ బహుమతి విజేతలకు 116రూపాయిలు, ద్వితీయ బహుమతివిజేతలకు 58 రూపాయిలు నగదు బహుమతులుంటాయి. నృత్యములో గెలుపొందిన వారికి నాట్యరాణి స్వర్గీయ తుర పాటి కృష్ణ కుమారి షీల్డును,సంగీతములో గెలుపొందినవారికి ఎస్. పి. బాలసుబ్రహ్మణ్యం షీల్డు బహూకరిస్తారు. ఇవికాక 20 బహుమతులు కలవు. వివరములకు నేఫ్తా నాటక కళా పరిషత్, అనితాహాలు, నెల్లూరు — 524003కి రాయాలి.



రాష్ట్రంలో లలితకళలు, విద్య, వ్యాయామ క్రీడలలో ప్రథమ స్థానాన్ని పొందిన బేబీ ఎస్. వెంకటదుర్గా లావణ్య (తిరుపతి)ని బేబి ఇండియా అవార్డుకి ఎంపిక చేశారు. న్యూఢిల్లీలో జూన్ 20న కల్చర్ ఇండియా సంస్థవారు ఈ అవార్డుని అందజేస్తారు. 1982 జనవరిలో అత్యంత ప్రతిభావంతురాలైన బాల కళాకారిణిగా ఈ చిరంజీవి స్వర్ణపతకాన్ని కూడా అందుకున్నది.

సాంస్కృతీ సమాఖ్య అవార్డు

సమకాలీన సామాజిక వ్యవస్థలో ఒక నూతన ఆర్థిక, రాజకీయ సంస్కృతిని ప్రతిధ్వనింప చేసే కవులకు, కవయిత్రులకు సమాఖ్య అవార్డు రూ. 500—00లు ఇవ్వడానికి సాంస్కృతీసమాఖ్య (యువ సాహితీ వికాస వేదిక) గుంటూరు జిల్లా విభాగంకమిటీ 'మినీ కవిత'ల పోటీ నిర్వహిస్తుంది. పోటీలో పాల్గొనడానికి ఆసక్తివున్న వారంతా జూన్ నెల ఆఖరులోగా రచనలు పంపడానికి వీలుగా వివరాలను కోరుతూ జిల్లా విభాగం ప్రధాన కార్యదర్శి, శ్రీ ఉత్పల వరదరాజా, సాంస్కృతీ సమాఖ్య, పొన్నూరు, గుంటూరు జిలా విభాగంకు రాయాలి.

నాటిక పోటీలు

లక్నో ఆంధ్ర సంఘం ఆధ్వర్యాన 1982 అక్టోబరు 1, 2, 3 తేదీలలో తెలుగు ఏకాంక నాటిక పోటీలు జరుపబడును. ఈపోటీలలో అవుత్సాహిక కళాకారులు మాత్రమే పాల్గొనవచ్చును. వివరాలకి దేశరాజు పాండురంగారావు, కార్యదర్శి, డి. 474, రాజాజీపురం, లక్నో—226017కి రాయాలి.

" అరణ్యనేత్రం " కి
నూతలపాటి సాహితీ సత్కారం

ఈ సంవత్సరం గంగాధరం సాహితీ కుటుంబం నిర్వహించిన కవితా గ్రంథాల పోటీలో శ్రీజయధీర్ తిరుమలరావు రచించిన " అరణ్యనేత్రం " కావ్యం నూతలపాటి సాహితీ సత్కారానికి యోగ్యమైనదిగా నిర్ణయించారు. పోటీకి వచ్చిన కావ్యాలను పరిశీలించి ఎంపికచేసిన న్యాయ నిర్ణేతలు శ్రీ కె. రామమోహనరాయ్, శ్రీ టి. ఎల్.కాంతారావు మరియు డాక్టర్ జె. నాగేశ్వరరావు.

చిత్తూరులో జరిగే శ్రీ నూతలపాటి గంగాధరం ఏడవ వర్ధంతి సభలో బహుమతి గ్రహీతకు రు. 1,116 అవార్డు ప్రదానం చేస్తారు.

భజగోవిందామృతం

శంకర భగవత్పాదుల విరచితం తెనుగుసేత శ్రీ అడిదం వెంకటేశ్వరరావు, 24 పేజీలు, వెల 2 రూపాయలు. ప్రతులకు అనువాదకుని పేర నరసింహారావుపేట, ఏలూరు అన్న చిరునామాకి రాయాలి.

కార్టూన్‌లు పంపేవారికి మనవి

కార్టూన్‌లతోపాటు స్వంత చిరునామాగల స్టాంపులు అతికించిన కవరుపెట్టి సంపాదకుడు, ఆంధ్ర సచిత్రవారపత్రిక, గాంధీనగరం, విజయవాడ—3. అన్న చిరునామాకి టపాలో పంపాలి. వీటి పరిశీలనకు కనీసం 6-నుంచి 8 వారాలు పట్టవచ్చును. ఈలోగా, నేరుగా కాని, టపాలోగాని వీటిపై ఉత్తరప్రత్యుత్తరాలకు తావు ఉండదు. కార్టూన్‌లు 'టపా' లో పోయినా, దారితప్పిపోయినా సంపాదకుడు బాధ్యత వుండదు. ప్రత్యేక సంచికలకు కార్టూన్‌లు పంపేవారు కవరుమీద ఆ సంచిక పేరు ఉదహరించాలి. ఈకార్టూన్‌లకి కూడా పై నిబంధనలు వర్తిస్తాయి.

—సం.

అవీ యివీ అన్నీ

అరుపులు

కవితా సంకలనం. 28 పేజీలు. వెల : మూడు రూపాయలు. ప్రతులకు క్రాంతి కళా నికేతన్ గాంధీనగరం, యలమంచిలి—531005.

వివిదిష

నవల, రచన : శ్రీ బి. ఎల్. సత్యనారాయణ శాస్త్రి. 198 పేజీలు వెల 12 రూపాయలు. ప్రచురణ : శ్రీ దేవి పబ్లికేషన్స్, రామలింగేశ్వర అగ్రహారం, కాకినాడ—533004.

కాగితం పువ్వు

వచనకావ్యం. రచన : శ్రీ ఎ. సూర్యప్రకాశ్, 36 పేజీలు. వెల 4 రూపాయలు. ప్రచురణ : రచన పబ్లిషర్స్, 1—7—87, పంత్‌రోడ్డు, ఆర్మూర్—503224.

ప్రమిద

పక్షపత్రిక. శ్రీ బులుసు వెంకట కామేశ్వరరావు సంపాదకత్వంలో వెలువడిన ఈ ప్రారంభ సంచిక వెల 15 పైసలు. ప్రతులకు, వివరాలకు: ప్రమిద, శ్రీ ఉషోదయా ఆర్ట్ ప్రింటర్స్, 2 14, 5—31—6, బ్రాడీపేట, గుంటూరు —522 002.

కుక్కలు – సంరక్షణ – పెంపకం

రచన : డాక్టర్ ఆర్. శ్రీనివాసరావు. పేజీలు. వెల 6 రూపాయలు. ప్రతులకు : స్టూడెంట్స్ బుక్ సెంటర్, ఏలూరు విజయవాడ—520002.

సుమిత

తెలుగు మాసపత్రిక ప్రారంభ సంచిక పేజీలు వెల రు. 2 లు. ప్రతులకు, సుమిత్ర, పోస్టుబాక్సు నెం. 6.. , బెంగుళూరు— 560002.

ఉత్తరాలు

(4 వ పేజీ తరువాయి)

సీరియల్స్

14.5.82న వెలువడిన ఆంధ్ర సచిత్రవార పత్రికలో ఏడడుగులు సీరియల్ కథ మొదటి భాగము చాలా అభిరుచితో సాగింది. రెండవభాగము కోసం ఎదురు చూస్తూ విశాఖగార్కి మా అభినందనలు.

కె. సాంబశివరావు, సామ్రాజ్యం (గుంటూరు)

* * *

14.5 82వ తేదీ పత్రిక ముఖచిత్రం నటి లక్ష్మి ముఖచిత్రంతోవెలువడిన వారపత్రిక చాలా బాగుంది. తార సీరియల్ చదువుతున్నకొలదీ సస్పెన్స్ కలుగజేస్తున్నది. వెంకటరత్నం పాత్ర చాలా బాగుంది. ఏడడుగులు సీరియల్ ప్రారంభంలోనే మాకు ఎంతగానో నచ్చింది.

సి. మంజుల (కాళహస్తి)

* * *

14.5.82 సచిత్ర వారపత్రిక కవరుపేజీని అలంకరించిన లక్ష్మి ముఖచిత్రం ముగ్ధ సింగారంతో నిండి చూడముడచ్చటగా ఉంది.

ఏడడుగులు సీరియల్ ప్రారంభంలోనే మాలో ఆతృత కలిగించింది. ఏడడుగులలో తొలి అడుగు తడబాటులు లేక చాలా బాగుంది. మిగిలిన అడుగులు సంతృప్తికరంగా పూర్తి కాగలవనిభావిస్తున్నాము. తార సీరియల్ చాలా ఇంట్రెస్ట్‌గా సాగుతూ ఉంది.

నంది తారకేశ్వరరావు (ఖర్గపూరు)

* *

14.5.82 నాటి పత్రిక నటి లక్ష్మి ముఖచిత్రం మమ్మలను ఆహ్లాదపరచింది. మనసుకథ సీరియల్ రసవత్తరంగాసాగుతోంది. చదివినంతసేపూ మళ్ళీ చదవాలనిపిస్తుంది. తార సీరియల్ కూడా మా ఇంటిల్లిపాదినీ మరీమరీ చదివేలాఅభిలాష పుట్టిస్తూంది.

చొప్పదండి రామయ్య (సిర్‌పూర్ కాగజనగర్)

* * *

14.5.82 నాటి లక్ష్మి ముఖచిత్రం తెలుగుదనానికే వన్నె తెచ్చింది. తార, మనసుకథ సీరియల్స్ ఎక్సలెంట్‌గా ఉన్నాయి. మనసుకథ సీరియల్‌లో సుజాత పాత్ర నాకు బాగా నచ్చింది.

గోపు శ్రీనివాసబాబు (మహబూబాబా..)

* * *

14.5.82 నాటి లక్ష్మి ముఖ సర్వాంగ సుందరంగా వెలువడింది. సీరియల్ ప్రారంభంలోనే మమ్మల్నా

బెహరా నాగభూషణపట్నాయక్ (సీతా

* * *

14.5.82వతేదీనవెలువడిన పత్రికమాఅభి నటి లక్ష్మి ముఖచిత్రంతో ఎంతో ఉంది. కొత్త సీరియల్ "ఏడడు.. బాగుంది. విశాఖగార్కి మా అభినంద...

ఎం. సునీత (చీర్ల

* * *

లక్ష్మి ముఖచిత్రంతో వెలువడిన 14.5 పత్రికలోని ఏడడుగులు సీరియల్ మొ లోనే మమ్మల్నెంతగానో ఆకర్షించి... విశాఖగార్కి థాంక్స్. తార సీరియల్ సస్పెన్స్‌తో ముందుకు సాగుతూంది.

పెనుముత్స వెం. ర. (చాగంటిపాడు

Printed and Published by S. NageswaraRao at the Andhra Patrika press, MallikarjunaRao Street, Gandhinagar, Vijayawada-3. Editor: S. Radhakrishna